పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 172 సోమవారం 6-4-2026 పేజీలు 12 వెల 5/-


# 100 ఎకరాల్లో.. వందేళ్ల భవిష్యత్తు!

## తెలంగాణ హైకోర్టు దేశంలోనే అత్యుత్తమం కానుంది

## 2027 డిసెంబరు కల్లా నిర్మాణాలన్నీ పూర్తి: రేవంత్

**హైదరాబాద్, ఏప్రిల్ 5 మీడియా టుడే**
"అందరికీ న్యాయం అనే లక్ష్యంతో ప్రతి రాష్ట్రానికి హైకోర్టు ఏర్పాటు చేయాలని రాజ్యాంగ నిర్మాతలు భావించారు. కానీ, ఆ లక్ష్యం సాకారం కావాలంటే సరైన మౌలిక వసతులు అవసరం. తెలంగాణలో ఆ లక్ష్యం క్రమంగా ఆచరణలోకి వస్తోంది" అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. రాజేంద్రనగర్‌లో 60 ఎకరాల్లో నిర్మించనున్న హైకోర్టు జోన్-2 భవనాలకు ఆయన ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ప్రసంగం ఆయన మాటల్లోనే.. 'నా న్యాయ సేవా జీవితంలో ఓ విషయం గమనించాను. ప్రతి కార్యక్రమం మూడు దశల్లో ముందుకు సాగుతుంది. ప్రారంభం లక్ష్యాన్ని తెలియజేస్తుంది. మధ్యస్థ దశ పట్టుదలను చూపిస్తుంది. చివరికి ఫలితం ఆ వాగ్దానం నెరవేరిందా? అనే విషయాన్ని నిర్ధారిస్తుంది. ప్రస్తుతం మనం అలాంటి కీలకమైన దశలో ఉన్నాం. జోన్-1 నిర్మాణం కొనసాగుతుండగా, జోన్-2కు శంకుస్థాపన చేస్తున్నాం. ప్రజలకు కోర్టు అంటే బెంచ్, జాతీయ చిహ్నం, విచారణలు మాత్రమే కనిపిస్తాయి. కానీ, ఆ కోర్టును నడిపించే ఒక పెద్ద వ్యవస్థ వెనక ఉంటుంది.

జడ్జిలు నివసించే భవనాలు, శిక్షణ కేంద్రాలు, పాత తీర్పులను భద్రపరచడం ఎంతో కీలకమైన అంశాలు. అలాంటి నిర్మాణాలకు శ్రీకారం చుడుతున్నాం.'

**ఇది రాజ్యాంగబద్ధమైన బాధ్యత..**
ఇది కేవలం ఒక కార్యక్రమం కాదు. రాజ్యాంగబద్ధమైన బాధ్యత. అందరికీ న్యాయం అనే లక్ష్యంతో ప్రతి రాష్ట్రానికి హైకోర్టు ఏర్పాటు చేయాలని రాజ్యాం గ నిర్మాతలు భావించారు. తెలంగాణలో ఆ లక్ష్యం క్రమంగా ఆచరణలోకి వస్తోంది. 40ఎకరాల్లో జోన్-1 పనులు వేగంగా సాగుతున్నాయి. అదే



సమయంలో జోన్-2 కూడా ప్రారంభమవుతోంది. ఇది చాలా సరై న నిర్ణయం. ఎందుకంటే ప్రస్తుత హైకోర్టు భవనం అవసరాలకు సరిపోవడం లేదు. రాబోయే 100 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్మాణం చేపట్టాలి. పెద్ద చెట్టు నిలబడడానికి వేర్లు ఎంత ముఖ్య మో, ఈ నిర్మాణమూ అంతే ముఖ్యమైనది. సుమా రు 60 ఎకరాల్లో 57 నిర్మాణాలు చేస్తారు. ఇది దేశంలోనే అత్యుత్తమ హైకోర్టు అవుతుందని, ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని విశ్వసిస్తున్నా.

**న్యాయ స్వతంత్రతకు వసతులు కీలకం..**
న్యాయ స్వతంత్రతకు సరైన వసతులు కూడా కీలకం. మొత్తం 100 ఎకరాల క్యాంప్‌సలో అన్ని విభాగాలు ఒకే ప్రాంగణంలో ఉంటాయి. దీంతో న్యా యవ్యవస్థ స్వతంత్రంగా పనిచేయగలదు. జోన్-2లో నిర్మించనున్న ఆడిటోరియం నాకు ప్రత్యేకంగా ప్రియమైనది. ఇక్కడ న్యాయ శిక్షణ కార్యక్రమాలు, సదస్సులు జరుగుతాయి. మూడు అంతస్తుల సెంట్రల్ రికార్డు గది కూడా అత్యంత కీలకం. పాత తీర్పుల ప్రతులు భద్రంగా ఉండడం న్యాయ వ్యవస్థ స్థిరత్వానికి అవసరం.

**సీఎం రేవంత్‌రెడ్డి కృషి అభినందనీయం..**
ఈ ప్రాజెక్ట్ 2009లో ప్రారంభమైంది. అప్పుడు జరిగిన అగ్ని ప్రమాదం తర్వాత కొత్త క్యాంపస్ అవసరం ఏర్పడింది. 17 ఏళ్ల కృషి తర్వాత ఈ దశకు చేరుకున్నాం. డైనమిక్ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రూ.2500 కోట్లకు పైగా నిధులు మంజూరు చేయడం అభినందనీయం. న్యాయవ్యవస్థ, ప్రభుత్వం కలిసి పనిచేస్తే రాజ్యాంగం సజీవం గా ఉంటుంది. ఈ నిర్మాణం మన కాలానికే కాదు, భవిష్యత్ తరాలకు కూడా. తెలంగాణ ప్రజలు మెరుగైన న్యాయ సదుపాయాలను ఆశించే హక్కు కలిగి ఉన్నారు. ఈ ప్రాజెక్ట్ విజయవంతంగా పూర్తయితే, భవిష్యత్ తరాలు మన కృషిని గుర్తిస్తాయి.

# తృణమూల్ పాపాల చిట్టా విప్పుతాం

## మే 4 తర్వాత లెక్కలన్నీ తేలుస్తాం: మోదీ

**కూచ్ బెహార్/కోల్‌కతా, ఏప్రిల్ 5: మీడియా టుడే**




పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఆటలు ఇక సాగవని, ఆ పార్టీకి కౌంట్‌డౌన్ మొదలైందని ప్రధాని మోదీ అన్నారు. మే 4న వెలువడే ఎన్నికల ఫలితాల తర్వాత టీఎంసీ చేసిన ప్రతి పాపానికి లెక్క తేలుస్తామని హెచ్చరించారు. కూచ్ బెహార్‌లో ఆదివారం జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ఆయన టీఎంసీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా సభకు తరలివచ్చిన అశేష జనాన్ని చూసి ముగ్ధులైన ప్రధాని, "మీ ఉత్సాహం చూస్తుంటే టీఎంసీ పని అయిపోయిందని అర్థమవుతోంది" అని అన్నారు. ఈ ఎన్నికలతో బెంగాల్ నుంచి భయాన్ని తరిమికొట్టి, బీజేపీ విజయంతో ప్రజల్లో కొత్త విశ్వాసాన్ని నింపుతామని హామీ ఇచ్చారు. "ఎన్నికల రోజున టీఎంసీ గూండాలు మిమ్మల్ని ఎంత భయపెట్టినా భయపడకండి.. మే 4 తర్వాత ఎంతటి పెద్ద గూండా అయినా సరే, చట్టం తన పని తాను చేస్తుంది. న్యాయం కచ్చితంగా జరుగుతుంది" అని భరోసా ఇచ్చారు. ఒకవైపు టీఎంసీ అవినీతి, చొరబాటుదారుల భయం ఉంటే, మరో వైపు అభివృద్ధిని పరుగులు పెట్టించే బీజేపీ నమ్మకం ఉందని మోదీ పేర్కొన్నారు. మాల్దాలో న్యాయాధికారులను గంటల తరబడి ముట్టడించిన ఘటనను ప్రధాని తీవ్రంగా ఖండించారు. దీన్ని టీఎంసీ ప్రభుత్వ "మహా జంగిల్ రాజ్"గా అభివర్ణించారు. "రాష్ట్రంలో న్యాయమూర్తులకే రక్షణ లేనప్పుడు, సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి? మమతా బెనర్జీ ప్రభుత్వం శాంతిభద్రతలకు అంత్యక్రియలు నిర్వహిస్తోంది" అని మోదీ విమర్శించారు. రాజ్యాంగ సంస్థలను టీఎంసీ గౌరవించడం లేదని, బెంగాల్ గడ్డపై ప్రజాస్వామ్యం ప్రతిరోజూ రక్తసిక్తమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

## దేశంలో వంట గ్యాస్‌కు కొరత లేదు : కేంద్రం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5 : మీడియా టుడే**
దేశంలో వంట గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని కేంద్ర ప్రభుత్వం పునరుద్ఘాటించింది. 5 కిలోల ఎల్‌పీజీ సిలిండర్ల(ఎఫ్‌టీఎల్ సిలిండర్లు) విక్రయాలు జోరుగా సాగుతున్నాయని ప్రకటించింది. గృహ అవసరాలకు వినియోగించే 14.2 కిలోల గ్యాస్ సిలిండర్‌ను పొందాలంటే సరఫదారుకు నివాస ధ్రువీకరణ పత్రం సమర్పించాలి. కానీ 5 కిలోల ఎఫ్‌టీఎల్ సిలిండర్‌ను సరఫరాదారు నుంచి నేరుగా కొనుగోలు చేయవచ్చు. అయితే, 2026 మార్చి 23 నుంచి ఆదివారం వరకు 6.6 లక్షల ఎఫ్‌టీఎల్ సిలిండర్ల అమ్మకాలు జరిగాయని కేంద్ర పెట్రోలియం శాఖ ప్రకటించింది. బ్లాక్‌లో సిలిండర్ల విక్రయానికి సంబంధించి మార్చి నుంచి 50వేలకు పైగా సిలిండర్లను సీజ్ చేశామని, 1400 మందికి పైగా ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని వెల్లడించింది. వాణిజ్య సిలిండర్ల సరఫరా కూడా డిమాండ్‌కు అనుగుణంగా క్రమంగా పెరుగుతోందని తెలిపింది. ఏప్రిల్ 6 నుంచి ఎరువుల పరిశ్రమలకు సహజ వాయువు సరఫరాను కూడా పెంచుతామని పేర్కొంది. కాగా, ఇరాన్ యుద్ధం ప్రభావం అమెరికా పౌరులపై పడుతోంది. దేశంలో గ్యాస్, చమురు ధరలు పెరగడంతో.. వివిధ కంపెనీలు సెస్‌లు రూపంలో ప్రజలపై అదనపు భారాన్ని మోపుతున్నాయి. ఏప్రిల్ 17 నుంచి కొన్ని డెలివరీలపై 3.5 శాతం ఫ్యూయల్ సర్ చార్జీని వసూలు చేస్తామని ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్ ప్రకటించింది. రవాణా ఖర్చులు పెరిగిన నేపథ్యంలో బుధవారం నుంచి ప్యాకేజింగ్, డెలివరీలపై 8 శాతం ఫ్యూయల్ సర్‌చార్జి వసూలు చేస్తామని అమెరికా పోస్టల్ సర్వీస్ కూడా ప్రకటించింది.

# జలమే జీవం



**నీటి సంరక్షణపై 100 రోజుల ప్రణాళిక**
**నేటి నుంచి జూలై 14 దాకా కార్యక్రమం**
**సాగునీటి సంఘాలకు బాధ్యతలు**
**ప్రజల భాగస్వామ్యంతో నిర్వహణ**
**టెలికాన్ఫరెన్స్‌లో చంద్రబాబు దిశానిర్దేశం**

**అమరావతి, ఏప్రిల్ 5 మీడియా టుడే**
ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. నీటి భద్రతతోనే రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందుతుందని అన్నారు. జల సంరక్షణ ప్రధాన అజెండాగా రాష్ట్రవ్యాప్తంగా 100 రోజుల కార్యక్రమాలను చేపట్టాలని సాగునీటి సంఘాలకు దిశానిర్దేశం చేశారు. దీనిని సోమవారం నుంచి జూలై 14వ తేదీ వరకూ సామాజిక ఉద్యమంలా నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళిక ప్రకటించారు. ఆదివారం సాగునీటి వినియోగదారుల సంఘాలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్సు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 60,000 మంది సభ్యులకు బాధ్యతలు అప్పగించారు. జలవనరులు, అటవీ, పంచాయతీరాజ్, వ్యవసాయ, పశుసంవర్థక శాఖల సమన్వ యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచిం చారు. ఈ సందర్భంగా సాగునీటి సంఘాలకు సీఎం పలు సూచనలు చేశారు. సోమవారం నుంచి ఈ నెల 15వ తేదీ దాకా సాగునీటి భద్రతా కార్యక్రమాలను గుర్తించాలన్నారు. గుర్తించిన పనులకు16 నుంచి 20వ తేదీ వరకు పాలనామోదం పొందాలన్నారు. 21 నుంచి జూలై 9వ తేదీ దాకా పనులు చేపట్టాలని ఆదేశించారు. జూలై 10 నుంచి 14వ తేదీ దాకా పనుల వివరాలతో కూడిన నివేదికను సమర్పించాలని సూచించారు. ఈ వంద రోజుల కార్యక్రమం అనంతరం వర్షాకాలం ప్రారంభమవుతుందని వివరించారు. ప్రస్తుతం రిజర్వాయర్లలో గతంలో కంటే నీళ్లు పుష్కలంగా ఉన్నాయని, భూగర్భ జలాలు పెరిగాయని వెల్లడించారు. నీటి భద్రత ఇవ్వగలిగితే రాష్ట్రమంతా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. తాగు, సాగు, పారిశ్రామిక అవసరాలకు నీళ్లు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సాగునీటి సంఘాలకు సీఎం చంద్రబాబు సూచించారు. వేసవికి ముందు ఆరు మీటర్ల లోతులో, వర్షాకాలం తర్వాత మూడు మీటర్ల లోతులోనే జలాలు అందుబాటులో ఉండేలా కార్యాచరణను అమలు చేయాలని స్పష్టం చేశారు. మైక్రో ఇరిగేషన్‌ను అమలు చేయా లని, ప్రతి చుక్కనూ సమర్థవంతంగా వినియో గించాలని సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 7,8 మీటర్ల లోతున భూగర్భ జలాలు అం దుబాటులో ఉన్నాయని వివరించారు. ఈ మ ట్టాన్ని ఒకటిన్నర మీటర్ల లోతులోనే అందు బాబులో ఉండేలా కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. జలధార పేరుతో అన్నమయ్య జిల్లాలో అమలు చేస్తున్న నీటి సంరక్షణ చర్యలను చంద్రబాబు అభినందించారు.

# హోర్ముజ్‌ను తెరవండ్రా..

## తీవ్ర అసహనంతో ట్రంప్ బూతులు

**వెంటనే జలసంధిని తెరవకపోతే నరకంలో జీవించాల్సి వస్తుంది**
**బహ్రెయిన్, సౌదీ, యూఏఈలోని చమురు, ఇంధన వ్యవస్థలపై దాడులు**
**మా మౌలిక సదుపాయాలపై దాడులకు ప్రతీకారంగానే: ఐఆర్‌జీసీ**



**వాషింగ్టన్/న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: మీడియా టుడే**
హోర్ముజ్ జలసంధి మూసివేత తదనంతర పరిణామాలు, ఇరాన్ నుంచి వరుసగా ఎదురుదెబ్బల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నియంత్రణ కోల్పోయారు. ఒప్పందానికి రావాలంటూ తాను పెట్టిన గడువు ముగుస్తున్నా ఇరాన్ స్పందించకపోవడంతో సహనం కోల్పోయి బూతులు లంకించుకున్నారు. 'ఆ ఫ..గ్ హోర్ముజ్ జలసంధిని తెరవండి.. యూ బా..ర్డ్స్. లేకపోతే నరకంలో జీవించాల్సి వస్తుంది' అని తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేస్తూ అసభ్య పదజాలంతో ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. ఒప్పందం కోసం ఇరాన్‌కు పెట్టిన గడువు సోమవారంతో ముగుస్తుండడంతో మంగళవారం నుంచి విద్యుత్ కేంద్రాలు, వంతెనలపై దాడులు చేస్తామన్నారు. "మంగళవారం ఇరాన్‌లో పవర్ ప్లాంట్ డే, బ్రిడ్జ్ డే.. రెండూ ఒకేసారి జరుగుతాయి. ఎన్నడూ లేనంత స్థాయిలో ఇది ఉంటుంది. వెంటనే జలసంధిని తెరవండి. లేకపోతే నరకంలో జీవించాల్సి వస్తుంది. చూస్తూ ఉండండి. అల్లాకు నా స్తోత్రం" అని ట్రంప్ పేర్కొన్నారు. ఇది యుద్ధంలో ఒక కీలక ఘట్టమని చెప్పారు. టెహ్రాన్‌లో తాము చేసిన భారీ దాడిలో చాలా మంది ఇరాన్ సైనికాధికారులు మరణించారని ప్రకటించారు. ఇరాన్ కూల్చేసిన ఎఫ్-15ఈ విమానం రెండో పైలట్‌ను విజయవంతంగా రెస్క్యూ చేశామని, ఆ కల్నల్ ఇప్పుడు సురక్షితంగా ఉన్నారని ట్రంప్ వెల్లడించారు. తమ సైనికుడి కోసం అమెరికా చరిత్రలోనే అత్యంత సాహసోపేతమైన ఆపరేషన్ చేపట్టామని చెప్పారు. ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన ఆయుధాలతో కూడిన పదుల సంఖ్యలో విమానాలు, హెలికాప్టర్లను పంపించామన్నారు. ఒక పైలట్‌ను త్వరగానే గుర్తించి రక్షించామని.. రెండో పైలట్‌కు ప్రమాదం జరగకూడదనే ఉద్దేశంతో ఆ వివరాలను ముందుగా ప్రకటించలేదని తెలిపారు. ఇరాన్‌లోని ప్రమాదకర పర్వత ప్రాంతాల్లో రెండో పైలట్ చిక్కుకుపోయారని.. ఆయన లొకేషన్‌ను నిరంతరం పర్యవేక్షిస్తూ వచ్చామని వివరించారు. గంట గంటకూ పెద్ద సంఖ్యలో శత్రువులు ఆయనకు దగ్గరగా వచ్చారని, ఈ క్రమంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి రక్షించామని తెలిపారు. పైలట్ తీవ్రంగా గాయపడ్డారని, అయినా చాలా ధైర్యంగా ఉన్నారని పేర్కొన్నారు. భారీ ఆపరేషన్‌తో శత్రువుల భూభాగం నుంచి ఇద్దరు సైనికులను వేర్వేరుగా రక్షించడం అమెరికా మిలిటరీ చరిత్రలో ఇదే తొలిసారి అని చెప్పారు. పగటి సమయంలో శత్రువుల గగనతలంలో ఏడు గంటల పాటు ఉండటం, ఒక్క అమెరికన్ కూడా మృతిచెందకుండా విజయవంతంగా ఇద్దరు పైలట్లను రక్షించడం తమ మిలిటరీ నైపుణ్యానికి, ధైర్యానికి ఉదాహరణ అని పేర్కొన్నారు. కొందరు ఇరాన్ అధికారులు ప్రస్తుతం చర్చలు జరుపుతున్నారని.. సోమవారం ఒప్పందం కుదరడానికి ఒక మంచి అవకాశం ఉందని ట్రంప్ ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఫోన్ ఇంటర్వ్యూలో చెప్పారు. ఇరాన్ ఒప్పందానికి రాకపోతే ఆ దేశంలో అన్నింటినీ నాశనం చేసి, చమురును స్వాధీనం చేసుకుంటామని వ్యాఖ్యానించారు. ఇరాన్‌లో మొత్తం వంతెనలు, విద్యుత్ ప్లాంట్లు కూలిపోతాయన్నారు. ఇక ఈ ఏడాది మొదట్లో ఇరాన్‌లో ఆందోళనకారులకు ఇరాక్‌లోని కుర్దుల ద్వారా చాలా ఆయుధాలు పంపామని, కానీ అవి వారికి చేరలేదని చెప్పారు. కుర్దులే ఆ ఆయుధాలను తీసేసుకుని ఉంటారని వ్యాఖ్యానించారు. ఇక యాక్సియోస్ ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. ఇటీవలి చర్చల సమయంలో ప్రత్యక్ష భేటీ కోసం ఇరాన్ అదనంగా ఐదు రోజులు సమయం అడిగిందని.. వారు చర్చల విషయంలో సీరియస్‌గా లేరని తనకు అనిపించడంతో 'బీ1' వంతెనపై దాడి చేశామని చెప్పారు.

# ఎవరితోనూ పొత్తులు పెట్టుకోం

**జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో 3 మేయర్ స్థానాలను గెలుస్తాం**
**సీఎం.. పాలనపై దృష్టి పెట్టాలి: రాంచందర్‌రావు**

**జనగామ రూరల్/హైదరాబాద్, ఏప్రిల్ 5 మీడియా టుడే**
రాష్ట్రంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా.. బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని, ఎవరితోనూ పొత్తు పెట్టుకోదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు స్పష్టం చేశారు. ఆదివారం జనగామ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా, ఎదుర్కొనేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందని తేల్చి చెప్పారు. రాబోయే జీహెంఎంసీ ఎన్నికల్లో 3 మేయర్ స్థానాలను బీజేపీ తన ఖాతాలో వేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. గత మున్సిపల్ ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదని, ఆ వైఫల్యాలను సమీక్షించుకుని లోపాలను సవరించుకున్నామని వెల్లడించారు. ప్రపంచ దేశాలన్నీ యుద్ధభయంతో భయపడుతుంటే..దేశ ప్రజలు మాత్రం మోదీ నాయకత్వంలో ప్రశాంతంగా, సురక్షితంగా ఉన్నారని రాంచందర్ రావు అన్నారు. లాక్‌డౌన్ విధించే అవకాశమే లేదని తెలిపారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా, రాహుల్ గాంధీకి రూ.1000 కోట్లు ఇస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఆయన ఆరోపించారు. సీఎం మొదటగా ఆరు గ్యారెంటీలను అమలు చేసి, పరిపాలనపై దృష్టి సారించాలని సూచించారు. హైడ్రా పేరుతో ప్రభుత్వం సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తోందని, అధికారంలోకి వచ్చాక కూల్చివేతలే తప్ప చేసిన అభివృద్ధి శూన్యమని ఎద్దేవా చేశారు. మహిళలకు ఉచిత బస్సు



సౌకర్యం కల్పిస్తామని చెప్పి, డొక్కు బస్సులను నడపడం వల్ల ఆర్టీసీ వ్యవస్థ కుప్పకూలిందని విమర్శించారు.

# జూరాలపై బ్రిడ్జి కమ్ బరాజ్

**అనువైన స్థలం ఎంపిక చేయండి**
**ఉన్నతస్థాయి సమీక్షలో రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్**

**హైదరాబాద్, ఏప్రిల్ 5 మీడియా టుడే**
జూరాల ప్రాజెక్టుకు ఎగువన కృష్ణానదిపై బ్రిడ్జి కమ్ బరాజ్ నిర్మించడానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని ఉన్నతాధికారులను రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. జూరాలకు ఎగువన బ్రిడ్జి కం బారాజ్ నిర్మించాలని ఆదివారం జలసౌధలో జరిగిన ఉన్నతస్థాయి సమీక్షలో ఏకాభిప్రాయం వ్యక్తమైంది. అలాగే యుద్ధ ప్రాతిపాదికన జూరాల ప్రాజెక్టుకు మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. ప్రాజెక్టులు, చెరువుల్లో పూడికను తొలగించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని చెప్పారు. జూరాల ప్రాజెక్టులో 1.66 టీఎంసీల నీరు నిల్వ ఉందని, నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి 0.5 టీఎంసీల ఊటనీరు వచ్చే అవకాశం ఉందని మంత్రికి అధికారులు వివరించారు. సకాలంలో ఈ నీరు రాకుంటే తాగునీటి అవసరాలకు 0.5 టీఎంసీల కొరత ఏర్పడే అవకాశం ఉందన్నారు. గత ఏడాది కర్ణాటక నుంచి ఒక టీఎంసీ నీటిని విడుదల చేయించిన విషయాన్ని గుర్తు చేశారు. చివరి దశలో ఉన్న ఆయకట్టు పంటలకు భారీ, మధ్యతరహా ప్రాజెక్టుల నుంచి సాగునీరు సరఫరాకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రణాళికాబద్ధంగా పంటల సాగునీటిని సమర్థంగా వినియోగించే బాధ్యతను ఆయా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్లు స్వయంగా తీసుకోవాలని సూచించారు.

# డిసిసి అధ్యక్షునిగా అనూహ్య విజయాలు

**క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు - వర్గ పోరులోనూ మున్సిపల్ ఎన్నికల్లో పార్టీని విజయ తీరాలకు చేర్చాడు**

**గత మూడు దశాబ్దాలుగా తన స్వగ్రామంలో పార్టీ అభ్యర్థుల సర్పంచులు - అందరిని కలుపుకొని పార్టీని ముందుక నడిపిస్తున్నాడు**

**మున్సిపల్ ఎన్నికల్లో అసంతృప్తులు తిరిగి పార్టీ గూటికి- జగిత్యాల జెడ్పి పీఠం కైవసమే లక్ష్యం**



**జగిత్యాల మీడియా టుడే- ఏప్రిల్ 5**

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గాజంగి నందయ్య బాధ్యతలు స్వీకరించిన తర్వాత పార్టీని ఏకతాటిపై నడపడంలో సఫలీకృతుడయ్యాడని చెప్పుకోవచ్చు.. జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నందయ్య ఎదుర్కొన్న సవాళ్లు ఎన్నో ఉన్నాయి.. జిల్లా పరిధిలో జగిత్యాల, కోరుట్ల నియోజకవర్గాలలో వర్గ పోరు తరస్థాయికి చేరుకున్న కూడా వాటన్నిటిని అధిగమించి సర్పంచ్ మరియు మున్సిపల్ ఎన్నికలలో పార్టీ విజయం సాధించడం నందయ్య కార్యదీక్షతకు నిదర్శనం.. మూడు దశాబ్దాలుగా తన స్వగ్రామంలో సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించడం ఆయన సత్తాకు నిదర్శనం.. పార్టీ నియమ నిబంధనలను లను ఎక్కడ కూడా దాటకుండా పార్టీ పరిధిలోనే పనిచేశాడు.. జగిత్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పార్టీ మారడంతో మొదలైన వర్గ విభేదాలు పార్టీకి తలనొప్పిగ మారిన కూడా అందరిని సమన్వయపరిచి మున్సిపల్ ఎన్నికలలో పార్టీ అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థులకు టికెట్లు కేటాయింపజేసి వారు విజయం సాధించడం లో తన వంతు కృషి చేసి ఇంతటి వర్గ పోరులో కూడా 23 మంది కౌన్సిలర్లు గెలవడం ఆషామాషీ విషయం కాదు. ఎన్నికల తర్వాత టికెట్ రాని వారిని కూడా తిరిగి పార్టీ కోసం పనిచేయడంతో ఆయన తన రాజకీయ చతురతనం ప్రదర్శించారు.. సోషల్ మీడియాలో (సామాజిక మధ్య మాలలో) కూడా త్వరలోనే పార్టీని బలోపేతం అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటున్నారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపద ఉన్న వారికి అందుబాటులో ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడిన ఎంతటి సీనియర్ నాయకులు అయినా ఉపేక్షించేది లేదని క్రమశిక్షణ విషయంలో కరకండిగా ఉంటూ క్రమశిక్షణ గల కార్యకర్తగా పార్టీని ముందుకు తీసుకు వెళ్తున్నారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో అక్కడక్కడ చిన్న సమస్యలు ఉన్న కూడా వాటిని పార్టీ త్వరలోనే అధిగమిస్తుందని అంతేకాకుండా పార్టీ కోసం జిల్లా కేంద్రంలో కార్యాలయాన్ని నిర్మించాలనే ఆలోచన తో కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించి స్థలాన్ని కూడా మంజూరు చేయించుకొని పార్టీ జిల్లా కార్యాలయ భవనాన్ని నిర్మించడమే తనకున్న కోరిక అని తాను కింది స్థాయి నుంచి కార్యకర్తగా ఎదిగాను కావున కింది స్థాయిలో పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తున్న ప్రతి కార్యకర్తను గుర్తించి వారికి సరైన గౌరవం కల్పిస్తా అని అంటున్నాడు.. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో పార్టీని సమన్వయం చేసుకుంటూ క్రమశిక్షణతో పార్టీని ముందుకు నడిపిస్తు రాబోయే జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో విజయం సాధించి జిల్లా పరిషత్ పై పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పార్టీని ముందుకు తీసుకెళ్తా అని ఆత్మవిశ్వాసంతో నందయ్య ముందడుగు వేస్తున్నాడు..

# ఘనంగా జరిగిన బాబు జగ్జీవన్ రావు జయంతి

**ఖమ్మం బిఆర్ఎస్ నాయకులు**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : నగర బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ఉప ప్రధాని, మహానేత శ్రీ బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా ఈ రోజు ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత అని, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపారు.దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, సమానత్వ సమాజ నిర్మాణానికి చూపిన మార్గం ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. నేటి తరానికి బాబు జగ్జీవన్ రావు ఆలోచనలు మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజంలో బలహీన వర్గాల అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్, కార్పొరేటర్ జ్యోతి రెడ్డి, నగర ప్రచార కార్యదర్శి షకీన, బీఆర్టీయూ జిల్లా నాయకులు ఎండి వై పాషా, బోజడ్ల రామ్మోహన్, ఆర్ఎంపుల వీరభద్రం, నెమలి కిషోర్, నారమళ్ళ వెంకన్న, ఎడెల్లి బిక్షం, కందాల వీరేందర్, మాదిరాజు శ్రీనివాసరావు, టిఆర్ఎస్ పార్టీ వివి పాలెం గ్రామ శాఖ అధ్యక్షుడు తలుపునూరి దానయ్య గౌడ్, కూరాకుల సత్యం, బాశెట్టి ఫణి కృష్ణ ,తోరేటి లింగరాజు, పోలే పొంగు వెంకట్, ఉద్యమకారుడు హుస్సేన్, నారపోగు వెంకటేష్, పడిగల చిన్ని ,నిపిట్టల తిరుమల్, మేడే బోయిన నగేష్, ఎడ్లపల్లి నవీన్, భువనగిరి కోటి, భువనగిరి ఉపేందర్, రమేష్, వట్టికోట అప్పారావు, మిరియాల రమేష్, స్వామి సాజిద్, నాగరాజు ,కోటి ,ఆనంగుల కోటేశ్వరరావు, మాలోజి సురేష్ తదితరులు పాల్గొన్నారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యాసంస్థల్లో విద్యార్థులు సామూహిక వందేమాతరాన్ని గీతాలాపనచేయాలి








అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఘటకేసర్ నగర శాఖ ఆధ్వర్యంలో వందే మాతరం 150 సంవత్సరాల సందర్భంగా సంస్కృతి ఇంజినీరింగ్ కళాశాలలో ఈరోజు విద్యార్థుల చేత సామూహిక వందేమాతరం పటించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రేటర్ హైదరాబాద్ మహానగర ప్రముఖ్ డా. రామకృష్ణ గారు పాల్గొన్నారు అనంతరం వందేమాతరం గేయం ఆవిర్భవించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతదేశంలోని ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు వారి యొక్క పోరాట పటిమను ఈ వందేమాతరం గేయంతోనే ప్రారంభించేవారు అని కొనియాడారు... ఈ కార్యక్రమంలో సంస్కృతి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జానకిరామ్ గారు,సంస్కృతి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శివకేశవ రెడ్డి గారు,సంస్కృతి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రవణ్ గారు, ఎబివిపి ఉప్పల్ జిల్లా కన్వీనర్ బుర్ర అఖిల్,ఘట్కేసర్ నగర కార్యదర్శి మనీష్,బలరాం, గౌతం, హర్షిత్,శ్రీకర్, అనీష్, అశోక్ మరియు నగర కార్యకర్తలు పాల్గొన్నారు..

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

**పటాన్చెరులో ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 5**




భారత మాజీ ఉప ప్రధాని, దేశంలో సామాజిక న్యాయ సాధనకు అవిరళ కృషి చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని ఆయన కాంస్య విగ్రహానికి స్థానిక మాజీ ప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సపానదేవ్, మెట్టు కుమార్ , నాయకులు గూడెం మధు , రుద్రారం శంకర్, విజయ్ కుమార్ , పృథ్వీరాజ్, శ్రీరాములు , వెంకటేష్ ,దీప్రా శంకర్ ,రాజు , అశోక్ , చందు , నర్రా భిక్షపతి , హశాం , కొండల్ , విజయ్ , మెట్టు శ్రీధర్ , ప్రజాప్రతి నిధులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కొప్పునూర్ ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతిగృహంలో బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు

**మీడియా టుడే న్యూస్ ఏప్రిల్ 5**



చిన్నంబావి : మండల పరిధిలోని కొప్పునూర్ ప్రభుత్వఎస్సీ బాలుర వసతిగృహంలో ఆదివారం ఉదయం బాబు జగజీవనరామ్ జయంతి వేడుక ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా వసతిగృహ ఇంచార్జి అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ – బాబు జగజీవనరామ్ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు. సంఘ సంస్కర్త.దళిత నాయకుడు.భారత మాజీ ఉప ప్రధాని.అందరు బాబూజీ అని పిలవబడే అయన 1908 ఏప్రిల్ 5 న బీహార్ రాష్టం లోని బోజపూర్ జిల్లాలోని “చంద్వా” అనే గ్రామంలో “చమర్”అనే దళిత కుటుంబంలో జన్మించారుఅయన 1935 లోనే అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడాడు.1971 లో పాకిస్థాన్ తో జరిగిన యుద్ధంలో చురుకైన పాత్రపోషించారు.1936 నుంచి 1986 వరకు పార్లమెంట్ సభ్యుడిగా నిరంతరంగా కొనసాగారు.ఇది ప్రపంచ రికార్డు.మొదటి సార్వత్రిక ఎన్నికల నుంచి తన తుది శ్వాస విడిచేవరకు లోకసభ సభ్యుడిగా కొనసాగారు.కేంద్ర మంత్రిగా పనిచేసిన కాలంలో వ్యవసాయం,రైల్వే శాఖలను సమర్థవంతంగా నిర్వహించార ు.అంతేకాదు హరితవిప్లవంలో కీలక పాత్ర పోషించారు.1986 జులై 6 లో మరణించిన ఆయన,తన జీవిత కాలమంతా నిమ్మ వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేశారు.అందుకే,ఆయన జన్మదినం అయిన ఈరోజు దేశమంతటా “సమతా దివస్” గా జరుపుకుంటారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి,విద్యార్థులు,వర్కర్స్ నరేష్,గోవిందు,తదితరులు పాల్గొన్నారు.

# ఇస్నాపూర్‌లో 2 రూపాయలకే 20 లీటర్స్ వాటర్ బాబుల్



**పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 5 :**

ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 11 వ వార్డు సభ్యురాలు సుల్తాన్ పురం ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి పటాన్ చెరు మండల ఇంచార్జ్ మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ ప్రారంభించారు. ఎన్నికల ప్రచార హామీలో భాగంగా ఇస్నాపూర్ ప్రజలకు 2 రూపాయలకే 20 లీటర్ల బాబుల్ అందుబాటులో ఉండేలా సేవలందిస్తున్న 11 వ వార్డు కౌన్సిలర్ సుల్తాన్ పురం ఈశ్వరమ్మ , వారి తనయుడు దయాకర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ సుమలత, ఇస్నాపూర్ మాజీ సర్పంచ్ బూరిగారి వెంకట్ రెడ్డి ,మల్లా రెడ్డి ,పాశం మైలారం మాజీ ఉపసర్పంచ్ మోట కృష్ణ ,చిట్కుల్ మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి ,బీఆర్ఎస్వీ నాయకులు మేరాజ్ ఖాన్ , ఇస్నాపూర్ మున్సిపల్ కౌన్సిలర్స్ మచ్చ కిషోర్ రెడ్డి ,తలారి ఆంజనేయులు, నరేందర్ రెడ్డి, బేగరి వెంకటేష్ , మాజీ వార్డ్ సభ్యులు జనార్ధన్ రెడ్డి, మరియు బీఆర్ఎస్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 5 )**

గరిడేపల్లి మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామంలో డాక్టర్ బాబు జగజ్జివన్ రావు జయంతిఘనంగా నిర్వహించారు గ్రామ సర్పంచి రామంజి గౌడ్ మాట్లాడుతూబాబు జగ్జీవన్ రామ్ గారు బాబూజీగా ప్రసిద్ధి చెందిన, భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత నాయకుడు మరియు ప్రముఖ రాజకీయ నాయకుడు. ఆయన భారతదేశపు మొదటి కార్మిక మంత్రిగా, రక్షణ మంత్రిగా 1971 యుద్ధ సమయంలో, మరియు ఉప ప్రధానిగా 1979 సేవలందించారు. 30 ఏళ్లకు పైగా కేంద్ర మంత్రిగా పనిచేసిన సుదీర్ఘ రికార్డు ఆయనది. 1935లో ‘ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్’ స్థాపనలో కీలక పాత్ర పోషించి, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడారు. 1936 నుండి 1986 వరకు, దాదాపు 50 సంవత్సరాల పాటు నిరంతర పార్లమెంటరీ సేవ చేసి రికార్డు సృష్టించారు.రక్షణ మంత్రిగా 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో మరియు వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవం ద్వారా దేశ ఆహార సంక్షోభాన్ని అధిగమించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. సందర్భంగా విచ్చేసిన హుజూర్నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ సిఐ చరమంద రాజు గౌడ్ ఎస్ ఐ చలికంటి నరేష్ జగ్జీవన్ రావు కమిటీ మెంబర్స్ మాజీ సర్పంచ్ కడప దేవదానం మాజీ ఎంపిటిసి బల్దూర్ సందీప్ వార్డ్ నెంబర్ అమరారపు కర్ణాకర్ అమరారపు బాబు రాజు పిడమర్తి విజయ్ పిట్ట మైసయ్య కడప పెంటయ్య ఆదూరి సుధాకర్ పిట్ట లక్ష్మణ గుండు వెంకన్న గుండు అశోక్ గుండు నరేష్ గుండు ప్రవీణ్ గుండు నాగేంద్రబాబు గుండు రవి గుండు వీరాంజి గుండు మహేష్ కోల అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే, ఏప్రిల్ 05**

: డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..... మహనీయుడు స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప సంఘసంస్కర్త అయిన జగ్జీవన్ రామ్ వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి భారత పార్లమెంటులో సుమారు 40 సంవత్సరాల పాటు సేవలందించారని తెలిపారు.వివిధ కీలక మంత్రి పదవులు నిర్వహించడంతో పాటు ఉప ప్రధానిగా కూడా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు.వ్యవసాయ మంత్రిగా పనిచేసిన సమయంలో హరిత విప్లవం విజయవంతం కావడానికి కీలక పాత్ర పోషించి, దేశాన్ని ఆహారోత్పత్తిలో స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దడంలో ముఖ్య పాత్ర వహించారన్నారు.అలాగే భారత సేనకు మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ దేశ రక్షణలో ధైర్యసాహసాలు ప్రదర్శించారని,ఆయన సేవలు యావత్ భారత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు యాదగిరి, సురేష్,రమేష్, ఆర్ఎస్ఐ సాయి కిరణ్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకం

### సూపరింటెండెంట్ మల్లికార్జున్ రెడ్డి

**(గరిడేపల్లి మీడియా టుడే ఏప్రిల్ 5 )**



భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకం అని మండల పరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్ మల్లికార్జున్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని పరిషత్ కార్యాలయంలో బాబు జగజీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబుజీ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. బీహార్‌లోని సాధారణ కుటుంబంలో జన్మించిన బాబుజీ, వివక్షను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి, మహాత్మా గాంధీ పిలుపుతో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని దేశ సేవలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అంటరానితనం నిర్మూలనకు, దళితులు, వెనుకబడిన వర్గాల సాధికారతకు ఆయన చేసిన కృషి అపారమన్నారు.అతను కేవలం ఒక వర్గానికే పరిమితమైన నాయకుడు కాదని, సమాజ మార్పుకు పునాది వేసిన మహానుభావుడని తెలిపారు. హరిత విప్లవం ద్వారా దేశాన్ని ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి దిశగా నడిపించడంలో ఆయన పాత్ర విశేషమని చెప్పారు.నేడు మనం అనుభవిస్తున్న సామాజిక న్యాయం వెనుక బాబుజీ వంటి మహనీయుల త్యాగాలు ఉన్నాయని, ఆయన చూపిన మార్గంలో నడిస్తే సమానత్వ సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టైపిస్టులు పిచ్చయ్య, రామకృష్ణ, అటెండర్ దుర్గయ్య మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఆస్తిత్వంపై దాడి సహించము

### గుగులోతు నీలా హేమ్లా నాయక్

**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 5 )**



తెలంగాణ ఆస్తిత్వంపై దాడి చేయడం సిగ్గుచేటని హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, సర్వారం పీఏసీఎస్ సింగల్ విండో డైరెక్టర్, బిఆర్ఎస్ గిరిజన నాయకులు గుగులోతు నీలా హేమ్లా నాయక్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం మండల కేంద్రమైన గరిడేపల్లి లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ గజ్వేల్‌లో తెలంగాణ జాతీయ పిత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే కార్యాలపై దాడి జరగడంప్రజాస్వామ్యానికి మచ్చగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను పణంగా పెట్టిన కేసీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. ప్రజలకు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో మాత్రం పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తోందని విమర్శించార ు.ఆరు గ్యారెంటీల అమలులో నిర్లక్ష్యం వహిస్తూ, ప్రజల దృష్టిని మళ్లించే ఒదుకు ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ కుట్రలను గమనిస్తున్నారని, తగిన సమయంలో తగిన తీర్పు ఇస్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గుగులోతు సందీప్ నాయక్, మాజీ నీటి సంఘం డైరెక్టర్ గుగులోతు వెంకట్రాం నాయక్, బాలు నాయక్, మాజీ వార్డ్ సభ్యులు శ్రీను నాయక్, గుగులోతు నరేందర్ నాయక్, విద్యా కమిటీ చైర్మన్ బచ్చలకూరి కోటయ్య, నాగు నాయక్, బానోతు రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**తాడిత పీడిత వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్ రామ్**

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : తాడిత పీడిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్ అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. బాబు జగ్జీవన్ రావ్ 119 వ జయంతి పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు తూములూరి లక్ష్మీ నరసింహారావు శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ.ఈ సువిశాల భారతదేశ రాజకీయ చరిత్రను శాసించి అసమాన ప్రతిభ కలిగిన అతికొద్ది మంది వ్యక్తులలో శ్రీ బాబు జగ్జీవన్ రామ్ ఒకరు అని అన్నారు. వీరు నాలుగు దశాబ్దాలపాటుగా రాజకీయాలపై చెరగని ముద్ర వేసారనీ ప్రతిభగల కార్యదక్షులు, అవిరళ కృషీవలురు అని కొనియాడారు. అఖిల భారత కాంగ్రెసుకు 1969లో జాతీయ అధ్యక్షులుగా ఎన్నికై ఈ దేశంలో అత్యంత కీర్తి శిఖరాలపైకి ఎదిగిన దళిత ఆశాజ్యోతి అని వీరు బీహారు రాష్ట్రంలోని అర్రాషాబాద్ జిల్లాలోని చాంద్వా అను ఒక కుగ్రామంలో పుణ్యదంపతు లైన శోభిరాం, వాసంతి దేవిలకు ది.5-4-1908 నాడు జన్మించారని తెలిపారు. తన తండ్రి ఆనాటి బ్రిటీష్ సైనిక పాలనలో ఒక సైనికుని గా చేరి తదుపరి కుటుంబం గడవనందున ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి తను రైతుగా స్థిరపడి కుటుంబ జీవనాన్ని సాగించారు అని శోభీరాం రూపం దస్తూరి, సంత్ శాఖలో పొందిన మన్నన జగ్జీవన్ పై చెరగని ముద్రవేశాయని అన్నారు. శోభీరాం దళితుడైనను స్నాన సంధ్యాదుల, దైవభక్తియందు నిష్ణాతులుగా ఉండేవారు అని ఏకతార మీద భజన, కీర్తనలు వాయిస్తూ పాడేవారు అని అన్నారు. ప్రపంచంలో ఎన్ని సంపదలు ఉన్నా విద్యతో సరితూగ గలిగేది లేదని గ్రహించి 1921వ సం. లో మెట్రిక్ పూర్తిచేసున్న తరుణంలోనే ఆనాడు దేశంలో సత్యాగ్రహమనే ఉద్యమము ప్రారంభము కాగా అందులో అత్యంత చురుకుగా పాల్గొంటూ బెనారస్ విశ్వవిద్యాలయంలో కళాశాల విద్యను కొనసాగిస్తూ 1931 సం. లో కలకత్తాలోని విశ్వవిద్యాలయంలో బీ.యస్సీ పట్టభద్రులైనారని అన్నారు.ఏ పదవి చేపట్టిననూ సమర్ధవంతముగా నిర్వహించి ఆ పదవికే వన్నె తెచ్చారని గుర్తు చేశారు.అదేవిధంగా మనం అందరం వారు చేసిన సంస్కరణలు ఆచరించటమే మనం వారికిచ్చే ఘన నివాళులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కల్వకుంట్ల గోపాల్,జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రామూర్తి నాయక్, నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్,మద్దినేని రమేష్,ముళ్ళపాటి సీతారాములు, గజ్జి సూర్యనారాయణ, శేఖర్,వేముల మురళి నగర కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, నల్లపు శ్రీనివాస్, రమణ,పందిరాజు గౌడ్,సరవయ్య, కోటియా నాయక్, కోనేటి నారాయణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ముందుకువెళ్తాం

**ప్రభుత్వ విప్, వేములవాడ, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు**

**హాజరైన ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే,ఏప్రిల్ 05**

భారత దేశ మాజీ ఉప ప్రధాని, దివంగత బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ముందుకువెళ్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఆదివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు.ముందుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ప్రభుత్వ విప్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, పంపిణీ చేశారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పాటలు ఆలపించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించారని, కార్మికులకు మద్దతుగా అనేక పోరాటాలు చేశారని, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి విశేష సేవలు అందించారని కొనియాడారు ఆయన చూపిన బాటలో ముందుకు సాగుతామని వివరించారు. బాబు జగ్జీవన్ రామ్ కూతురు మీరాకుమారి లోక్ సభ స్పీకర్ గా ఉన్నపుడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం బిల్లు ఆమోదం పొందిందని గుర్తు చేశారు. ఈ నెలలో మహనీయుల జయంతి వేడుకలు ఉన్నాయని, ఈ నెల 11వ తేదీన మహాత్మా జ్యోతి రావు పూలే, 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఉన్నాయని తెలిపారు. ఏడాది సమయంలోపే రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయం ఎదుట మహాత్మాజ్యోతి రావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహాన్ని హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారని వెల్లడించారు. సిరిసిల్ల, వేములవాడ లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహనీయులు సేవలు గుర్తు చేస్తూ వారు జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. కార్యక్రమంలో సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, పీడీ హౌసింగ్ వెంకట మాధవ రావు, మైనింగ్ ఏడీ క్రాంతి కుమార్, ఉద్యానవన అధికారి శరత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డీవైఎస్ఓ రాందాస్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతి, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, మున్సిపల్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి

**-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

“బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లి, ఆయన చూపిన మార్గంలో నడవడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి. ఆ మహనీయుని స్ఫూర్తితోనే మన ప్రభుత్వం ప్రజా రంజక పాలన అందిస్తోంది.” అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం భారత మాజీ ఉప ప్రధాని, బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఖమ్మం నగరంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.దేశ ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయడంలో బాబు జగ్జీవన్ రామ్ పాత్ర చిరస్మరణీయమని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. “కేంద్ర మంత్రిగా ఆయన తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు ఈనాటికీ పాలకులకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. రక్షణ శాఖ మంత్రిగా గానీ, ఇతర ఏ శాఖ బాధ్యతలు చేపట్టినా. ఆ శాఖకు సరికొత్త ఔన్నత్యాన్ని తీసుకువచ్చిన గొప్ప పరిపాలనాదక్షుడు ఆయన” అని డిప్యూటీ సీఎం ప్రశంసించారు.సామాజిక మార్పు కోసం అవిరళ కృషి ?దేశంలో సామాజిక సమానత్వం, మార్పు కోసం జగ్జీవన్ రామ్ అనేక పోరాటాలు చేశారని, దేశ భవిష్యత్తుకు ఆయనో దిక్సూచిలా నిలిచారని భట్టి తెలిపారు. “అత్యంత పేదరికం, వెనుకబాటుతనం నుంచి వచ్చినప్పటికీ.. తన కృషితో దేశంలోనే అత్యున్నత స్థానాలకు ఎదిగారు. అధికారాన్ని అనుభవించడానికి కాకుండా, దేశ ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని ధారపోశారు” అని ఆయన గుర్తు చేశారు.రాజకీయాల్లోకి వచ్చే ప్రతి ఒక్కరికీ బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఒక పాఠమని, ఆయనది నిరంతరం ప్రగతిశీలమైన పంథా అని భట్టి విక్రమార్క అన్నారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు రామదాసు నాయక్, కోరం కనకయ్య, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మాజీ డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి



**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 5 )**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో గల అంబేద్కర్ చౌరస్తాలో జై భీమ్ కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాళ్లమల్కాపురం గ్రామ సర్పంచ్ కుర్రి మహేష్ బాబూజీ చిత్రపటానికి పూలమాలవేసి, కొబ్బరికాయ కొట్టి, నీవాళ్లు అర్పించి,మాట్లాడుతూబాబు జగ్జీవన్ రామ్ గారు "బాబూజీ"గా ప్రసిద్ధి చెందిన, భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత నాయకుడు మరియు ప్రముఖ రాజకీయ నాయకుడు. ఆయన భారతదేశపు మొదటి కార్మిక మంత్రిగా, రక్షణ మంత్రిగా (1971 యుద్ధ సమయంలో), మరియు ఉప ప్రధానిగా (1979) సేవలందించారు. 30 ఏళ్లకు పైగా కేంద్ర మంత్రిగా పనిచేసిన సుదీర్ఘ రికార్డు ఆయనది. 1935లో 'ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్' స్థాపనలో కీలక పాత్ర పోషించి, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడారు. 1936 నుండి 1986 వరకు, దాదాపు 50 సంవత్సరాల పాటు నిరంతర పార్లమెంటరీ సేవ చేసి రికార్డు సృష్టించారు.రక్షణ మంత్రిగా 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో మరియు వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవం ద్వారా దేశ ఆహార సంక్షోభాన్ని అధిగమించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఇటి కార్యక్రమంలో గరిడేపల్లి గ్రామ ఉప సర్పంచ్ మాతంగి సంజీవ, గరిడేపల్లి మత్స్యశాఖ చైర్మన్ చామకూరి దశరథ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పిట్ట సైదులు, మండల కళాకారుల సంఘం రంగస్థల పండిట్ తోడేటి వెంకటేశ్వర్లు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెండెం కాశయ్య గౌడ్, ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న మాదిగ, సర్వారం పంచాయతీ కార్యదర్శి కొత్తపల్లి నాగరాజు( డాన్సర్ కాశి), జై భీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రవి, ప్రచార కార్యదర్శి ఆలంపల్లి శేఖర్, ఆరవ వార్డు నెంబర్ కొత్తపల్లి వెంకన్న, ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు మచ్చ హుస్సేన్, పెండెం సైదులు, పిట్ట నాగార్జున, మచ్చ రాంబాబు, మొదలైన వారు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ముందుకు వెళ్తాం

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే ఏప్రిల్ :05**

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు, మాజీ భారత ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారని, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ శ్రీ గిరగాని క్రాంతి కుమార్ , పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్ , మాజీ ఎంపీటీసీ అందే యాకయ్య , కొడకండ్ల టౌన్ అధ్యక్షులు మసరం రవీందర్ , సొసైటీ మాజీ డైరెక్టర్ ఉప్పలయ్య , మాజీ ఎంపీటీసీ వెన్నం శ్రీనివాస్ గ్రామ పార్టీ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి , బొమ్మరబోయిన శివకుమార్ , శ్రీ రాములు




నాయక్ , వార్డు సభ్యులు శ్రీ కర్దూరి శివారెడ్డి , శ్రీ మచ్చ భూపాల్ ,పెంతల సురేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు నక్క సారయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడెల్లి సోమశేఖర్ , బాల్నే మహేందర్ , శ్రీ కార్తీక్ గౌడ్, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని జగ్జీవన్ రామ్ సేవలను స్మరించుకుని ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన డాక్టర్ రసమయి బాలకిషన్

## మానకొండూర్ మాజీ శాసనసభ్యులు





**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ మీడియా టుడే , ఏప్రిల్ 05**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆదివారం రోజు ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మానకొం దూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ . అనంతరం రసమయి మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ జయంతి రోజున జరుపుకునే సమతా దివస్ సందర్భంగా, సమాజంలోని వివక్షలకు వ్యతిరేకంగా సమానత్వం, ఐక్యత, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుండి వచ్చిన జగ్జీవన్ రామ్ భారత పార్లమెంటులో 40 ఏండ్లపాటు వివిధ మంత్రి పదవులను నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు.1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారని, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్మించి బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి తీవ్రమైన కృషి చేశారని ఆయన సేవలను గుర్తు చేశారు.. . అనంతరం మానకొండూరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ ను , రాజన్న సిరిసిల్ల జిల్లా జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణును , బి ఆర్ ఎస్ పార్టీ ఇల్లంతకుంట మండల అధ్యక్షులు పల్లె నరసింహారెడ్డిని సన్మానించిన గ్రామ సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య , ఉప సర్పంచ్ ఎలవేని రమేష్ , వార్డు సభ్యులు.. అనంతరం రసమయి బాలకిషన్ పెద్దలింగాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండి హైదర్ పాషా అపిజా కూతురు పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు

# నర్సంపేటలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

## దళిత హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం తరతరాలకు స్ఫూర్తి

### టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్

**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 05,(మీడియా టుడే )**

నర్సంపేట పట్టణంలోని పాత మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కనీస మద్దతు ధర ఉద్యమ పార్టీ, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా, డీబీడీపీఎస్, మాల మహానాడు (సంయుక్త చర్యా కమిటీ) సంయుక్తంగా నిర్వహించాయి.ఈ వేడుకలకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు పెండెం రామానంద్ ముఖ్య అతిథిగా హాజరై, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల హక్కులు, సామాజిక సమానత్వం, న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత అని కొనియాడారు. ఆయన చూపిన మార్గం నేటి తరానికి కూడా ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.దళితులు, బహుజనులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం బాబూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, గౌరవప్రదమైన జీవనం అందాలని జగ్జీవన్ రామ్ జీవితమంతా పోరాడారని గుర్తుచేశారు.అలాగే, సామాజిక న్యాయం, సంక్షేమ పాలన లక్ష్యంగా ప్రభుత్వాలు ముందుకు




సాగాల్సిన అవసరం ఉందని, బాబూజీ ఆశయాలు దేశ నిర్మాణంలో చిరస్థాయిగా నిలిచాయని పేర్కొన్నారు. యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గాదె వెంకటేశ్వర్లు, కల్లపెల్లి ప్రణయ్ దీప్, జున్ను సాంబయ్య, అందే రవి, ఎస్కే జావిద్, సోల్తి సాయికుమార్ గౌడ్, 22వ వార్డు కౌన్సిలర్ బాణాల ప్రసన్న శ్రీనివాస్, పెద్దపల్లి శ్రీనివాస్, కందకట్ల వీరేశం, కందిక యాకయ్య, పంబి వంశీకృష్ణ, నాగేల్లి సారంగం తదితరులు పాల్గొన్నారు.

# నీలం మధు ముదిరాజ్ సొంత నిధులతో తిమ్మక్క చెరువులో గుర్రపు డెక్క తొలగింపు

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 5 :**



గత కొంతకాలంగా పటాన్ చెరు పట్టణ పరిధిలోని తిమ్మక్క చెరువు గుర్రపు డెక్కతో నిండిపోయి, ఒక చెరు వులా కాకుండా మైదానంలా మారిపోయింది. దీనివల్ల నీటిలోని ఆక్సిజన్ తగ్గి చేపలు చనిపోవడమే కాకుండా, దానిపైన జీవనం సాగిస్తున్న వారికి వలలు వేయడానికి కూడా వీలు లేకుండా పోయింది. తమ జీవనోపాధి దెబ్బతిని, మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయం చాలాసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా స్పందన లేకపోవడంతో, వారు ఈ విషయాన్ని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ కి వివరించారు. తన సొంత నిధులతో గుర్రపుడెక్క తొలగింపు పనులను ప్రారంభించారు. నీలం మధుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్య రెడ్డి, ఎట్టయ్యా, వెంకటేష్, దేవరాజు, రవి, శ్రీశైలం, గణేష్, నరేందర్, యాదగిరి, లింగం, అర్జున, సాయిలు, మత్స్యకారులు, పటాన్ చెరు పట్టణ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బాబు జాగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి

## -గ్రామ సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్



**జనగామ జిల్లాకొడకండ్ల మీడియా టుడే ఏప్రిల్05:**

భారత మాజీ ఉపప్రధాని బాబు జాగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన జయంతి నీ పురస్కరించుకొని మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం లో జాగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసినారు అన్నారు. కార్మికులు , కర్షకుల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమం లో ఉపసర్పంచ్ మహమ్మద్ షన్న, వార్డ్ సభ్యులు స్వప్న వెంకన్న, ఎదుల నవీన్, ప్రేమలత ధర్మేందర్, అండాలు వెంకన్న , ఎఫ్ ఏ జంగిలి సురేష్ తదితర లు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

**స్వాతంత్ర్య సమరయోధుడు ,సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ ఆశయాలు సాధించాలి**

**జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకటరత్నం బాబు.**



**కోదాడ, ఏప్రిల్ 05 (మీడియా టుడే)-:**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం కోదాడలో స్వాతంత్ర్య సమరయోధుడు సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించి మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా భారత దేశ ఉప ప్రధానిగా జగ్జీవన్ రామ్ చేసిన సేవలను స్మరించారు. జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట 34 వ వార్డు కౌన్సిలర్ గంధం బాలేంద్ర పాండు తది తరులు ఉన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

**అనారోగ్యంతో చనిపోయిన కందుకూరి గురవయ్య కుటుంబానికి ఎమ్మార్పీఎస్ శ్రేణులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు**



**చిలుకూరు ఏప్రిల్ 5 మీడియా టుడే-:**

చిలుకూరు మండల కేంద్రంలో జె.జె. ఆర్ నగర్ కాలనీకి చెందిన కందుకూరి గురవయ్య గత ఐదు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినాడు, అతని భార్య రాణి కూడా చనిపోవడంతో వారి ఇద్దరు పిల్లలు వర్షిణి, అంజి ఉన్నారు వాళ్లది నిరుపేద కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు, అనంతరం ఎమ్మార్పీఎస్ ఎం ఎస్పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ మాట్లాడుతూ గురవయ్య కుటుంబ సభ్యులకు మరియు వారిద్దరి పిల్లలకు భవిష్యత్తులో కూడా ఎమ్మార్పీఎస్ అండగా ఉంటదని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లేపంగు సూరిబాబు మాదిగ, ఎమ్మెస్ పి జిల్లా ఉపాధ్యక్షులు సిద్దెల శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రామకృష్ణ మాదిగ, వడ్డేపల్లి వీరబాబు, నూకపంగు వెంకటి, కందుకూరి పెద్ద వెంకటేశ్వర్లు, బాయిల్లా సురేష్, కందుకూరి లచ్చయ్య, కందుకూరి గురునాథం, కందుకూరి చిన్న వెంకటేశ్వర్లు,భారతమ్మ, అంజి శివాజీ మరియు తదితరులు పాల్గొన్నారు...

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమాలు నిర్మించాలి

### మే 12, 13, 14 తేదీల్లో జరిగే రైతు జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి : గాదగోని రవి




**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 05,మీడియా టుడే**


కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక, వినాశనకర విధానాల ఫలితంగా నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగిపోతుండగా, ఉపాధి అవకాశాలు క్షీణిస్తున్నాయని ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ఆరోపించారు. ప్రజలపై మోపబడుతున్న ఆర్థిక భారం, రైతాంగం ఎదుర్కొంటున్న సంక్షోభాలపై విస్తృత ప్రజా ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.అలాగే, మే 12, 13, 14 తేదీలలో వరంగల్ నగరంలో నిర్వహించనున్న రైతు జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ మేరకు అఖిల భారత రైతు సమాఖ్య మరియు జమ్మూరి కిసాన్ సభల ఐక్య వేదిక ఆధ్వర్యంలో రైతు జాతీయ మహాసభల విజయవంతానికి ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశం ఆదివారం రంగసాయిపేటలోని వందన కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. ఈ సమావేశానికి ఆహ్వాన సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి మాలోతు సాగర్ అధ్యక్షత వహించారు.సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గాదగోని రవి మాట్లాడుతూ, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థను సామాన్య ప్రజలకు దూరం చేస్తోందని విమర్శించారు. అంతర్జాతీయ రాజకీయ పరిణామాల మధ్య ప్రజల జీవన వ్యయాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, నిత్యావసర వస్తువుల ధరల భారం కారణంగా పేద, మధ్యతరగతి వర్గాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.లక్షల కోట్ల రూపాయల బడ్జెట్లు ప్రవేశపెడుతున్నప్పటికీ, వాటి ప్రయోజనాలు సామాన్య ప్రజలకు అందడం లేదని, ఉపాధి, మౌలిక వసతులు, రైతు సంక్షేమం, కార్మిక హక్కులు వంటి కీలక అంశాల్లో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆయన ఆరోపించారు. ప్రజా ప్రయోజనాల కంటే కార్పొరేట్ శక్తులకు మద్దతుగా పాలన కొనసాగుతోందని విమర్శించారు.అలాగే, గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ పథకం బలహీనపరచబడిందని, రైతులకు పంటలకు సరైన మద్దతు ధర అందక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా సమస్యలను కేంద్రంగా చేసుకుని పోరాటాలను మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ, మే 12, 13, 14 తేదీల్లో వరంగల్‌లో జరిగే రైతు జాతీయ మహాసభలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి రైతు ఉద్యమ ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. మహాసభల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, రైతాంగ భవిష్యత్ ఉద్యమాలకు ఇది బలమైన వేదిక కావాలని కోరారు.ఈ సమావేశంలో ఆహ్వాన సంఘం కార్యదర్శి కుసుంబా బాబురావు, సహాయ కార్యదర్శులు గోనె కుమారస్వామి, ముక్కెర రామస్వామి, ఉపాధ్యక్షులు మంద రవి, నర్ర ప్రతాప్, సుంచు జగదీశ్వర్, కనకం సంధ్య, మహమ్మద్ రాజా సాహెబ్, కొత్తకొండ రాజమౌళి, అలాగే ఆర్గనైజింగ్ సభ్యులు సింగతి మల్లికార్జున్, గాజుల వెంకటయ్య, దామ సాంబయ్య, గణిపాక ఓదెలు, పరిమళ గోవర్ధన్ రాజు, ఐతమ్ నాగేష్, చుక్క ప్రశాంత్, మార్త నాగరాజు, ఎగ్గని మల్లికార్జున్, గూడ సురేష్, సింగారపు దాసు, బుడిమ సురేందర్, రాయినేని ఐలయ్య, సోమిడి రవి, సిరి బొమ్మల భాస్కర్ తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శం

### సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ

**మునగాల ఏప్రిల్ 5 మీడియా టుడే-:**

మునగాల మండల పరిధిలోని నరసింహపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రముఖ స్వతంత్ర సమరయోధులు. సంఘసంస్కర్త సామాజిక ఉద్యమ శిఖరం. దళిత జాతి అభ్యున్నతి కోసం అనుక్షణం పరితపించిన. గొప్ప రాజకీయ రాజనీతిజ్ఞులు. బాబు జగ్జీవన్ రావ్ గారని. వారు అతి చిన్న వయసులోనే. . ఎమ్మెల్యేగా ఎన్నికై అసెంబ్లీలో అడుగు పెట్టారని దేశంలోనే 50 సంవత్సరాలు సుదీర్ఘంగా. పార్లమెంటు సభ్యుడిగా కొనసాగి సరికొత్త. రికార్డు సృష్టించారని. 30 సంవత్సరాలు కేంద్రమంత్రిగా వివిధ శాఖలు నిర్వహించి. చరిత్ర సృష్టించారని. భారతదేశంలోనే మొట్టమొదటి దళిత నాయకుడిగా అత్యంత ప్రాధాన్యత కలిగిన భారతదేశ ఉప ప్రధాని పదవిని అధిరోహించిన. రాజకీయ అపర చాణక్యులని.ప్రధాని పీఠాన్ని అధిరోహించాల్సిన సమయంలో కొన్ని అనివార్య కారణాల వల్ల. తృటిలో. ఆ పదవిని. అధిరోహించక పోయిన. ఆ పదవికి పూర్తి స్థాయి అర్హులని. నేటి తరం రాజకీయ నాయకులు. ముఖ్యంగా యువత బాబు జగ్జీవన్ రావు గారిని. ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను కొనసాగించాలని. ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తూ. వారి జీవితాన్నే స్ఫూర్తిదాయకంగా తీసుకోని.



ముందుకు వెళ్లాలని. అదే మనం వారికిచ్చే గౌరవం ఘన నివాళులు అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్ వార్డ్ సభ్యులు వీరబోయిన నరేష్ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు. దళిత నాయకులు. యువత రేవూరి బాబు. కిన్నెర శ్రీను మీసాల రామ్మూర్తి. కిన్నెర హరీష్. వెంకీ. మనోజ్ గ్రామ పెద్దలు వీరబోయిన వెంకన్న..వీరబోయిన వినోద్. చెర్వుపల్లి లింగయ్య .కేశబోయిన నాగరాజు.అల్లి చిన్న వెంకయ్య . చిన్న వెంకటేశ్వర్లు .చుక్కయ్య షేక్ మన్సూర్ అలీ. బొమ్మ వీరబాబు .నాగయ్య. గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పెనుయేలు చర్చిలో ఘనంగా ఈస్టర్ పండుగ



**మునగాల ఏప్రిల్ 5 మీడియా టుడే-:**

మునగాల మండలంలోని అన్ని గ్రామాలలో ఈస్టర్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పెనుయేలు చర్చిలో ఆర్చ్ బిషప్ డాక్టర్ జె.సుదర్శనం ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు పునరుద్ధానం గురించి క్లుప్తంగా వివరించారు. చిన్నారులు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. లోక రక్షకుడు యేసుక్రీస్తు శిలువలో మరణించి మూడవ రోజున తిరిగి లేచిన దినాన్ని పురస్కరించుకొని ఆదివారం యేసు పునరుత్థాన దినాన్ని క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాలలోని చర్చీలలో ఉదయం 4 గంటలకే కొవ్వొత్తులు వెలిగించి ఇండ్ల వద్ద నుండి “మనయేసు లేచెను, మనకెంతో ఆనందం” అంటూ కీర్తనలు పాడుచూ చర్చిల్లోకి వెళ్లి స్తుతించారు. అంతేగాక యేసు శిలువపై మరణం ఎంతో పవిత్రమైందని అన్నారు. శిలువ మరణం ఫలితంగా పాపాలు క్షమించబడ్డాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బిషప్ జె జె సామ్యూల్ సన్, సంఘపెద్దలు కె.రాజు, కరుణమ్మ, కరుణాకర్, సువార్తరాజు, కె. ఉపేందర్, నిరీక్షన్, సంతోషమ్మ, తబిత, రాహెలమ్మ, తిరపమ్మ, ఎల్. రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

### -పాస్టర్ యేసయ్య

కోదాడ, ఏప్రిల్ 05 (మీడియా టుడే)-:

ఏసుప్రభు వారు మరణించి మూడో దినమున తిరిగి లేచిన దినమును ఈస్టర్ పండగ క్రైస్తవులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని పునరుద్ధానం క్రైస్తవుల గొప్ప విశ్వాసం యేసు ప్రభువు తిరిగి లేవడం ద్వారా క్రైస్తవుల నిరీక్షణ అని ఆయన అన్నారు. ఈ పండక్కు క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని ఎంతో భక్తిశ్రద్ధలతో గీతాలాపన చేస్తూ దేవుని స్తుతించారు చిన్న పిల్లల నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి పెద్దలు చెప్పిన శుభాకాంక్షలు స్త్రీల ప్రార్థనలు ఈ పండుగకు ఆకర్షణగా నిలిచాయి ప్రత్యేకంగా ప్రతిరోజు ఏకజామన ప్రార్థించే ప్రార్థన పరులైన వారికి ప్రత్యేక బహుమానాలు అందించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపాలిటీ మాజీ క్రిస్టియన్ కోఆప్షన్ సభ్యురాలు జానకి యేసయ్య నడిగూడెం మాజీ ఎంపీపీ యాతాకుల



జ్యోతి మధుబాబు పిఆర్టియు గౌరవ అధ్యక్షులు బొల్లికొండ కోటయ్య జగ్గు నాయక్ జాన్ మోజెస్ శార మౌనిక జ్యోతి సునిత రాంబాబు రేణుక స్రవంతి త్రైతరులు పాల్గొన్నారు.

# వైశ్యులకు అండగా ఉంటా

### పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం

### కేంద్రమంత్రి బండి సంజయ్




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 05 :**

స్థానిక వైశ్య భవన్ లో శనివారం సాయంత్రం నూతనంగా ఎన్నికైన వైశ్య కార్పోరేటర్లకు ఆత్మీయ సన్మానం కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ వైశ్యులకు అన్ని రకాలుగా తోడుగా ఉంటానని పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని అన్నారు. వైశ్యులంతా కలిసికట్టుగా ఉండి రాబోయే ఎన్నికల్లో మరి కొంతమంది ప్రతినిధులుగా రాణించాలని ఆకాంక్షించారు . మొదటి నుండి వైశ్య సోదరులంతా ధర్మానికి కట్టుబడి ఉండి ప్రతి ఎన్నికల్లో సహకరిస్తూ ఉన్నారని ఈ సహకారం ఎల్లప్పుడూ ఉండాలని , అలాగే అన్ని విషయాల్లో వైశ్య సమాజానికి అండగా ఉంటానని , మీ కుటుంబ సభ్యుని వలె ఉండి అన్ని రకాలుగా ఆదుకుంటానని పేర్కొన్నారు. ఒకరికి సహాయం చేయడంలో ఉన్న నిజాయితీ మెచ్చుకోదగిందని వైశ్యులంతా ఒక్కతాటిపై ఉండి అన్ని సంఘాలు బలోపేతం కావడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వైశ్యులంతా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని అందుకు తగిన కార్యాచరణ రూపొందించుకొని సంఘ పెద్దలు అందరిని కలుపుకొని సమాజసేవలో ముందుండి వైశ్య సమాజాన్ని భవిష్యత్తులో ఉన్నతంగా తీర్చిదిద్దుకొని అందరికీ ఆదర్శప్రాయంగా ఉండాలని ఉద్బోధించారు. అలాగే వైశ్య మహిళలు కూడా సమాజ సేవలో ముందుండాలని రాజకీయంగా కూడా అభివృద్ధి చెందాలని సూచించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు అలాగే బంధువులు చనిపోయినప్పుడు వైశుృలకు కర్మ కాండలు చేసుకోవడానికి అవసరమైన భవన నిర్మాణానికి తగిన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. నగర ప్రథమ పౌరుడు కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ వైశ్యులకు అన్ని విధాలుగా కార్పొరేషన్ సిబ్బంది సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు ఎన్నో రోజులుగా పెండింగ్లో ఉన్న పర్మిషన్ ఉత్తర్వులు త్వరగా పూర్తిచేసి పర్మిషన్ ఇచ్చామని గుర్తు చేశారు. నగర డిప్యూటీ మేయర్ యాద గిరీ సునీల్ రావు మాట్లాడుతూ వైశ్య సోదరులు తలుచుకుంటే ఏదీ సాధ్యం కానిది లేదని రాజకీయంలో ప్రత్యక్షంగా లేకున్నా పరోక్షంగా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తారని ఈ సందర్భంగా కొనియాడారు. సమాజ సేవలో మరియు దైవ సేవలో వైశ్యులు ముందుంటారని అన్ని రకాలుగా తోడ్పాటు అందిస్తారని తెలిపారు. అనంతరం గెలిచిన కార్పొరేటర్లకు శాలువాలతో సత్కరించారు. వైశ్య సేవా కేంద్రం అధ్యక్షుడు చిదుర సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కార్పొరేటర్లు ,ప్రజాప్రతినిధులు ,వైశ్య సంఘాల నాయకులు ,యువజన సంఘాల నాయకులు ,అధిక సంఖ్యలో మహిళలు ,వైశ్యులు పాల్గొన్నారు.


# మాదిగ ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మానశీ



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 5**

మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొల్లాపూర్ నియోజకవర్గంలోని చిన్నంబావి మండలం, పెద్దమారూర్ గ్రామానికి చెందిన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కేతాపాగ జయమ్మకు శాలువాతో సత్కారం చేయగా, ఇతర ప్రజాప్రతినిధులను కూడా గౌరవంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ మాట్లాడుతూ మాదిగల ఐక్యతతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని, గ్రామ స్థాయి నాయకులు ప్రజలకు సేవ చేయడంలో ముందుండాలని సూచించారు. ప్రజాప్రతినిధుల సేవలను కొనియాడుతూ వారి కృషి సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు, మేధావులు పాల్గొని మాదిగల ఐక్యతను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

# తిమ్మాపూర్ గ్రామంలో నూతన గృహప్రవేశంలో పాల్గొన్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 05 :**

దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది రామవరం చంద్రశేఖర్ రెడ్డి మరియు మాజీ ఎంపీటీసీ మాధవి నూతన గృహప్రవేశ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ హాజరై వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# వేములవాడలో భీమేశ్వర స్వామిని దర్శించుకున్న టీజీఎన్పీడీసియల్ సీఎండీ వరుణ్ రెడ్డి

### ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందిన సీఎండీ




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , ఏప్రిల్ 05**
వేములవాడ పుణ్యక్షేత్రం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని టీజీఎన్పీడీసియల్ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ కర్ణాటి వరుణ్ రెడ్డి ఆదివారం భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న సీఎండీకి అర్చకులు సాంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో వేద పండితులు వేదోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందజేయగా, సీఎండీ వినయంతో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ సహాయక కార్యనిర్వహణ అధికారి (ఏఈఓ) జి. శ్రవణ్ కుమార్ స్వామివారి శేషవస్త్రాన్ని కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు, వేద పండితులు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. ఈ పుణ్యక్షేత్ర దర్శనం ద్వారా ప ప్రజల సంక్షేమం, శ్రేయస్సు కోసం వేడుకున్నట్లు సీఎండీ తెలిపారు.

# సైదాపూర్‌లో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### -జయంతి వేడుకల్లో పాల్గొన్న హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్







**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 05 :** దేశంలో సామాజిక న్యాయం అందరికి అందేలా కొట్లాడిన వ్యక్తి బాబు జగ్ జీవన్ రామ్ అని,దేశ రక్షణ,కార్మిక వ్యవసాయ రంగంలో,తొలి ఉప ప్రధానిగా విశిష్ట సేవలు అందించారని హుజూ రాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం నాడు జగ్ జీవన్ రామ్ జయంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డు వద్ద గల ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మన స్వయంపాలనలో దేశ ప్రగతిలో పాలుపంచుకున్నారనీ, వారి ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ ప్రభుత్వం వారి బాటలో నడుస్తూ రాష్ట్ర ప్రగతిని కాంక్షిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ లో చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ మాదిగ




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 05 :**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ గ్రామంలో నేడు తిమ్మాపూర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్(టెఫ్) అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రం గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టెఫ్ సభ్యులు ప్రాణులకు జీవమైన నీటిని అందించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు టెఫ్ సభ్యులకు మరియు వారి కుటుంబ సభ్యులకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు మరియు ప్రయాణికులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో వారు ఇలాంటి మంచి కార్యక్రమాలు ఎన్నో చేయాలని వాటికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయ్ గౌడ్ మాజీ సర్పంచ్ బాల్ నర్సాగౌడ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ప్రభాకర్, రవి, తిరుపతి, జహీర్, సత్తిరెడ్డి, కనకయ్య , శ్రీనివాస్ రెడ్డి , కనకరాజు, రంగారెడ్డి, రమేష్, రాజ్ కుమార్, మరియు టెఫ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ టెఫ్ అధ్యక్షులుధన్యవాదాలు తెలియజేశారు.

# డంపింగ్ యార్డ్ వల్ల పర్యావరణానికి హాని

### దీనిపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి - ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , ఏప్రిల్ 05 :**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరసన దీక్ష ఆదివారం 14వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొని తమ మద్దతు తెలిపారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దీక్షా శిబిరానికి చేరుకుని నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గపు ఆలోచనతో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ డంపింగ్ యార్డ్ వల్ల లక్షలాది మంది ప్రజల జీవితం నాశనం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఒకే వేదికపై కూర్చుంటే ప్రభుత్వానికి ఇక్కడి ప్రజల సమస్యలు స్పష్టంగా తెలుస్తాయని అన్నారు. డంపింగ్ యార్డ్‌ను ఈ ప్రాంతం నుంచి ఎత్తివేయాలనే డిమాండ్‌తో ఈ నెల 7, 8 తేదీల్లో తానే దీక్షలో కూర్చుంటానని ప్రకటించారు. ఇందుకోసం మండలంలోని అన్ని గ్రామాలకు వెళ్లి పార్టీలకు అతీతంగా అందరినీ ఆహ్వానిస్తానని తెలిపారు. డంపింగ్ యార్డ్ కరోనా కంటే భయంకరమైందని పేర్కొన్న ఆయన, ఈ నెల 9న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని జేఏసీ నాయకులను కోరారు. ఆ సమావేశానికి బీజేపీ కాంగ్రెస్ సిపిఐ సిపిఎం పార్టీ నాయకులతో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు మరియు మాజీ శాసనసభ్యులు మల్కాజ్‌గిరి ఎం పి కూడా పాల్గొనాలని కోరారు. ప్రభుత్వం ప్రజల జీవితాలతో చెలగాటమాడుతోందని విమర్శించారు. డంపింగ్ యార్డ్ వల్ల భూగర్భ జలాలు కలుషితమవుతాయని, కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లాల చెత్తను ఇక్కడికి తరలించడం సరైంది కాదన్నారు. డంపింగ్ యార్డ్‌ను పూర్తిస్థాయిలో ఎత్తివేసే వరకు ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తానని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైతే మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిత్రునికి చేయూత

**గజ్వేల్ ఏప్రిల్ 5:(మీడియా టుడే)**
సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఎస్ఎస్సి 2006 బ్యాచ్ మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల్య మిత్రుడు మత్ పల్లి గ్రామానికి చెందిన స్వామి కొన్ని సంవత్సరాలుగా ఆరోగ్యంతో బాధపడుతు మంచానికి పరిమితం కావడంతో తోటి మిత్రులు ఈ విషయాన్ని తెలుసుకొని ఆదివారం రోజు 25000 నగదు నిత్యవసర సరుకులు అందజేశారు. ఫౌండేషన్ అధ్యక్షుడు రీప్పల స్వామి మాట్లాడుతూ చిన్ననాటి మిత్రులు ఈ విషయం తెలుసుకొని ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించినందుకు వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు గతంలో మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు ఇంక మరెన్నో మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తామని తెలిపారు. మిత్రులు స్వామీకి మనోధైర్యాశీ కోల్పోవద్దని ధైర్యం చెప్పారు. మిత్రుడు తొందరగా కోలుకోవాలని భగవంతుని కోరారు. స్వామి మాట్లాడుతూ ఆరోగ్యం బాగాలేక మంచానికే పరిమితమై ఉండి నా యొక్క చిన్ననాటి మిత్రుల సహకారం కోరగానే నాకు వెంటనే ఆర్థిక




సహాయం చేసిన నా చిన్ననాటి మిత్రులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,రీప్పల స్వామి చినరాజు గారి కిషన్, బుపాలు, నాగరాజు, ప్కర్,రాజు,కోలా వెంకటేష్,ఎండీ. హమీద్ ప్రభాకర్ బోనాల స్వామి మహేందర్ మహిపాల్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి పట్టణ అభివృద్ధికి కృషి

### మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు





**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 05**
కల్వకుర్తి మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ అన్నారు. ఆదివారం కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డిసహకారంతో మంజూరైనా సీసీ రోడ్ పనులను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు ,మాజీ ఎంపీటీసీ రాం పర్వతాలు, నాయకులు చెన్నకేశవులు, నరేందర్, కుమార్,కనక సత్యనారాయణ శ్రీనివాస్ రెడ్డి,చంద్ర శేఖర్,మురళి,విక్కీ,ఖాదర్, మల్లేష్,శ్రీకాంత్,అజయ్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు

**క్యాంప్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు**
ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ శానవాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుస్తకాల రాహుల్,కౌన్సిలర్ లు చిత్తరి శ్రీనివాసులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కనక రాం పర్వతాలు,బంగార్,సంతు యాదవ్,శివ, సోఫి ,జంగయ్య, అఖిల్,పడకంటి వెంకటేష్,దున్న సురేష్,నవీన్, శివ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ మీడియా టుడే,ఏప్రిల్ 5, 2026:**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, శ్రీనివాస్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, వివిధ కుల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ ఉప ప్రధానిగా, వివిధ పదవులలో పని చేసి డా. బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించారని, అంటరానితనాన్ని రూపుమాపేందుకు ప్రజలను సంఘటిత పరుస్తూ పోరాడారని తెలిపారు. కేంద్ర వ్యవసాయ, కార్మిక, ఆహారం, ఉపాధి పునరావాసం, రవాణా తంతి తపాలా, రైల్వే, రక్షణ శాఖల క్యాబినెట్



మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని తెలిపారు. 100 సంవత్సరాల తరువాత పరిస్థితులను ముందే గ్రహించి రచించిన పుస్తకాలతో ప్రజలలో చైతన్యం తీసుకువచ్చారని, వర్ణ వ్యవస్థను నిర్మూలించేందుకు కృషి చేశారని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక సమానత్వం కోసం అహర్నిశలు శ్రమించారని, రాజ్యాంగంలో పొందుపరిచిన సామాజిక సమానత్వం ఫలాలను నేడు మనం అనుభవిస్తున్నామని తెలిపారు. మహనీయులు ఆచరించిన సన్మార్గాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని, భావితరాలకు మహానుభావుల జీవిత చరిత్రలు తెలిసేలా ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న జిల్లా న్యాయమూర్తులు



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ మీడియా టుడే , ఏప్రిల్ 05**

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా సిద్దిపేట జిల్లా న్యాయమూర్తులు దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సాయి రమాదేవి,అదనపు జిల్లా న్యాయమూర్తి జయ ప్రసాద్ల కు ఆలయ పూజారి, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రభాకర్ , ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు




**కోదాడ, ఏప్రిల్ 05 (మీడియా టుడే)–:**

బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా ద్వారకుంట గ్రామపం చాయతీ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ పాలకి సురేష్ పాల్గొని జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసమానతలు వర్ణ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘసంస్కర్తని కొనియాడారు .స్వాతంత్ర్యం ఉద్యమంలో పాల్గొని స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కేంద్ర మంత్రిగా 30 ఏళ్లపాటు సేవలందించి 1971 యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా భారత విజయంలో కీలక పాత్ర పోషించారు కీలక పాత్ర పోషించిన దళిత నాయకుడిగా చరిత్రలో నిలిచారు అని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో వార్డ్ మెంబర్ వనపర్తి పిచ్చయ్య, శీలం నాగమణి కోటేశ్వరరావు, పాలడుగు జాన్, ఓగ్గు నాగేంద్రబాబు, సుంకరి మల్లేశ్వరరావు, సిలం బజార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆవోపా ఆధ్వర్యంలో కార్పొరేటర్లకు సన్మానం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే, ఏప్రిల్ 05 :**

కరీంనగర్ పట్టణంలో స్థానిక కృష్ణ నగర్ లోని ఆవోపా భవనం లో ఆదివారం కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమురవెల్లి వెంకటేశం ఆధ్వర్యంలో కరీంనగర్ నగరపాలక సంస్థ ఆర్యవైశ్య కార్పోరేటర్లు వంగల పవన్ , కొలిపాక రమ్యశ్రీ – శ్రీనివాస్ , కరీంనగర్ బార్ అసోసియేషన్ ఎన్నికలలో గెలుపొందిన బండ శివకుమార్, నీరుమళ్ళ సంధ్యారాణి లకు శాలువాతో సత్కరించి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ అన్ని రంగాల్లో వైశ్యులు ముందుకు సాగాలని, అందరు ఐక్య మత్యంగా ఒక్కరికి ఒక్కరు సహాయ సహకారాలు అందించుకోవాలని అప్పుడే బలమైన శక్తి గా ఎదుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అవోపా ముఖ్య సలహాదారులు గంజి స్వరాజ్ బాబు , రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ నారాయణ , జిల్లా అవోపా ప్రధాన కార్యదర్శి అయిత ఈశ్వర ప్రసాద్, కోశాధికారి కట్కూరి సుధాకర్, ఉపాధ్యక్షులు కొత్త ప్రకాశ్ , పబ్బ అరుణ, కొండూరు శ్రీనివాస్ , తొడుపునూరి దశరథం, కార్యవర్గ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు .

# రాత్రి 11లోపు దుకాణాలు ఉంచాలి

## -నిబంధనలు అతిక్రమిస్తే కేసులు - డీఎస్పీ ప్రసన్న కుమార్

**మెదక్ :** మెదక్ డివిజన్ పరిధిలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా రాత్రి 11 గంటలలోపు అన్ని దుకాణాలు, వ్యాపార సంస్థలు మరియు ఇతర ఎస్టాబ్లిష్మెంట్లు తప్పనిసరిగా ఉండాలని మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ స్పష్టం చేశారు. భద్రతాపరమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాత్రి 11 గంటల తర్వాత పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారని, ఆ సమయంలో తెరిచి ఉన్న దుకాణాలు లేదా సంస్థలు గుర్తిస్తే సంబంధిత యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదుచేయబడతాయని పేర్కొన్నారు. ప్రజలు, వ్యాపారులు అందరూ కలిసి ఈ నియమాలను కచ్చితంగా పాటించాలని, మెదక్ పట్టణంలో శాంతిభద్రతలను కాపాడాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# సామాజిక న్యాయానికి ప్రతీక బాబు జగ్జీవన్ రామ్

## 119వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా నాయకులు



మీడియా టుడే ఖమ్మం ఆర్సీ

ఖమ్మం : భారతదేశంలో సామాజిక సమానత్వం, న్యాయం కోసం నిరంతరం పోరాడిన మహానేత, మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ భారత రాజకీయాల్లో అట్టడుగు వర్గాల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన మహనీయుడని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం, అవకాశాల సమాన పంపిణీ కోసం చేసిన కృషి తరతరాలకు ఆదర్శమని తెలిపారు. జగజీవన్ రావ్ చూపిన మార్గం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టీఎన్జీవోస్ కేంద్ర సంఘ కార్యదర్శి జయపాల్,అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్, శ్రీధర్ సింగ్, జాయింట్ సెక్రెటరీ తాళ్లూరి శ్రీకాంత్, హరికృష్ణ కోణార్, బుస చంద్రశేఖర్, పబ్లిసిటీ సెక్రటరీ ఎర్రమళ్ళ శ్రీనివాసరావు, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, మున్సిపల్ ఫోరం అధ్యక్షులు సుధాకర్, టీఎన్జీవోస్ నాయకులు వీరన్న, శంకర్, ఈసీ మెంబర్ ఎన్.విజయ తదితరులు పాల్గొన్నారు.


# ఆదర్శ సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్

## అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన గొప్ప యోధుడు

**భారత మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సంబరాలు**

**మీడియా టుడే మధిర;**

ఆదర్శ నేత గొప్ప సంఘసంస్కర్త అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన గొప్ప నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని పలువురు నాయకులు అభివర్ణించారు. భారత మాజీ ఉప ప్రధాని భారత జాతి ముద్దుబిడ్డ బాబు జగ్జీవన్ రామ్ 119 జయంతిని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఎర్రుపాలెం మండలం పెగళ్ళపాడు, పెద్ద గోపవరం పలు గ్రామాలలో నవ శకం, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఆదివారం ఆయన విగ్రహాలకు పూలమాలవేసి ఘనమైన నివాళు లర్పించారు. స్వతంత్ర భారతదేశంలో భారతజాతి గర్వించేలా భారత రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారని, అంటరానితనానీ కి వ్యతిరేకం అనేక పోరాటాలు నిర్వహించి జాతి అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయుడని వక్తలు పేర్కొన్నారు. నాటిభారత ప్రభుత్వంలో కార్మిక, వ్యవసాయ,రక్షణ మంత్రిగా అనేక ఇతర శాఖలతో మూడు దశాబ్దాలు పైగా కీలక మంత్రి పదవులను, 50 సంవత్సరాల పాటు ఏకధాటిగా పార్లమెంటు సభ్యునిగా కొనసాగి రికార్డు సృష్టించిన గొప్ప యోధుడని సంబోధించారు. కార్యక్రమంలో



ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,జిల్లా నాయకులు కె.వి.ఆర్ హాస్పటల్ ప్రముఖ వైద్యులు కోటా రాంబాబు, నవశకం స్థాపకులు మేకల రమేష్, బొబ్బిళ్ళ పాటి బాబురావు, మైనారిటీ సెల్ అధ్యక్షులు జానీ పాషా, చొప్పకట్ల పాలెం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,మండల నాయకులు మోహన్ రావు, సగ్గుర్తి శ్యామ్,మోహన్ రావు, మొగులూరు మోహన్ , సగ్గుర్తి వెంకటేష్,మారబత్తుల ముత్యాలరావు, బాబురావు, డేవిడ్ ,రూబీన్,పుల్లయ్య గ్రామపెద్దలు,ఆయా మండల సర్పంచ్లు, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు

# భారతీయ సంస్కృతి, దేశ భక్తి, జాతీయతాంశాలపై రచయితలు, కవులు మరిన్ని పుస్తకాలు రాయాలి

## -డా. సబ్బని లక్ష్మీనారాయణ- " చార్ధామ్ యాత్ర చరిత్ర గ్రంథం " ఆవిష్కరణ సభ లో

## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పిలుపు



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 05 :**

ఇప్పుడు మనకు కావాల్సింది దేశభక్తి, మన దేశ సంస్కృతి పరిరక్షణ, జాతీయతా, ప్రజా ఐక్యతలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. దేశభక్తి, జాతీయాంశాలపై కవులు, రచయితలు తగినంతగా స్పందించి మరింత రచనలు చేయాలని మంత్రి బండి సంజయ్ పిలుపు నిచ్చారు. ప్రధాని మోదీ సారథ్యంలో దేశం అన్ని రంగాలలో ప్రగతి పథంలో ఉందని అన్నారు. ప్రముఖ కవి డా. సబ్బని లక్ష్మీనారాయణ రాసిన "ఛార్ ధామ్ యాత్ర " అన్న యాత్రా చారిత్రక కథనాల గ్రంథాన్ని మంత్రి తమ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆదివారం కరీంనగర్ లోని తమ స్వగృహంలో ఈ పరిశోధక గ్రంథాన్ని మంత్రి ఆవిష్కరిస్తూ, దేశంలోని వివిధ ప్రాంతాలను, ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో రచయితలు, కవులు పర్యటించి, జాతీయ సంస్కృతి అధ్యయనాలపై చక్కటి రచనలు చేయాలని పిలుపు నిచ్చారు. జాతీయతా, సంస్కృతులు, దేశభక్తి వంటి అంశాలే ప్రధాని మోదీ పరిపాలనకు దారిదీపాలని మంత్రి అభివర్ణించారు. ఉత్తరాఖండ్ లోని హిమాలయాల ఆధ్యాత్మిక క్లిష్టతర యాత్రలైన చార్ ధామ్ యాత్రా చరిత్రను స్వయంగా వెళ్ళి పరిశోధించి గ్రంథంగా అచ్చువేసిన ప్రముఖ రచయిత, పరిశోధకుడు డా.సబ్బని లక్ష్మీనారాయణను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. ఈ గ్రంథావిష్కరణ కార్యక్రమంలో ప్రముఖ ఇంజనీర్, వాస్తు నిపుణులు కోల అన్నారెడ్డి, చరిత్రకారులు సంకేపల్లి నాగేంద్రశర్మ, సామాజిక సేవకులు ఉప్పల రామేశం, కవి వెలుమల జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలను సాధిద్దాం

## మంత్రి జూపల్లి కృష్ణారావు

**మీడియా టుడే న్యూస్ కొల్లాపూర్, ఏప్రిల్ 5:**



నవ భారత నిర్మాత, సామాజిక న్యాయ పోరాట యోధుడు బాబు జగజ్జీవన్ రామ్ ఆశయ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. జగజ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం కొల్లాపూర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని, బాబూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. బిఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జగజ్జీవన్ రామ్ కేవలం ఒక వర్గానికో, కులానికో పరిమితమైన నేత కాదని, దేశం గర్వించదగ్గ గొప్ప రాజనీతిజ్ఞుడని కొనియాడారు. బి "సమానత్వం లేని స్వేచ్ఛ అర్థరహితం" అని నమ్మిన బాబూజీ, అంటరానితనం మరియు కుల వివక్షపై అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు. అణగారిన వర్గాలకు ఆత్మగౌరవాన్ని అందించడంలో ఆయన పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. దేశాభివృద్ధిలో బాబూజీ పోషించిన కీలక పాత్రను మంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా దేశంలో 'హరిత విప్లవం' విజయవంతం కావడానికి, ఆహార ధాన్యాల కొరత తీర్చి దేశం స్వయం సమృద్ధి సాధించడానికి ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. అలాగే, 1971 భారత్-పాక్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా ఆయన ప్రదర్శించిన వ్యూహచతురతను గుర్తు చేశారు. కార్మికుల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన కనీస వేతనాలు, పీఎఫ్, బోనస్ చట్టాలు నేటికీ కోట్లాది మందికి రక్షణ కవచాలుగా ఉన్నాయని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం ఒక ఎత్తయితే, బిమారుతున్న కాలానికి అనుగుణంగా ప్రైవేట్ రంగంలో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవడం మరో ఎత్తు అని మంత్రి పేర్కొన్నారు. అణగారిన వర్గాల యువత ఉన్నత చదువులు చదవడమే కాకుండా, కార్పొరేట్ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. బిబాబూజీ క్రమశిక్షణ, దేశభక్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని, స్వేచ్ఛా సమానత్వాలు వెల్లివిరిసే సమసమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం అందించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు.

## ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టిన మహోన్నతమైన వ్యక్తి జగ్జీవన్ రామ్

### సర్పంచ్ మందుల నాగయ్య



**కోదాడ, ఏప్రిల్ 05 (మీడియా టుడే)–:**
ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టిన మహోన్నతమైన వ్యక్తి జగ్జీవన్ రామ్ అని సర్పంచ్ మందుల నాగయ్య అన్నారు. మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సోమపంగు గాంధీ అధ్యక్షతన బాబు జగజ్జీవన్ రావు 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ మందులు నాగయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్ రెడ్డి, ఉప సర్పంచ్ ఇర్లా జయసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇర్ల నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్ అండ్ ఎమ్మార్పీఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు సురవరపు వంశీని ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దేశ ఉప ప్రధానిగా భారతదేశానికి ఎంతో సేవ చేశాడని ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టాడని ఆ మహోన్నతమైన నాయకుడిని స్మరించుకోవడం నేటి రాజకీయాలలో అటువంటి నాయకులను పోలి నడుచుకోవడం మన అదృష్టంగా భావించాలని వరప్రసాద్ రెడ్డి తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో విగ్రహ దాత పులి తిరుపతి బాబు, సోమపంగు శ్రీను, సీఎం శీను, ఇస్సాకు, పున్నయ్య, గామయ్య, బిక్షం, కరుణాకర్, మాదాసి నాగరాజు, కరుణాకార్, బాబు, రామకృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.

## మర్కూక్ లో ఘనంగా సబాబు జగజ్జివన్ రామ్ 119 వ జంయంతి వేడుకలు



**మర్కుక్ ఏప్రిల్ 5: (మీడియా టుడే)**
బాబు జగజ్జివన్ రామ్ 119 వ జంయంతి ని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో అంబెడ్కర్ చౌరస్తా వద్ద నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రత్యేకించి యువతరం విద్యార్థుల్లో స్ఫూర్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.దేశ భవిష్యత్తు కోసం బడుగు బలహీన వర్గాల ప్రజలకు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు మాజీ సర్పంచ్ నర్సింలు,కిషోర్ కుమార్ కిష్టయ్య, వార్డ్ సభ్యులు జితేందర్ రెడ్డి, రవి, రాజు, రమేష్ గుప్త అంజిరెడ్డి,బాబు,సురేష్ ,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ లో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 05 :**



బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పట్టణంలోని మంచిర్యాల చౌరస్తా వద్ద ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . భారత రాజకీయ చరిత్రలో సామాజిక న్యాయం కోసం , ధర్మం కోసం జీవితాంతం అహర్నిశలు పోరాడిన ఆ మహనీయుడి సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. దేశసేవే పరమావధిగా ధర్మాన్ని ఆచరించి చూపించిన బాబూ జగ్జీవన్ రామ్ కేంద్రంలో 29 ఏళ్ల పాటు మంత్రిగా సమర్థవంతంగా పనిచేశారనీ కొనియాడారు. ఆయన చూపిన సంస్కరణ మార్గాలను , అనుసరించిన ఆదర్శాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఆచరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రా , చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ , డిప్యూటీ మేయర్ సునీల్ రావు తోపాటు పలువురు కార్పొరేటర్లు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ పండుగ

**నడిగూడెం, ఏప్రిల్ 5 ( మీడియా టుడే)–:**



ఈస్టర్ పండుగ సందర్భంగా నడిగూడెం ఫస్టేట్ లో భక్తి శ్రద్ధలతో ఆరాధన ను నిర్వహించుకున్నారు ఇట్టి కార్యక్రమములో స్థానిక గురువులు డాక్టర్ బి డి పి రవీందర్ అయ్యగారు యేసు క్రీస్తు పునర్దనం గురించి ఈ సందర్భంగా వివరించారు ఈ కార్యక్రమములో ఫాస్టేట్ సెక్రటరీ థామస్ గారి దాస్ ,లక్కీ, లక్ష్మణ్, ఆనంద సిద్ధార్థ వెంకట రత్నం మరియు సంగస్తులు పాల్గొన్నారు

# గ్యాన్ స్కూల్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**జగిత్యాల మీడియా టుడే– ఏప్రిల్ 5**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని గ్యాన్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ విద్యా ప్రయాణంలో ఒక ముఖ్యమైన దశను పూర్తి చేసిన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ హరి చరణ్ రావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని సూచించారు. స్కూల్ నిర్వహణ విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, వారి భవిష్యత్తు విజయాలకు శుభాకాంక్షలు తెలిపారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ రావు మాట్లాడుతూ విద్య అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, సామాజిక బాధ్యతలకు దారి తీసే శక్తిగా నిలవాలని అన్నారు. విద్యార్థులు నైతిక విలువలను అలవరచుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు గ్రాడ్యుయేషన్ గౌన్లు ధరించి స్టేజ్‌పై తమ సర్టిఫికెట్లను స్వీకరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తల్లిదండ్రులు తమ పిల్లల విజయాన్ని చూసి ఆనందం వ్యక్తం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు, పాటలు ప్రేక్షకులను అలరించాయి. చివరగా, పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు హరి చరణ్ రావు, మౌనిక రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణంలో వంతెన నిర్మాణం కారణంగా ట్రాఫిక్ మళ్లింపు

నిజామాబాద్ హైవేలో హ్యాంగౌట్ హోటల్ సమీపంలోని మంచినీళ్ల బావి వద్ద వంతెన నిర్మాణ పనులు తేదీ 06/04/2026 నుండి ప్రారంభం కానున్నందున, ట్రాఫిక్ సజావుగా కొనసాగేందుకు మరియు ప్రజల భద్రత దృష్ట్యా క్రింది మార్గాలలో ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేయబడుతున్నాయి. ప్రజలందరూ క్రింద పేర్కొన్న మార్గాలను తప్పనిసరిగా అనుసరించగలరు బస్సులు , భారీ వాహనాలు నిజామాబాదు జగిత్యాల బీట్ బజార్ చౌరస్తా ఎల్ఎల్ గార్డెన్ అంతర్గాం జగిత్యాల–నిజామాబాద్ బైపాస్ జగిత్యాల–నిజామాబాద్ హైవేమూడు చక్రాలనాలుగు చక్రాల వాహనాలు (జగిత్యాల నుండి నిజామాబాద్జగిత్యాల బీట్ బజార్ చౌరస్తా ? ఎల్ఎల్ గార్డెన్ ఇస్లాంపురా రోడ్ రాజేశుని గుట్ట రోడ్ రాజేశుని గుట్ట ఖమాన్ జగిత్యాల–నిజామాబాద్ హైవే. కరీంనగర్ నుండి నిజామాబాద్ వెళ్లే వాహనాలు కరీంనగర్ హైవే ధరోర్ కాలువ జగిత్యాల–నిజామాబాద్ బైపాస్ రోడ్ అంతర్గాం చెల్గల్ గ్రామాల ద్వారా జగిత్యాల నిజామాబాద్ హైవే మంచిర్యాల్, లక్షెట్టిపేట్ ఢ ధర్మపురి నుండి నిజామాబాద్:జగిత్యాల రాజీవ్ చౌరస్తా జగిత్యాల బైపాస్ రోడ్ చిన్న కాలువ చౌరస్తా కరీంనగర్ రోడ్ ధరోర్ కాలువ జగిత్యాల–నిజామాబాద్ బైపాస్ రోడ్ అంతర్గాం చెల్గల్ గ్రామాల ద్వారా జగిత్యాల–నిజామాబాద్ హైవే పెద్దపల్లి, ధర్మారం గొల్లపల్లి నుండి నిజామాబాద్:జగిత్యాల బైపాస్ రోడ్ చిన్న కాలువ చౌరస్తా కరీంనగర్ రోడ్ ధరోర్ జగిత్యాల–నిజామాబాద్ బైపాస్ రోడ్ (అంతర్గాం ఢ చెల్గల్ గ్రామాల ద్వారా) ? జగిత్యాల––నిజామాబాద్ హైవే నిజామాబాద్, ఆర్మూర్, మెట్‌పల్లి ఢ కొరుట్ల నుండి వచ్చే భారీ వాహనాలుజగిత్యాల–నిజామాబాద్ బైపాస్ రోడ్ (చెల్గల్ తర్గాం ధరోర్ కాలువ కరీంనగర్ హైవే జగిత్యాల – కరీంనగర్, వరంగల్, ఖమ్మం, హైదరాబాద్ వెళ్లేవారు: కరీంనగర్ హైవే ఉపయోగించాలి జగిత్యాల, ధర్మపురి, లక్షెట్టిపేట్, మంచిర్యాల్, పెద్దపల్లి వెళ్లేవారు: జగిత్యాల హైవే ఉపయోగించాలి–బస్సులుమాత్రమే–నిజామా బాద్‌నుండి జగిత్యాల నిజామాబాద్, ఆర్మూర్, మెట్‌పల్లి, కొరుట్ల, రాయకల్ నుండి జగిత్యాల వచ్చే బస్సులు ఈ మార్గాన్ని అనుసరించాలి: జగిత్యాల–నిజామాబాద్ హైవే స్వప్న ధాబా జగిత్యాల––నిజామాబాద్ బైపాస్ రోడ్ అంతర్గాం గ్రామం లింగంపేట ఎల్ఎల్ గార్డెన్ ? బీట్ బజార్ చౌరస్తా జగిత్యాల మూడు చక్రాల నాలుగు చక్రాల వాహనాలు (నిజామాబాద్ నుండి జగిత్యాలనిజామాబాద్, ఆర్మూర్, మెట్‌పల్లి, కొరుట్ల, రాయకల్ నుండి వచ్చే 3 4 వీలర్ వాహనాలు ఈ మార్గాన్ని అనుసరించాలి:జగిత్యాల–నిజామాబాద్ హైవే రాజేశుని గుట్ట ఖమాన్ ? రాజేశుని గుట్ట రోడ్ ? ఇస్లాంపురా రోడ్ ఎల్ఎల్ గార్డెన్ ? బీట్ బజార్ చౌరస్తా ? జగిత్యాలగమనిక: జగిత్యాల పట్టణంలో పని ఉన్న 3 వీలర్ శీతీ 4 వీలర్ వాహనాలు మాత్రమే పై (Route No. 8) మార్గాన్ని ఉపయోగించాలి. పట్టణంలో పని లేని వాహనాలు జగిత్యాల––నిజామాబాద్ బైపాస్ రోడ్ ద్వారా ప్రయాణించాలి. ప్రజలకు సూచనలు– వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించి సూచించిన మార్గాలను తప్పనిసరిగా అనుసరించాలి జాగ్రత్తగా వాహనం నడపండి మరియు ట్రాఫిక్ నియమాలు పాటించండిఇబ్బందులు లేకుండా ముందుగానే ప్రయాణాన్ని ప్రణాళిక చేసుకోండఈ ట్రాఫిక్ మళ్లింపు ప్రజల భద్రత కోసం మరియు వంతెన నిర్మాణ పనులు సజావుగా పూర్తి చేయడానికి అమలు చేయబడింది.

# నూతన రేషన్ షాప్ ప్రారంభం

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర సర్కిల్ ఏప్రిల్ 05**
దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని అహ్మద్గూడ డబుల్ బెడ్ రూం కాలనీలోని ఆర్జీకే కాలనీకి చెందిన నూతనంగా నియమింపబడిన రేషన్ నెం. 26, రేషన్ డీలర్ గుజ్జుక నర్మద పరశురాం రేషన్ షాప్ ను మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రెటరీ ముప్పా రామారావు, కీసర గుట్ట ఆలయ చైర్మన్, రేషన్ డీలర్ల కీసర మండల అధ్యక్షుడు తటాకం వెంకటేష్ శర్మ, ముఖ్య అతిథులుగా హాజరై నూతన రేషన్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొన్ని ఏండ్లుగా రేషన్ షాప్ దగ్గరలో లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురయ్యారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సన్న బియ్యం పంపిణీ కొనసాగుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ గౌడ్, మాజీ సర్పంచ్ గండి యాదగిరి గౌడ్, మాజీ కౌన్సిలర్ లు కొత్త భాస్కర్ గౌడ్, నాను నాయక్, దిలీప్ కుమార్,



సీఐటీయూ నాయకులు బంగారు నర్సింగరావు,డబుల్ బెడ్ రూమ్ కాలనీ నాయకులు విజయ్, రేషన్ డీలర్ చంద్రకళ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతిలోకి భారీగా చేరికలు

- కవితక్క నాయకత్వాన్ని బలపరుస్తాం
- రాష్ట్ర భవిష్యత్తు కవితక్క చేతిలోనే సురక్షితంగా ఉంటుంది
- గుంజపడుగు హరిప్రసాద్ - జిల్లా అధ్యక్షులు తెలంగాణ జాగృతి, కరీంనగర్



**ఉమ్మడి కరీంనగర్**
జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క నాయకత్వంలో ఈ నెల 25వ తేదీన నూతన రాజకీయ పార్టీ ఆవిర్భవిస్తున్న సందర్భంగా కరీంనగర్ జిల్లాలో జాగృతిలోకి విస్తృతంగా చేరికలు జరుగుతున్నాయని కరీంనగర్ జిల్లా జాగృతి అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఆదివారం జాగృతిలో చేరిన వారందరికీ ఆయన జాగృతి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ముఖ్యంగా యువతకు మహిళలకు కవితక్క నాయకత్వం పట్ల పూర్తి నమ్మకంతో వీరంతా జాగృతిలో చేరుతున్నారని జాగృతిలో చేరిన వారందరికీ సముచిత గౌరవం ఉంటుందని వారు అన్నారు. ఈ రాష్ట్ర భవిష్యత్తు కవితక్క చేతిలోనే సురక్షితంగా ఉంటుందని ఒక తల్లి ఇంటిని ఏలా కాపాడుకుంటుందో కవితక్క కూడ ఈ రాష్ట్రాన్ని అదేవిధంగా కాపాడుకుంటుందని. గతంలో పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఇప్పుడు రెండున్నర సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తారు తయారుచేసి ఎక్కడ భూములు కనబడిన కబ్జాలు చేసి పేద ప్రజలను బజారున పడేస్తున్నారని వారన్నారు. కబ్జాకోరుల గుండెల్లో వణుకు పుట్టేలా కవితక్క వెలుగుమట్ల చేసిన పోరాటం ద్వారా ప్రజలలో ఒక బలమైన విశ్వాసాన్ని కవితక్క సాధించిందని కవితక్క నాయకత్వంలో ఏర్పడేటువంటి నూతన రాజకీయ పార్టీ ప్రజల మద్దతుతో ఈ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని వారు అన్నారు. ఇప్పటికే కరీంనగర్ జిల్లాలో పెద్ద ఎత్తున జాగృతిలో చేరడం కోసం సంప్రదింపులు చేస్తున్నారని రానున్న రోజుల్లో వారందరినీ జాగృతిలో చేర్చుకుంటాం అని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల తిరుపతి, బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీరాములు రమేష్, ఆదివాసి విభాగం జిల్లా అధ్యక్షులు కుతాడు శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, జంగా అపర్ణ, పుల్లూరి అంజలి తదితరులు పాల్గొన్నారు.

# మారుతున్న ప్రపంచ దృశ్యంలో మోదీ



వర్తమాన ప్రపంచంలో మహా శక్తిమంతమైన నాయకులు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్. ఈ ఇరువురి నిర్ణయాలు అంతర్జాతీయ వ్యవహారాలను ప్రభావితం చేస్తాయి. ఈ కోవకు చెందిన మరో ఇద్దరు నాయకులు: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు. ఈ నాయకుల మాటలు, చర్యలు వారి వారి దేశాల సరిహద్దులకు ఆవల ఎల్లెడలా మంచిగానో చెడుగానో పర్యవసిస్తాయి. ఇటువంటి శక్తిమంతమైన నాయకుల సరసన తానూ ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రగాఢంగా ఆకాంక్షిస్తున్నారు. ప్రపంచ గమనాన్ని నిర్దేశిస్తున్న అపూర్వ రాజనీతిజ్ఞుడు నరేంద్ర మోదీ అని ఆయన పార్టీ ఇప్పటికే ఘంటాపథంగా చెప్పుతోంది. అయితే యథార్థం భిన్నంగా ఉన్నది. భారత ఆర్థిక వ్యవస్థ పరిమాణంలో, అమెరికా, చైనా ఆర్థిక వ్యవస్థలతో పోల్చిచే, చిన్నది. తలసరి ఆదాయం విషయంలో రష్యా, ఇజ్రాయెల్‌లతో పోల్చితే భారతీయుల తలసరి ఆదాయం చాలా చాలా తక్కువ. గణాంకాలను చూడండి (తొలి అంకె స్థూల దేశీయోత్పత్తి పరిమాణంబీ రెండో అంకె తలసరి ఆదాయం. అన్ని అంకెలు అమెరికా డాలర్లలో): అమెరికా: 30.51 ట్రిలియన్‌బీ 89,000బీ చైనా: 19.23 ట్రిలియన్, 13,800బీ రష్యా: 2.54 ట్రిలియన్, 17,500బీ ఇజ్రాయెల్: 0.6 ట్రిలియన్, 54,000బీ ఇండియా: 4.19 ట్రిలియన్, 2,900. భారత్ ఆర్థిక వ్యవస్థ కంటే అమెరికా ఆర్థిక వ్యవస్థ 7 రెట్లు, చైనా ఆర్థిక వ్యవస్థ 4.5 రెట్లు పెద్దవి. భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థే కావచ్చు కానీ మన ప్రస్తుత స్థూల దేశీయోత్పత్తి రెట్టింపు కావడానికి పది సంవత్సరాల సమయం పడుతుంది. అప్పటికి అమెరికా, చైనా ఆర్థిక వ్యవస్థల పరిమాణం మరింతగా పెరుగుతుంది. చెప్పవచ్చినదేమిటంటే స్థూల దేశీయోత్పత్తిలో భారత్, అమెరికాల మధ్య అంతరం, అలాగే భారత్ చైనాల మధ్య అంతరం మరింతగా పెరుగుతుందేగానీ తగ్గే అవకాశం ఎంతమాత్రం లేదు. రష్యా, ఇజ్రాయెల్‌ల స్థూల దేశీయోత్పత్తి పరిమాణాలు చిన్నవేకానీ భారత్ తలసరి ఆదాయంతో పోలిస్తే రష్యా తలసరి ఆదాయం 6 రెట్లు, ఇజ్రాయెల్ తలసరి ఆదాయం 18 రెట్లు అధికంగా ఉన్నది. ఈ గణాంకాలు అన్నీ భారత్ ప్రస్తుత పాలకులకు మినహా ప్రపంచ నాయకులు అందరికీ తెలుసు సుమా! ప్రపంచ దేశాలు భారత్‌ను గౌరవిస్తున్నాయి, సందేహం లేదు. మనకు లభిస్తున్న గౌరవాదరాలకు కారణాలు ఏమిటి? మన ప్రజాస్వామ్యం, సముజ్వల చరిత్ర, పురాతన సంస్కృతి, ప్రపంచ శాంతి పరిరక్షణలో నిర్వహిస్తున్న పాత్ర, భారతీయ మార్కెట్ పరిమాణం, శక్తి సామర్థ్యాలు, అన్నిటికీ మించి అత్యధిక జనాభా ఉన్న సమాజం. అంతేగానీ ఒక అగ్రరాజ్యమనే భావనతో భారత్‌కు ఈ గౌరవాదరాలు లభించడం లేదు. ఇదొక నిష్ఠుర సత్యం. ఏ దేశమైనా ఇతర దేశాలతో సంబంధాల విషయంలో వాణిజ్యానికి అధిక ప్రాధాన్యమిస్తుంది. ప్రాంతీయంగా సుస్థిర శాంతిని కోరుకుంటుంది. 'మీరు మాకు మిత్ర దేశమైతే, పాకిస్థాన్ పట్ల తప్పకుండా విరోధ భావం చూపాలి' అన్న వైఖరితో భారత్ వ్యవహరిస్తున్నప్పటికీ తమ తమ వాణిజ్య ప్రయోజనాలకు అనుగుణంగా మాత్రమే అన్ని దేశాలు భారత్, పాకిస్థాన్‌లతో సంబంధాలు నెరపుతాయి. ఇది మనం విస్మరించకూడని వాస్తవం. వర్తమాన ప్రపంచంలో పెనుమార్పులు అనూహ్య వేగంతో సంభవిస్తున్నాయి. 2023లో జీ–20 కూటమి దేశాల శిఖరాగ్ర సదస్సును భారత్ నిర్వహించింది. ఈ శిఖరాగ్ర సదస్సు ఒక వార్షిక కార్యక్రమం. ప్రతి సభ్య దేశమూ వరుసగా ఈ శిఖరాగ్రాన్ని నిర్వహిస్తుంది. మరుసటి సంవత్సరం ఈ సదస్సుకు ఏ సభ్య దేశం ఆతిథేయిగా ఉండాలో ముందటి సంవత్సరం శిఖరాగ్ర సమావేశంలోనే నిర్ణయిస్తారు. 2024లో జీ–20 శిఖరాగ్ర సదస్సును బ్రెజిల్ నిర్వహించింది. నవంబర్ 2025లో దక్షిణాఫ్రికాలో జీ–20 శిఖరాగ్ర సదస్సు జరగనున్నది. 2026 జీ–20 కూటమి దేశాల శిఖరాగ్ర సదస్సు అమెరికాలో జరగనున్నది. ఇంతకూ జీ–20 శిఖరాగ్ర సదస్సును నిర్వహించడమనేది పెద్ద విషయం కాదు. అయితే మన దేశం మాదిరిగా ఏ సభ్య దేశమూ ఆ సదస్సు నిర్వహణ గురించి ఘనంగా ప్రచారం చేసుకోలేదు. జీ–20 కంటే జీ–8, జీ–7 కూటములు చాలా ముఖ్యమైనవి. ఇప్పుడు కొత్తగా జీ–2 ప్రభవించింది. జిన్‌పింగ్‌తో సమావేశానికి ముందు, తరువాత కూడా చైనా అధినేతకు తనతో సమస్థాయి హోదా సమకూరుస్తూ సమాదరంతో మాట్లాడారు. ట్రంప్ మాటలు డాంబికంగా ఉన్నాయి. జిన్‌పింగ్ మనసులో ఏమున్నదో ఎవరికీ తెలియదు. అంతుచిక్కని స్పందనలు ఆయనవి. బహుళధ్రువ ప్రపంచం గురించి భారత్ ఏమి చెప్పినప్పటికీ ప్రపంచంలో రెండే రెండు అగ్రరాజ్యాలు ఉన్నాయి. రష్యా వాటికి కొంచెం వెనుకగా ఉన్నది. నిన్నటిదాకా 'అమెరికా భద్రతకు పొంచి ఉన్న ముప్పు' ఒక్కసారిగా అంతర్థానమయి పోయింది. అమెరికా, చైనాల మధ్య కొత్త 'స్నేహపూరిత' సంబంధాలతో క్వాడ్ ప్రాధాన్యం కోల్పోనున్నది. వాస్తవాలను మరింత నిశితంగా చూద్దాం: అరుదైన భూ ఖనిజాలు, సోయాబీన్ ఎగుమతులు, దిగుమతుల విషయంలో అమెరికా, చైనాల మధ్య ఒక మినీ వాణిజ్య ఒప్పందం కుదిరింది. టిక్%–%టాక్ వివాదాన్ని కూడా ఆ రెండు దేశాలు పరిష్కరించుకునే అవకాశమున్నదిబీ అమెరికా%–%భారత్ వాణిజ్య ఒప్పందం ఇంకా సంప్రతింపుల దశలోనే ఉన్నది. నెలల తరబడి జరుగుతున్న చర్చలు ఇప్పటికీ ఒక కొలిక్కి రాలేదుబీ అమెరికా, చైనాల మధ్య సుంకాల సమరం జరిగింది (పరస్పరం ప్రతీకార సుంకాలు కూడా విధించుకున్నాయి). అయితే బుసాన్‌లో ట్రంప్, జిన్‌పింగ్‌ల సమావేశమనంతరం సాంకేతికతల బదిలీ, ఎగుమతులపై నియంత్రణలు, ఓడరేవుల చార్జీలతో వివిధ అంశాలపై రెండు దేశాలూ ఒక అంగీకారానికి వచ్చినట్టు కనిపిస్తోంది. పరస్పరం సుంకాలు తగ్గించేందుకు చైనా, అమెరికాలు అంగీకరించాయి. భారత్‌పై విధించిన శిక్షాత్మక సుంకాలను సడలించేందుకు అమెరికా ఇంకా సుముఖంగా లేదుబీ చైనా కంపెనీలపై అమెరికా ఆంక్షలు యథావిధిగా ఉంటాయి. భారతీయ కంపెనీలు రష్యా చమురును కొనుగోలుచేస్తే వాటిపై కూడా ఆంక్షలు కొనసాగుతాయిబీ అమెరికా ప్రస్తుతం చైనా సరుకులకు ఇస్తున్న ప్రథమగణ్య ప్రాధాన్యతను తగ్గిస్తుంది. అలాగే భారత్‌కు 2019లో రద్దు చేసిన జనరలైజ్డ్ సిస్టమ్ ఆఫ్ ప్రిఫరెన్సెస్ (అభివృద్ధి చెందిన దేశాలు తమ ఆర్థిక వ్యవస్థలను పెంచుకోవడానికి అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి చేసుకునే దిగుమతులపై సుంకాలు తగ్గించడం లేదా తొలగించే విధానం)ను పునరుద్ధరించే అవకాశాలు లేవు అనేది స్పష్టం. ట్రంప్‌తో మోదీ చివరిసారి ఫిబ్రవరి 14, 2025న సమావేశమయ్యారు. దరిమిలా మూడు సందర్భాలలో ట్రంప్–మోదీ సమావేశం జరగవలసి ఉన్నది.

తొలుత కెనడాలో జీ–7 శిఖరాగ్ర సదస్సు తరువాత. స్వదేశానికి తిరిగి వెళ్తుతూ 'వాషింగ్టన్‌కు రావాలని మోదీని ట్రంప్ ఆహ్వానించారు. ఈ ఆహ్వానాన్ని మోదీ తిరస్కరించారు. ఇది సరైన నిర్ణయమే. పిదప ఈజిప్ట్‌లో గాజా శాంతి ఒప్పందంపై సంతకాలు చేసే కార్యక్రమం. ఈ సమావేశానికి మోదీ వెళ్లలేదు. ఆ తరువాత గత నెల కౌలాలంపూర్‌లో ఆసియాన్ శిఖరాగ్ర సదస్సు. ఈ సదస్సునుద్దేశించి మోదీ వర్చ్యువల్‌గా ప్రసంగించారు. ఆసియాన్ సదస్సుకు మోదీ స్వయంగా వెళ్లకపోవడం సరికాదని నేను భావిస్తున్నాను. ట్రంప్‌తో ద్వైపాక్షికంగా సమావేశమయ్యేందుకు, అసలు ఆయనతో సంభాషించేందుకు కూడా మోదీ ఆసక్తిచూపడంలేదని, ఉద్దేశపూర్వకంగానే తప్పించుకుంటున్నారని దౌత్యవర్గాలు భావిస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్ వ్యవహారంపై ట్రంప్ తన పాత మాటను మరొకసారి పునరుద్ఘాటించాడు. తీవ్రమవుతున్న సైనిక సంఘర్షణలకు స్వస్తి చెప్పేలా భారత్, పాకిస్తాన్‌లను బలవంతం చేయడానికై 'వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోను' అని ఆ రెండు దేశాలను బెదిరించానని, యుద్ధం నాలుగో రోజున నిలిచి పోయిందని ట్రంప్ వెల్లడించాడు. ఆయన ఇలా ప్రకటించడం ఇది ఎన్నోసారో మీకు గుర్తుందా? ట్రంప్ మాటను బహిరంగంగా గానీ, పార్లమెంటులో గానీ నరేంద్ర మోదీ నిరాకరించనే లేదు. చైనా సైనిక దళాలు భారత భూభాగాలలోకి చొచ్చుకువచ్చి తిష్ఠ వేశాయని, ఇది దురాక్రమణ మినహా మరేమీ కాదని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు ఆయన మొహాన మోదీ చెప్పనే లేదు కదా. ట్రంప్, జిన్‌పింగ్‌ల మధ్య వెల్లివిరిసిన కొత్త స్నేహ సరసత జపాన్, ఆస్ట్రేలియా, తైవాన్‌తో పాటు భారత్‌కూ సమస్యలు సృష్టిస్తోంది. భారత్‌కు ఇప్పుడు దక్షిణాసియాలో ఒక్క మిత్ర దేశమూ లేదు. పశ్చిమాసియా దేశాలు సమష్టిగా కొత్త సర్దుబాట్లు చేసుకుంటున్నాయి. అంతేకాదు, భారత్‌ను పట్టించుకోకుండా ఇజ్రాయెల్‌తో కొత్త స్నేహ వారధులు నిర్మించుకుంటున్నాయి. రాజనీతిలో మన పురాతన ఆచార్యుడు ఇటువంటి క్లిష్ట పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలని చెప్పాడు? చుట్టు ముట్టిన ఇబ్బందులను నమ్రతతో ఆకళింపు చేసుకుని విజ్ఞతాయుతమైన నిర్ణయాలు తీసుకోవాలని కాదూ? నరేంద్ర మోదీగారూ, ప్రస్తుతం మీరు అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై తప్పక పునరాలోచన చేయాలి. మౌలిక మార్పులతో కొత్త వైదేశిక నీతికి రూపకల్పన చేయాలి.


# సాంస్కృతిక విధానం మాటేమైంది



తెలంగాణ ఏర్పడిన పుష్కర కాలానికి పర్యాటక శాఖ విధానాన్ని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ కళాకారులకు సంబంధించిన 'సమగ్ర సాంస్కృతిక విధానం'ను నేటికీ పాలకులు రూపొందించలేదు. దీనికోసం గతంలో 20 మందితో సాంస్కృతిక శాఖ సలహామండలిని ప్రభుత్వం ప్రకటించింది. సంబంధిత అధికారులు మూడుసార్లు సమావేశమయ్యారు. కళాకారులకు కనీసం గుర్తింపు కార్డులు కూడా నేటికీ ప్రభుత్వం ఇవ్వలేకపోయింది. ఈ పాలసీని కోరుతూ రెండుసార్లు రవీంద్రభారతిని కళాకారులు ముట్టడించారు. ఆరు గంటల సేపు దీక్షలు చేపట్టారు. అయినా ఫలితం లేదు. ఈ విధాన రూపకల్పనలో గత ప్రభుత్వం లాగే ప్రస్తుత ప్రభుత్వమూ ఉదాసీనత ప్రదర్శిస్తోంది. 'పాలకులంతా ఒక తాను ముక్కలే' అన్నట్టుగా ఉంది పరిస్థితి. నిజానికి కల్చరల్ పాలసీ ఆలోచన నేటిది కాదు. మన దేశ మొదటి ప్రధాని నెహ్రూ దీనికి బీజం వేశారు. 'ఏ దేశానికైనా, ఏ భాషకైనా, ఏ కళలకైనా, ఒక స్పష్టమైన సాంస్కృతిక ప్రణాళిక ఉండాలి' అని చెబుతూ 'మెహతా కమిటీ' వేశారు. జానపద సాహిత్యం, సంస్కృతి, నాటకం, సినిమా తదితర రంగాలకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించాలని ఆ కమిటీకి నెహ్రూ నిర్దేశించారు. తెలంగాణ సంస్కృతి విలక్షణమైనది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారులు పోషించిన పాత్ర అనితరసాధ్యమైనది. కానీ రాష్ట్రంలో 'సాంస్కృతిక విధానం' లేకపోవడంతో కళలకు, కళాకారులకు ప్రాధాన్యం లేకుండా పోతోంది. రాష్ట్రంలో కళాకారుల సంక్షేమం కోసం ఒక్క పథకం కూడా లేదంటే అతిశయోక్తి కాదు. దీంతో కళాకారుల్లో భాగమైన జానపదులు ఎంతగానో నష్టపోతున్నారు. ఇప్పటికే తెలంగాణలో 36 జానపద కళారూపాలు వాటి ఉనికిని కోల్పోయాయి. ఇంకా 65కు పైగా కళారూపాలు కొన ఊపిరితో ఉన్నాయి. పాలకుల నిర్లక్ష్యమే దీనికి ప్రధాన కారణం.

తెలంగాణలో మనుషులకే కాదు... ప్రతి పల్లెకు, చెరువుకు, నదికి, కొండకు, కోటకు, కోనకు ఒక చరిత్ర ఉంది. ఆ చరిత్రను తెలుపమని జానపదులను కదిపితే ఎన్నో ఆసక్తికర విషయాలను చెబుతారు. ఇది వారికి వారసత్వంగా వస్తున్న కళ. సర్దార్ పాపన్న, పండుగ సాయన్న, మీరాసాయబ్, సమ్మక్క%–%సారలమ్మ తదితరుల వీరగాథలన్నీ వీరి కంఠంలో ప్రతిధ్వనిస్తాయి. జానపద కళాకారులు తరాల సంస్కృతీ ప్రదాతలు.శ్రమైక జీవన సౌందర్య దృష్టికి ప్రతిరూపాలు. నేడు రాష్ట్రంలో జానపదుల పరిస్థితి దయనీయంగా ఉంది. పాలకులు పట్టించుకోకపోవడంతో వారి పరిస్థితి మరింతగా దిగజారుతోంది. వారిని కదిలిస్తే కన్నీటి గాథలే. 'మా కులాలకు, మా కళలకు ఆదరణ లేదయ్యా. తరతరాలుగా కుల పురాణాలను ఆట పాటలతోనూ, మా వాద్య పరికరాలతోనూ గానం చేస్తూ అలరించాం. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం కళాకారుల ప్రదర్శనల్లో, నినాదాల్లో మా గొంతులనూ జతకలిపాం. కానీ నేడు పాలకులు పట్టించుకోకపోవడంతో చావలేక బతుకీడుస్తున్నాం' అంటూ గోడు వెళ్లబోసుకుంటున్నారు. వీళ్లంతా పాలకులు విస్మరించిన జనం. ఓటు బ్యాంకు లేని సంచార, మైనార్టీ కులం. ఇలా సామాజిక వివక్షకు, అణచివేతకు, పాలకుల నిర్లక్ష్యానికి గురైన అట్టడుగు జాతుల వారిని ఉద్దేశిస్తూ.. ఇహెచ్ కార్ అనే చరిత్రకారుడు '%ఙష్ఝ్ అం ఫ్జఅర్శీతీఎ? ఎఱర్శీతీఎ టతీశీఎ ఎవశ్రీశీష%' అంటాడు. అట్టడుగు వర్గాల నుంచే చరిత్ర వచ్చిందంటూ వివరించాడు. కేరళ, కర్ణాటక వంటి రాష్ట్రాలు 'జానపద అకాడమీ'లను ఏర్పాటు చేసుకుని కళల్ని, జానపద కళాకారుల్ని సంరక్షించుకుంటున్నాయి. తెలంగాణలో ఈ కృషి ఎందుకు జరగడం లేదో పాలకులు, సాంస్కృతిక సలహామండలి ఆలోచించాలి. జానపద కళల, ఇతర కళాకారుల అభివృద్ధికి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి. 'సమగ్ర సాంస్కృతిక విధానం' రూపకల్పనకు నడుం బిగించాలి.

# ఫోన్ చూస్తే అంత ప్రమాదమా?




మా పాప వయసు ఒక సంవత్సరం. ఆరోగ్యంగా ఉంది. వ్యాక్సిన్ వేయించడానికి హాస్పిటల్‌కి వెళ్లినప్పుడు పిల్లలకు ఫోన్ ఇవ్వడం, టీవీ చూపించడం చేయొద్దని పీడియాట్రీషియన్ చెప్పారు. మా పాప ఇప్పుడిప్పుడే ఫోన్ చూస్తున్నది. ఫోన్ చూస్తే మరీ అంత ప్రమాదమా? దయచేసి సలహా ఇవ్వగలరు? ఇది మంచి ప్రశ్న. ఒకటి నుంచి మూడు సంవత్సరాల వయసులోపు పిల్లల్లో భాష బాగా అభివృద్ధి చెందుతుంది. చుట్టుపక్కల వాళ్లు మాట్లాడే మాటలు వింటూ పిల్లలు భాషను నేర్చుకుంటారు. పిల్లలు ఎన్నిసార్లు మాట్లాడటానికి ఎక్స్‌పోజ్ అయితే అంత మంచిది. దురదృష్టవశాత్తు ఈ తరం పిల్లలు వాళ్ల వయసు ఉన్న చిన్నారులతో కలిసి ఉండే సమయం తగ్గిపోతున్నది. ఫోన్, టీవీకి పరిమితమయ్యే పిల్లల్లో అర్థం చేసుకునే శక్తి తగ్గుపోతుంది. విన్న మాటలను ఏ సందర్భంలో ఎలా మాట్లాడాలన్నా గ్రహింపు శక్తిని కోల్పోతారు. సామాజిక అవగాహన పొందలేరు. అందువల్ల పిల్లల ప్రవర్తనలో విపరీత ధోరణి పెరుగుతుంది. కొందరిలో ఇది ఆటిజానికి దారితీయొచ్చు. మీ పీడియాట్రీషియన్ హెచ్చరించినట్టు.. దయచేసి పిల్లలకు ఫోన్, టీవీ అలవాటు చేయకండి. అది వ్యసనంగా మారుతుంది. చుట్టుపక్కల ఉన్న మనుషులతో మాట్లాడుతూ మాటలు నేర్చుకోవడానికి దూరమవుతారు. కాబట్టి, ఒకటి నుంచి మూడు సంవత్సరాల లోపు పిల్లలు శారీరకంగా, మానసికంగా, సాంఘికంగా ఎదిగేటువంటి ప్రత్యేకమైన స్థితిలో ఉండాలి. వాళ్లు నడవడం, పరుగెత్తడం చేయాలి. సమాజంలో అందరినీ పరిశీలిస్తూ ఉండాలి. ఇతరుల మాటలు, భాషను వినడం వల్ల సమాజాన్ని అర్థం చేసుకుంటారు. ఫోన్, ట్యాబ్, టీవీకి అలవాటైతే అలాంటి అవకాశాన్ని కోల్పోతారు. కాబట్టి వైద్యులు చెప్పిన సలహా పాటించండి. మీకు తెలిసిన వాళ్లకు చెప్పండి. టీవీ, ఫోన్ చూడొద్దని చెప్పి, మీరు చూస్తూ ఉంటే.. పిల్లలు మీ మాటలు అంగీకరించరు, ఆచరించరు. కాబట్టి పెద్దలు కూడా స్వీయ నియంత్రణ పాటించాలి.

# ఇ-మెయిల్‌కు పర్సనల్ సెక్రటరీ ఈ కొత్త ఏఐ టూల్

రోజంతా ఇ–మెయిల్స్‌కు రిట్కప్లై ఇస్తూ సమయం వృథా చేసుకుంటున్నారా? అయితే, ఈ కొత్త ఏఐ టూల్ మీ ఇ–మెయిల్స్‌ను మీలాగే రాసి.. ఆఫీస్ పనిని సులభతరం చేస్తుంది! అదెలా అంటారా? అందుకు **Perplexity** ఓ కొత్త ఇ–మెయిల్ అసిస్టెంట్‌ని లాంచ్ చేసింది. ఈ ఏఐ టూల్ యూజర్లు తమ మెయిల్ బాక్స్‌ని సమర్థంగా నిర్వహించుకోవడానికి, డ్రాఫ్ట్ తయారు చేయడానికి ఉపయోగపడుతుంది. ఇది ప్రస్తుతం **Perplexity Max** సబ్‌స్క్రైబర్‌లకు అందుబాటులో ఉంది. ఇది **Gmail, Outlook** లాంటి ప్రముఖ ఇ–మెయిల్ సర్వీసులతో సింక్ అయ్యి పనిచేస్తుంది. ఈ అసిస్టెంట్ కేవలం ఆటోమేటిక్ రిట్కప్లైలు మాత్రమే ఇవ్వదు.

ఇది యూజర్ సంభాషణ శైలిని, టోన్‌ను నేర్చుకుంటుంది. అంటే, మీ వ్యక్తిగత ట్కస్టైల్‌లోనే పర్సనలైజ్డ్ రిట్కప్లైలు తయారుచేస్తుంది. మీ క్యాలెండర్ ఆధారంగా, మీ షెడ్యూల్‌కు సరిపోయే మీటింగ్ సమయాలను కూడా సూచిస్తుంది. యూజర్ల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తుంది. దీన్ని వాడటం చాలా సులభం. మీ రిజిస్టర్డ్ ఇ–మెయిల్ ఖాతా నుంచి **assistant@perplexity.com**కు ఒక మెయిల్ పంపితే చాలు. టూల్ లింక్ అయిన వెంటనే ఆటోమేటిక్‌గా పనిచేయడం ప్రారంభిస్తుంది. ముఖ్యమైన మెయిల్స్‌ను ముందుగా చూపిస్తుంది. గ్రూప్ మెయిల్స్‌ను ఆర్గనైజ్ చేస్తుంది.





అంతేకాదు, మీ ఇన్‌బాక్స్ గురించి కూడా ప్రశ్నలు అడగవచ్చు. ఉదాహరణకు 'బోర్డు మీటింగ్ ముందు నేను ఏ మెయిల్స్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి?' అని అడిగితే ముఖ్యమైన సమాచారాన్ని క్షణాల్లో సేకరించి చెబుతుంది.

# అణు ఉన్మాదం

అనేక యుద్ధాలు ఆపాను, యుద్ధం అంచులకుపోతున్న దేశాలను హెచ్చరించి మరీ నిలువరించాను, అయినా నాకు నోబెల్‌శాంతి ఇవ్వలేదు, కనీసం నా శాంతియత్నాలను కూడా ప్రపంచం గుర్తించడం లేదు, ఐక్యరాజ్యసమితి సైతం మెచ్చుకోలేదు... అని అదేపనిగా వాపోయిన అమెరికా అధ్యక్షుడు అందుకు ప్రతిగా ప్రపంచంమీద ప్రతీకారం తీర్చుకోవాలని అనుకుంటున్నారేమో! శాంతి?దూత ట్రంప్ నోట వారంలోనే పలుమార్లు అణ్వస్త్రాలు, అణుయుద్ధాల ప్రస్తావనలు వినిపించాయి. యావత్ ప్రపంచాన్ని నూటయాభైసార్లు నాశనం చేయగల అణ్వస్త్రాలు తన వద్ద ఉన్నాయని ఆయన సగర్వంగా చెప్పుకున్నారు. ఒకపక్క శాంతిగురించి మాట్లాడుతూనే, అణునిరాయుధీకరణ మహాగొప్పదని అంటూనే, మరోపక్క మానవజాతిని సమూలంగా మట్టుబెట్టడానికి అమెరికాకు అట్టే సమయం పట్టదని పరోక్షంగా హెచ్చరిస్తున్నారు. దేశాలను దారికి తేవాలంటే సుంకాలతో మోదితే చాలని మొన్నటివరకూ ఉపన్యాసాలు దంచిన ట్రంప్ ఇప్పుడు ట్రేడ్‌వార్ కాక న్యూక్లియర్‌వార్ కోసం అర్రులు చాస్తున్నట్టు కనిపిస్తోంది. పదిరోజుల క్రితం, దక్షిణకొరియాలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీకి ఒకరోజు ముందు ట్రంప్‌నోట ఈ అణుపాటపరీక్షల మాట వినబడింది. అందరూ చేస్తున్నదే అంటూ ఆయన చైనా, రష్యా, ఉత్తరకొరియాలను ఉదహరించడంతో పాటు పాకిస్థాన్ పేరు కూడా ప్రస్తావించారు. ఈ దేశాలన్నీ రహస్యంగా ఆ పనిచేస్తున్నాయని, తాను చెప్పిమరీ చేస్తానని అన్నారాయన. ట్రంప్ నోట పాకిస్థాన్ పేరు వినబడగానే దొంగపనులు ఆ దేశానికి అలవాటేనంటూ భారత ప్రభుత్వం విరుచుకుపడింది. అలనాటి పోఖ్రాన్ పరీక్షల శక్తియుక్తులను ప్రజలకు గుర్తుచేస్తూ అణుపరీక్షలకు మనదేశం మళ్ళీ సిద్ధపడుతోందని మీడియా కథనాలను వండివార్చుతోంది. పాక్, చైనాలు అణుబలం పెంచుకుంటూంటే మనం ఎలా ఊరుకుంటామంటూ సామాజిక మాధ్యమాల్లో దేశభక్తులు వీరంగాలు వేస్తున్నారు. ఈమారు ఎన్ని టన్నుల మందుగుండు వాడాలో, ఎంత శక్తిని విడుదలచేయాలో లెక్కలు కడుతున్నారు. అణుపరీక్షలకు సిద్ధంకమ్మని తాను ఇప్పటికే ఆదేశించాననీ, ఏర్పాట్లు మొదలయ్యాయని అమెరికా అధ్యక్షుడి నోటివెంటే రావడంతో రష్యాకు కూడా ఇక మొహమాట పడాల్సిన అవసరం లేకపోయింది. అమెరికా అణుపరీక్షలు జరిపినవెంటనే విస్ఫులింగాలు కురిపించడానికి అదీ సర్వంసిద్ధం చేసుకుంటోంది. మూడుదశాబ్దాల విరామం తరువాత అమెరికా అణుపరీక్షలకు సిద్ధపడుతూండటం ప్రపంచాన్ని పెనుప్రమాదంలోకి నెట్టేస్తోంది. రష్యా, చైనా బూచి చూపుతూ అణుపాటవాన్ని మరింత పెంచుకుంటానని ట్రంప్ ప్రకటించడం తోపాటు, అత్యంత శక్తిమంతమైన ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి మినిట్‌మ్యాన్ ప్రయోగం సైతం రష్యా, చైనాలను హెచ్చరించడానికీ, ఉత్తరకొరియాను గిల్లడానికీ ఉపకరిస్తాయి. ఈ క్షిపణికి న్యూక్లియర్ వార్‌హెడ్ తగిలించకపోవచ్చును కానీ, అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు తీవ్రస్థాయిలో ఉన్నస్థితిలో ఈ అధునాతన క్షిపణిని పరీక్షించడం ప్రత్యర్థి దేశాలను హెచ్చరించడానికే. ప్రచ్ఛన్నయుద్ధకాలం నాటి వాతావరణాన్ని సృష్టించడం, అణుపోటీని రగల్చడం ట్రంప్ ఉద్దేశంగా కనిపిస్తోంది. ఎదుటివారివద్ద అణ్వాయుధాలున్నాయన్న ఆరోపణతో శత్రువులను హతమార్చడం, దేశాలను స్వాధీనం చేసుకోవడం అమెరికాకు అలవాటు. అణుపరీక్షలు నిర్వహిస్తున్నాయంటూ ఇప్పుడు ట్రంప్ ఆరోపించిన దేశాలేవీ నిజానికి ఆ పనిచేసిన ఆధారాలేమీ లేవు. ఉత్తరకొరియా విషయంలో పాశ్చాత్యదేశాలన్నీ కట్టగట్టుకొని చేస్తున్న ప్రచారం నమ్మినపక్షంలో దానిని కొంతమేరకు మినహాయించవచ్చును. ఈ అధునాతన సాంకేతిక యుగంలో అణుపరీక్షలను రహస్యంగా జరపడం, దాచడం కష్టం. ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపని మొండిఘటం పుతిన్‌ను లొంగదీయడానికో, వాణిజ్యయుద్ధంలో లొంగిరాని జిన్‌పింగ్‌ను దారికితెచ్చుకోవడానికో తన అణు హెచ్చరికలు ఉపకరిస్తాయని ట్రంప్ అనుకొనివుంటే అది పెద్ద భ్రమ. అమెరికాలోని యాభైరాష్ట్రాల్లో ముప్పై రాష్ట్రాలు ట్రంప్‌కు హారతులుపట్టి ఏడాది అయింది. మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ (మాగా) పేరిట ఆయన దేశంలోనూ, విదేశాలతోనూ చేస్తున్న పలురకాల యుద్ధాలు ప్రజలకు అంతగా రుచించ లేదని మొన్నటి ఎన్నికల ఫలితాలు తేల్చేశాయి. న్యూయార్క్ మేయర్‌గా జోహ్రాన్ మమ్దానీ ఎన్నిక కావడం, న్యూజెర్సీ, వర్జీనియా డెమోక్రాట్ల చేతుల్లోకి పోవడం ట్రంప్‌కు ఎదురుదెబ్బ. ట్రేడ్‌వార్‌తో కాక, తన ఆప్తమిత్రుడు బెంజమీన్ నెతన్యాహూ తరహాలో రియల్‌వార్‌తోనే తాను అధికారంలో కొనసాగగలనని ట్రంప్ అనుకుంటున్నట్టు ఉంది.

# కార్మికలోకానికి శాపం ఈ కమ్యూనిస్టులు




'కమ్యూనిస్టులు కార్మికుల పేరుతో రాజకీయ లాభాల కోసం బంద్‌లు, ఆందోళనలకు పిలుపునిస్తారు. ఈ రోజు బంద్‌లో పాల్గొన్న కార్మికుడు రేపు ఆకలితో అలమటిస్తాడు. వారిని ఆకలితో మాడ్చే కమ్యూనిస్టులు కార్మికుల శత్రువు కాదా?' అని అంబేద్కర్ స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో వ్యాఖ్యానించారు. డెబ్బై ఏళ్లు దాటినా కమ్యూనిస్టులు ఏమీ మారలేదు. కొత్తగా వచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ పట్ల వారి వ్యతిరేకతే దీనికి ఎళీళీజువు. మారుతున్న కాలంతో పాటు మారుతున్న ఉపాధి రంగాల్లో కార్మికులకు మేలు చేసేందుకు కేంద్రం పాత చట్టాలను తొలగించి వాటి స్థానంలో నాలుగు కొత్త లేబర్ కోడ్స్‌ను తెచ్చింది. కమ్యూనిస్టులు మంచిని చూడకుండా, అవి కార్మికలకు వ్యతిరేకం అని రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తున్నారు. ఇప్పటివరకూ ఉన్న 29 కార్మిక చట్టాలు ప్రధానంగా 1940 నుంచి 1990 మధ్య కాలంలో వచ్చాయి. అంటే బ్రిటిష్ కాలం చివరి రోజుల నుంచి స్వాతంత్ర్యం తర్వాత మొదటి 40-45 ఏళ్లలో తయారయ్యాయి. మినిమమ్ వేజెస్ యాక్ట్, ఫ్యాక్టరీస్ యాక్ట్, ఈఎస్‌ఐ, పీఎఫ్ చట్టాలు 1948-1952 మధ్యే వచ్చాయి. ఆ కాలంలో భారత్ ఇంకా పారిశ్రామికీకరణ మొదటి దశలో ఉంది. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా వ్యవసాయ ఆధారితం. ఈ చట్టాలు వర్తించే పరిశ్రమలు నూలు మిల్లులు, జూట్ మిల్లులు, బొగ్గు%--%ఇనుము గనులు, రైల్వే, టీ, కాఫీ, రబ్బరు తోటలు, బీడీ పరిశ్రమ, ఇనుము-ఉక్కు కర్మాగారాలు, పోర్ట్ %డ% డాక్ యార్డులు. ఇప్పుడు ఈ తరహా పరిశ్రమలు ప్రభావం సన్నగిల్లింది. టెక్స్‌టైల్స్ మిల్లులు మూతపడ్డాయి, గనులు ఆటోమేషన్‌లోకి వెళ్లాయి. కొత్త రంగాలు ఐటీ, గిగ్ ఎకానమీ, ఈ%--%కామర్స్, డెలివరీ సర్వీసెస్ వచ్చాయి. పాత చట్టాలు ఇప్పటి కార్మికులకు సరిపడకపోవడంతో, కేంద్రం నాలుగు కొత్త లేబర్ కోడ్‌లు తీసుకొచ్చింది. కొత్త లేబర్ కోడ్‌లు సరళంగా, ఒకే చట్టంలో అన్నీ ఉన్నాయి. వేజెస్ కోడ్ ద్వారా కార్మికుల వేతనాలు, మినిమమ్ పే, బోనస్‌లు నిర?యిస్తారు. మినిమమ్ వేతనం జాతీయ స్థాయిలో నిర?యిస్తారు. రాష్ట్రాలు తమ పరిస్థితుల ప్రకారం మార్చవచ్చు. కాబట్టి పేద కార్మికులకు మంచి పే వస్తుంది. వేతనాల్లో అలవెన్స్‌లు పెంచి, బేసిక్ పే మెరుగుపరచడం వల్ల పీఎఫ్, గ్రాట్యుటీ వంటి ప్రయోజనాలు పెరుగుతాయి. బోనస్ 8.33శాతం నుంచి పెంచారు. కార్మికుల చేతికి వచ్చే డబ్బు పెరుగుతుంది. వివాదాలు త్వరగా పరిష్కరించడానికి ఒకే లేబర్ కోర్ట్ ఏర్పాటు అవుతుంది. పాత చట్టాల్లో 5-6 కోర్టులు ఉండటం వల్ల కేసులు ఆలస్యమయ్యాయిబీ ఇప్పుడు 3-6 నెలల్లో పరిష్కారమవుతాయి. కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా శాశ్వత కార్మికుల్లా గ్రాట్యుటీ, పీఎఫ్ ఇవ్వాలి. ఇది 90శాతం అసంఘటిత రంగ కార్మికులకు మేలు చేస్తుంది. ఇప్పుడు యువత ఎక్కువగా గిగ్ వర్కర్లుగా ఉన్నారు. ఈ లేబర్ కోడ్స్ ద్వారా ఉబర్, జోమాటో డ్రైవర్లు, ప్లాట్‌ఫాం వర్కర్లకు మొదటిసారి భద్రత లభిస్తుంది. ఇన్సూరెన్స్, మెడికల్, పెన్షన్ హామీ ఇస్తున్నారు. 90శాతం అన్‌ఆర్గనైజ్డ్ కార్మికులు కవర్ అవుతారు. ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ పెరిగి, రూ.21,000 వేతనం వరకు కవర్ అవుతాయి. మెడికల్ సహాయం, మ్యాటర్నిటీ బెనిఫిట్‌లు లభిస్తాయి. చిన్న ఫ్యాక్టరీలు అంటే పదిమంది ఉద్యోగులు, కార్మికులు ఉన్న కంపెనీలు కూడా సేఫ్టీ చెక్‌లు చేయాలి. ఇది మహిళలు, చిన్న కార్మికులకు రక్షణ ఇస్తుంది. మ్యాటర్నిటీ లీవ్ 26 వారాలకు పెంచారు. వారానికి 48 గంటలు పనిలో మార్పు లేదు. ఓవర్ టైమ్‌కు అదనపు చెల్లింపులు చేయాలి. పాత 29 చట్టాలు గందరగోళంగా ఉండటం వల్ల కార్మికులు ప్రయోజనాలు పొందలేదు. ఇప్పుడు ఈ కొత్త నాలుగు చట్టాల్లో అన్నీ స్పష్టంగా ఉన్నాయి. కానీ కమ్యూనిస్టులు ఈ చట్టాలు కార్మిక వ్యతిరేకమనీ, కార్పొరేట్లకు మేలు చేస్తాయనీ ప్రచారం చేస్తున్నారు. లేబర్ కోడ్స్‌లో ప్రతిదానికీ లేని అర్థాన్ని వెతుక్కుని తప్పుడు ప్రచారాలు చేస్తూ కార్మికులను తమ గ్రిప్‌లో ఉంచుకుని వారి జీవితాలతో ఆడుకోవాలని చూస్తున్నారు. వారంలో పని గంటలు పెంచిన ట్లుగా ప్రచారం చేస్తున్నారు. వారానికి 48గంటల పని విష యంలో ఎలాంటి మార్పు లేకపోగా, కార్మికులు అదనపు పని చేసుకుని అదనంగా సంపాయించుకునే అవకాశాన్ని కల్పించారు. దీన్ని కూడా తప్పుగా అన్వయిస్తున్నారు. కంపెనీలు బాగుంటేనే కార్మికులు బాగుంటా రన్న విషయాన్ని కమ్యూనిస్టులు అంగీకరించడం లేదు. అసలు లేబర్ కోడ్స్‌పై అభ్యంతరాలేమిటో కమ్యూనిస్టులకే స్పష్టత లేదు. 'కార్పొరేట్లకు మేలు', 'కార్మిక హక్కులకు పాతర'... ఇలా పడికట్టు పదాలతో ఎప్పట్లాగే రాజకీయం చేస్తున్నారు. లేబర్ కోడ్స్ ద్వారా ప్రధానమంత్రి మోదీ కార్మికవర్గానికి సరికొత్త శక్తిని ఇస్తున్నారు. ఈ మార్పులు కేవలం చట్టాలు కాదుబీ భారత శ్రామిక శక్తిని ఆత్మవిశ్వాసంతో మరింత శక్తివంతంగా తీసుకెళ్లే విజన్. కొత్త లేబర్ కోడ్స్ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థలో పారదర్శకత పెరగడమే గాక, కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. శ్రామిక శక్తి ఆధారిత అభివృద్ధి అనే లక్ష్యాన్ని చేరుకునే దిశలో ఇది ఒక సుస్థిరమైన అడుగు. కమ్యూనిస్టులు కార్మికుల హక్కుల పోరాటం అంటారు కానీ పరిశ్రమల నాశనమే విధానంగా పనిచేస్తారు. పశ్చిమ బెంగాల్ 1960 నాటికి పారిశ్రామికంగా దేశంలో రెండో స్థానంలో ఉండేది, కానీ ట్రేడ్ యూనియన్ మిలిటెన్సీ వల్ల పరిశ్రమలు మూతపడి పారిశ్రామికీకరణ ఆగిపోయి 2000 నాటికి పదవ స్థానానికి పడిపోయింది. ఇండస్ట్రియల్ ఔట్‌పుట్ షేర్ 24శాతం నుంచి 3.7శాతానికి తగ్గింది. దీనివల్ల నష్టపోయింది ఎవరు? కమ్యూనిస్టులు కార్మికులను ఓటుబ్యాంకుగా చూస్తారు, చేసుకుంటారు. ఎప్పటికప్పుడు వారిని రెచ్చగొట్టి ఉద్యమాలకు ప్రేరేపించి గుప్పిట్లో ఉంచుకుంటారు. వారికి మంచి జరిగే చట్టాలు వచ్చి బాగుపడితే తమకు ఇక పుట్టగతులు ఉండవని నిత్యం రెచ్చగొడతారు. ఇలాంటి వారికి ఇక కార్మికులు, ప్రజలు అవకాశం ఇవ్వరు. సరైన సమయంలో సరైన బుద్ధి చెబుతారు.

# ఆస్ట్రేలియా ఆదర్శం..



పదహారేళ్లలోపు పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచడానికి ఆస్ట్రేలియా చేసిన ప్రయత్నం బాగుంది. దీరకాలం మల్లగుల్లాలుపడి, చివరకు ధైర్యంగా తెచ్చిన ఈ చట్టం రెండురోజులక్రితం అక్కడ అమలులోకి వచ్చింది. ఆశయం మంచిదే, ఆచరణే కష్టం.. అని ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ స్వయంగా ఓ మాటన్నప్పటికీ, ఒకవేళ అనుకున్నంతగా విజయం కాక, వైఫల్యాలు ఎదురైనప్పటికీ, ఒక మాయాప్రపంచం నుంచి పిల్లలను రక్షించే సదుద్దేశంతో మొదలుపెట్టిన ఈ ప్రయత్నం ప్రశంసనీయమైనది. వయసు, అనుభవం ఉన్నదనీ, తమకే అంతా తెలుసుననీ అనుకుంటున్న పెద్దలే ఈ సోషల్ మీడియా మాయలో పడి గింగిరాలు తిరుగుతూంటే, తెలిసీ తెలియని వయసు పిల్లలు దాని వలలో పడి, ప్రభావితులు కాకుండా ఉండటం అసాధ్యం. పసిహృదయాలపై దీని దుష్ప్రభావాలు, మానసిక రుగ్మతలమీద ఆస్ట్రేలియా ప్రభుత్వం లోతైన అధ్యయనాలు జరిపి, పదహారేళ్లలోపు వారిని పూర్తిగా సోషల్ మీడియాకు దూరం పెట్టవలసిందేనని నిర?యానికి వచ్చింది. డిజిటల్ స్వేఛ్ఛ"అని మనం ముద్దుగా అంటున్నదానికి పూర్తిదూరంగా ఉన్నదేశాలు కూడా ఈ ప్రపంచంలో అనేకం. ఎత్తయిన గోడలు కట్టి పాక్షికంగా అనుమతిస్తున్న దేశాలూ ఉన్నాయి. పిల్లలను సోషల్‌మీడియాకు పూర్తిగా దూరం చేయడం సరికాదంటూ చిన్నాచితకా జాగ్రత్తలతో యథాతథంగా అనుమతిస్తున్న దేశాలే అధికం. కానీ, ఆస్ట్రేలియా మాత్రం ఎటువంటి మినహాయింపులూ ఇవ్వడానికి సిద్ధపడలేదు. ప్రధానిగా ఉన్నందుకు ఎన్నడూ తనకు ఇంత సంతోషం కలగలేదని, మిగతా ప్రపంచా నికి ఆస్ట్రేలియా దారిచూపించిందని అల్బనీస్ గర్విస్తున్నారు. ఇదేదారిలో తూచ తప్పకుండా నడుస్తామని ఇప్పటికే కొన్ని దేశాలు ప్రకటించాయి. ఆస్ట్రేలియాలో మూడింట రెండువంతులమంది ఓటర్లు, రాజకీయపక్షాలు ఈ నిర?యానికి అనుకూలంగా ఉండటం విశేషం. టెక్ కంపెనీలు తలెగరేయకుండా, తోకజాడించ కుండా ఉండటానికే ఆస్ట్రేలియా ప్రభుత్వం మొన్న సెప్టెంబరులో ఈ అంశాన్ని ఐక్యరాజ్యసమితిలో ప్రస్తావించి, వయసు పరిమితి అవసరాన్ని నొక్కివక్కాణించి, మిగతా ప్రపంచాన్ని తనవైపు తిప్పుకొనే ప్రయత్నం చేసిందని అంటారు. మెసేజింగ్ యాప్‌లు మినహా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్, ఎక్స్, యూట్యూబ్ ఇత్యాది పది ప్లాట్‌ఫామ్‌లు ప్రస్తుతానికి ఈ నిర?యం పరిధిలోకి వస్తున్నప్పటికీ, భవిష్యత్తులో మరిన్ని వచ్చిచేరవచ్చు. పదహారేళ్ల లోపువారు ఈ వేదికల్లోకి చొరబడినపక్షంలో వారినీ, తల్లిదండ్రులనూ కాక, కంపెనీలనే భారీ పెనాల్టీలతో శిక్షించాలన్నది మంచి నిర?యం. అవి అనుసరించబోయే వయసు నిర్ధారణ విధానాలమీద అనుమానాలు, గోప్యత భయాలు ఉన్నప్పటికీ, ఉల్లంఘనలకు తావులేని రీతిలో చట్టాన్ని అమలుచేయాల్సిన బాధ్యత పూర్తిగా వాటిదే. ఆదిలో వీరంగాలు వేసి, హెచ్చరికలు చేసిన టెక్ కంపెనీలు క్రమంగా చల్లబడ్డాయి. తాము, తమ మిత్రులు నిషేధాన్ని ఎలా ఉల్లంఘించామో ప్రధానికే ఆస్ట్రేలియా పిల్లలు చెబుతున్నారట. విపిఎన్‌ల వాడకంతోపాటు, ఇతరత్రా అడ్డుతోవల్లో ఈ అడ్డుగోడ ఛేదించేందుకు ఎక్కువమంది ప్రయత్నిస్తున్నారట. ఇవన్నీ తాము ఊహించనివేమీ కాదని, ఈ తరం పిల్లలు ఎంత ఘటికులో తెలుసునని ప్రభుత్వం అంటోంది. ఇప్పుడు నిషేధాన్ని మెచ్చుకున్నవారే రేపటి రోజుల్లో తమ పిల్లల నిరసన, ఒత్తిడి భరించలేక వ్యతిరేకంగా తయారయ్యే అవకాశమూ లేకపోలేదు. రిడిట్ చూపినదారిలో మిగతా కంపెనీలు కూడా న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చు. సోషల్‌మీడియా వాడకాన్ని ఒక వ్యసనంలాగా మార్చివేసే ఆల్గరిథమ్స్‌నుంచి, విషపూరిత కంటెంట్‌నుంచి, ఆన్‌లైన్ అవమానాలు, వేధింపులు, బెదిరింపులనుంచి పిల్లలను కాపాడుకోవాలన్న ఈ ప్రయత్నం ప్రశంసనీయమైనది. ఎదిగేవయసులో ఈ ఉచ్చులో చిక్కి, చదువు, నిద్ర, ఆటకు దూరమై, సకల సామర్థ్యాలు భావోద్వేగాలు కోల్పోయి, వాస్తవిక ప్రపంచానికి దూరంగా మిగులుతున్నారు పిల్లలు. ఒక అబద్ధాల ప్రపంచంతో తమను పోల్చుకుంటూ ఆత్మన్యూనతలోకి జారిపోతున్నారు, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తల్లిదండ్రులు చేతులెత్తేసిన ఒక తీవ్రమైన సమస్యని ఆస్ట్రేలియా ప్రభుత్వం నెత్తినెత్తుకొని, మిగతాదేశాలకు దారిచూపుతున్నందుకు సంతోషిస్తున్నవారే అధికం.

# ఉన్నత విద్యకు దిక్సూచి ఏకీకృత చట్టం

ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్యారంగం ఆర్థిక, పరిపాలనా ప్రతికూలతలు, నిర్మాణాత్మక అడ్డంకులు ఎదుర్కొంటున్నప్పటికీ, అంతర్జాతీయ ప్రమాణాలకు సరిసమానంగా తనను తాను మార్చుకుంటూ ముందుకు సాగుతున్నది. కోర్సుల రూపకల్పనలో ఆధునికత, సిలబస్ పునర్వ్యవస్థీకరణ, బోధన%--%అధ్యయన విధానాల్లో నవీనత, పరిశోధన-అభివృద్ధికి ప్రాధాన్యం, ఇన్నోవేషన్-స్టార్టప్-ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఎకోసిస్టమ్ బలోపేతం వంటి రంగాల్లో గత కొన్నేళ్లలో జరిగిన సంస్కరణలు ఈ మార్పును స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ రూపొందిస్తున్న 'ఏకీకృత విశ్వవిద్యాలయాల చట్టం' ఉన్నత విద్యా పరిపాలనలో ఒక కొత్త అధ్యాయం ప్రారంభించే కీలక ప్రయత్నంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో రాజీవ్‌గాంధీ సాంకేతిక విజ్ఞాన విశ్వవిద్యాలయం, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, జేఎన్టీయూలు, ఉర్దూ విశ్వవిద్యాలయం, ద్రావిడ విశ్వవిద్యాలయం, క్లస్టర్ విశ్వవిద్యాలయాలు వంటి అనేక సంస్థలు తమ ప్రత్యేక చట్టాల కింద పనిచేస్తున్నాయి. మరొకవైపు, సంప్రదాయ విశ్వవిద్యాలయాలకు మాత్రం ఒకే చట్టం వర్తిస్తున్నది. ఈ విభిన్న శాసన నిర్మాణం కారణంగా పరిపాలనలో అసమన్వయం, అకడెమిక్ ప్రమాణాల్లో భిన్నత్వం, నియామకాలలో అస్పష్టత, ఆర్థిక నిర్వహణలో అసమానత వంటి అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ పరిస్థితిని సరిచేయడానికి, ఏకరీతిచేసే శాసన చట్రం ఏర్పాటు చేసి, అన్ని వర్సిటీలను ఒకే దారిలో నడిపించాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. 2020లో దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చిన 'జాతీయ విద్యా విధానం' ఉన్నత విద్యా వ్యవస్థలో మూలగామి మార్పులకు బాట వేసింది. మల్టీ-డిసిప్లినరీ విద్య విస్తరణ, అకడెమిక్ స్వతంత్రత, నాణ్యతా ప్రమాణాల ఏకరీతీకరణ, **HEI** క్లస్టర్ల ఏర్పాటు, పరిశోధన-ఇన్నోవేషన్‌కు ప్రాధాన్యం వంటి అంశాలు ఈ విధానం యొక్క ప్రధాన స్తంభాలు. త్వరలో అమల్లోకి రానున్న ఉన్నత విద్యా కమిషన్ ఆఫ్ ఇండియా ద్వారా దేశవ్యాప్త ఉన్నత విద్యా పరిపాలన మరింత సమీకృతం, ప్రమాణీకృతం కానుంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం రూపొందిస్తున్న ఏకీకృత విశ్వవిద్యాలయాల చట్టం, జాతీయ విధానాల దిశగా రాష్ట్ర ఉన్నత విద్యా నిర్మాణాన్ని అనుసంధానించే ఒక ముందడుగుగా నిలుస్తోంది. యూనిఫైడ్ యూనివర్సిటీ యాక్ట్‌ను అమల్లోకి తెచ్చిన రాష్ట్రాల అనుభవాలు సమగ్ర ఉన్నత విద్యా సంస్కరణలకు దారితీయగలవన్న విషయం స్పష్టంగా కనిపిస్తోంది. మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ఈ చట్టాన్ని ముందుగా అమలు చేసి అనేక సానుకూల ఫలితాలు సాధించాయి. ఈ రెండు రాష్ట్రాల అనుభవాలు, అమలు విధానాలు ఆంధ్రప్రదేశ్‌కు మార్గనిర్దేశం చేసే నమూనాగా ఉపయోగపడే అవకాశం ఉంది. విశ్వవిద్యాలయాల ప్రధాన పరిపాలనా సంస్థ అయిన ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ స్థానంలో, ప్రస్తుతం కొత్త చట్టం ప్రకారం బోర్డ్ ఆఫ్ మేనేజ్మెంట్ ఏర్పాటు చేసే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండే ఈ బీఓఎమ్, విశ్వవిద్యాలయాల కీలక నిర?యాధికార సంస్థగా, పాలసీ రూపకల్పన కేంద్రంగా, కార్యనిర్వాహక మండలిగా వ్యవహరించనుంది. ఇందులో ఉపకులపతి అధ్యక్షుడిగా ఉంటారు. దీంతోపాటు అన్ని విశ్వవిద్యాలయాలు అనుసరించాల్సిన ఒక 'మోడల్ స్టాట్యూట్'ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించే అవకాశం ఉంది. ప్రతిపాదిత చట్టంలో సర్వీసు కోడ్ అత్యంత కీలక అంశంగా నిలవనుంది. నియామకాలు,




జీతభత్యాలు, పదోన్నతులు, పదవీ విరమణ, సేవా నిబంధనలు, ప్రవర్తనా నియమావళి, శిక్షా ప్రక్రియ వంటి అంశాలన్నింటికీ ఒకే విధమైన సర్వీసు కోడ్ రూపొందించే అవకాశం ఉంది. దీనివల్ల వర్సిటీల మధ్య ఉన్న అసమానతలు తొలగి, ఉద్యోగులలో న్యాయం, సమానత్వం, పారదర్శకత పెరుగుతాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. కొత్త చట్టం పరిధిలోకి వచ్చే విశ్వవిద్యాలయాల్లో కులపతిగా రాష్ట్ర గవర్నర్ కొనసాగుతారనే స్పష్టత కనిపిస్తోంది. ప్రస్తుతం రాజీవ్‌గాంధీ సాంకేతిక విజ్ఞాన విశ్వవిద్యాలయంలో సీఎం కులపతిగా ఉండే ఏర్పాటు కూడా మారే అవకాశం ఉంది. 'ఏకీకృత విశ్వవిద్యాలయాల చట్టం'ను సమతుల దృష్టితో, సమర్థవంతంగా అమలు చేయగలిగితే, ఉన్నత విద్యా ప్రమాణాల విషయంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉండే అవకాశం ఉంది.

# కార్మికులు రైతులతో కలిసి సాగాలి




ప్రపంచ దేశాల పెట్టుబడుదారులను ఆకర్షించేట్టుగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. ఈ సమ్మిట్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెడితే కంపెనీల ఆదాయం పెరుగుతుందన్న ఆలోచనను బడా పారిశ్రామికవేతల మదిలో బీజంగా నాటగలిగింది. దాదాపు రూ.6లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేవిధంగా రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఒక వేదిక కావడం మంచి పరిణామం. ఇప్పటికే పారిశ్రామికంగా, ఐటీ రంగాలలో అంతులేని అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్, 2047 సంవత్సరానికి సాధించాల్సిన లక్షలతో విజన్ డాక్యుమెంట్‌ను ఈ సమ్మిట్‌లో ఆవిష్కరించారు. గతాన్ని నెమరువేసుకొని, వర్తమానాన్ని అధ్యయనం చేసి, భవిష్యత్ వైపుగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అడుగులేస్తున్నట్లు ఆయన విజన్ డాక్యుమెంట్ తెలుపుతున్నది. జల్, జంగల్, జమీన్ అనే నినాదంతో కొమురం భీమ్‌ను ఆయన గుర్తుచేసుకున్నారు. ఆనాటి తెలంగాణ సాయుధ పోరాటానికి కీలకాంశాలైన భూమి, భుక్తి, విముక్తులను నెమరువేసుకొని తెలంగాణ సమగ్రాభివృద్ధి వైపు ఆయన అడుగులు వడివడిగా వేస్తున్నారు. 2047 సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకొని విజన్‌తో సమ్మిట్‌ను నిర్వహించినా ఐదేళ్లల్లోనే పెట్టుబడులు పెరిగి పారిశ్రామిక అభివృద్ధి జరుగుతున్నట్లు స్పష్టంగా కనపడుతున్నది.

ఐటీ, ఏఐ, టూరిజం, సినీ పరిశ్రమ, ఫార్మా రంగాల్లో అధిక పెట్టుబడులు రావడం వలన సమగ్ర అభివృద్ధి సాధ్యమయ్యే అవకాశం ఉన్నది. నాణ్యమైన వైద్యం, విద్యను పేదలకు అందించాలనే దృఢ సంకల్పంతో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నడుము బిగిస్తున్నది. చేసే ప్రతి ఆలోచనా రైతాంగం, పరిశ్రమలను కలుపుకుంటూ చేయటం శుభపరిణామం. గ్రామీణ ప్రాంతాలను, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చెందే విధంగా పరిశ్రమలను ఏర్పాటు చేయడం ముఖ్యం. ఇటూ వ్యవసాయ రంగాన్ని పరిశ్రమలను సమన్వయం చేసుకోవాలి. పరిశ్రమల పేరుతో వేల ఎకరాల భూములను అన్యాక్రాంతం కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఉండే పరిశ్రమల స్థాపనకు అనుమతులు ఇవ్వాలి. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు ఇచ్చే కంపెనీలను ప్రోత్సహించాలి.

మానవ వనరులు, నైపుణ్యాల అభివృద్ధి కోసం స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం అభినందనీయం. అలాగే విద్యాభివృద్ధిని కూడా ముఖ్యమంత్రి పదేపదే ప్రస్తావించడం దానికి ఆయన ఇస్తున్న ప్రాముఖ్యతను సూచిస్తుంది. అయితే ఆశిస్తున్నవన్నీ ఆచరణలోకి వస్తేనే ప్రయోజనం. అందుకు నిబద్ధత కూడిన నాయకత్వం అవసరం. అలాంటి నాయకత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందిస్తారని భావిస్తున్నాను.

# ఉద్దానంను జిల్లాగా ప్రకటించాలి



ఉత్తరాంధ్రలో సముద్రతీరాన్ని ఆనుకుని విస్తరించిన పచ్చని భూములు, కొబ్బరి తోటలు, పనసపండ్ల సువాసన, చేపల వేటతో సందడిగా ఉండే తీర గ్రామాలు కలిసిన ప్రాంతం ఉద్దానం. సహజసిద్ధమైన అందాలు మాత్రమే కాకుండా ఎంతో సుసంపన్నమైన ప్రాంతం ఇది. అయితే ఇన్ని సహజవనరులు ఉండి కూడా ఉద్దానం ప్రజల జీవితం దశాబ్దాలుగా ప్రశాంతంగా లేదు. ముఖ్యంగా కిడ్నీ వ్యాధులతో వేలాదిగా ప్రజలు బాధపడుతుండడం అందరికీ తెలిసిన విషయమే. ఈ సమస్యలను ఎదుర్కోవడానికి, ప్రాంతీయ అభివృద్ధిని వేగవంతం చేయడానికి, ప్రజలకు పరిపాలన దగ్గర చేయడానికి, ఉద్దానంను ప్రత్యేక జిల్లాగా ప్రకటించడం అవసరం. ఇది ఒక పరిపాలనా చర్య మాత్రమే కాదు, సామాజికన్యాయం పరంగా, ఆరోగ్య పరంగా, ఆర్థికాభివృద్ధి పరంగా, పర్యాటక పరంగా తీసుకోవాల్సిన నిరయం. భౌగోళికంగా పరిశీలించినా ఉద్దానం పెద్ద ప్రదేశం. శ్రీకాకుళం జిల్లాలో భాగంగా ఉన్న ఈ ప్రాంతం జిల్లా కేంద్రం నుంచి చాలా దూరంగా ఉంటుంది. ప్రజలు సాధారణ ప్రభుత్వ సేవలు పొందడానికి కూడా గంటల తరబడి ప్రయాణాలు చేయాల్సి వస్తోంది. రవాణా సదుపాయాలు అందుబాటులో లేకపోవడం వల్ల, అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు చేరుకోవడం చాలా కష్టమవుతుంది. జిల్లా కేంద్రం దూరంగా ఉండటం వల్ల పరిపాలనలో ఉండే ఆలస్యం, పథకాల అమల్లో జాప్యం, ప్రజలకు వేగంగా సేవలు అందకపోవడం వంటివన్నీ ఈ ప్రాంత అభివృద్ధిని నిలువరించాయి. ఉద్దానం జిల్లాగా ఏర్పడితే ఈ సమస్యలు చాలా వరకు తగ్గిపోతాయి. ఎందుకంటే చిన్న జిల్లాలు పరిపాలనను ప్రజలకు దగ్గరచేస్తాయి. అధికారులు మెరుగ్గా పర్యవేక్షించగలుగుతారు, దాంతో పథకాలు ప్రజలకు చేరతాయి. సరైన ప్రణాళికలతో అభివృద్ధి చేస్తే ఈ ప్రాంతం అన్ని రకాలుగా ఎదుగుతుంది. కొత్త జిల్లా ఏర్పడితే ఈ ప్రాంతంలో ప్రత్యేక వ్యవసాయ పరిశోధన కేంద్రాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజ్‌లు, మత్స్యరంగ అభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు కావడానికి సౌలభ్యం ఏర్పడుతుంది. దీనివల్ల యువతకు ఉద్యోగావకాశాలు కూడా పెరుగుతాయి. జిల్లా కేంద్రం ఉద్దానంలో ఉంటే, కొత్త వైద్య కళాశాలలు, ప్రత్యేక ఆసుపత్రులు, డయాలసిస్ కేంద్రాలు, గ్రామస్థాయి హెల్త్ సెంటర్లు ఏర్పడటం వేగవంతం అవుతుంది. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు రావడం, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలు పెరుగుతాయి. రాజకీయంగా కూడా ఉద్దానం జిల్లా ఏర్పడితే ఈ ప్రాంత సమస్యలు రాష్ట్ర స్థాయిలో మరింత బలంగా వినిపిస్తాయి. ఇన్ని కారణాల వల్ల ఉద్దానంను జిల్లాగా ప్రకటించాలి.

# కుప్పకూలిన ఎయిర్‌టెల్ స్టాక్..




**న్యూఢిల్లీ**

భారత స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో సెషన్‌లో కూడా నష్టాల్లోనే ముగిసిన సంగతి తెలిసిందే. ఆరంభంలో భారీ నష్టాల నుంచి తేరుకొని చివరకు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. అయితే ఇక్కడ చాలా రోజుల తర్వాత దిగ్గజ టెలికాం కంపెనీ ఎయిర్‌టెల్ స్టాక్ భారీగా పతనమైంది. ఒక్క బ్లాక్ డీల్‌తో కోట్లాది షేర్లు చేతులు మారాయి. దీంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ దెబ్బతిని స్టాక్ పడిపోయినట్లు తెలుస్తోంది.అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాల నేపథ్యంలో.. భారత స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో సెషన్ నష్టాల్లోనే ముగిశాయి. విదేశీ సంస్థాగత మదుపరులు కూడా అమ్మకాలు కొనసాగించడం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసిందని చెప్పొచ్చు. ఈ క్రమంలోనే సూచీలు శుక్రవారం రోజు చివరకు నష్టాల్లోనే ముగిశాయి. బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 95 పాయింట్ల పతనంతో 83,216 వద్ద సెషన్ ముగించింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ స్వల్పంగా 17 పాయింట్లు తగ్గి 25,492 వద్ద స్థిరపడింది. ఇంకా సెషన్ ఆరంభంలో ఎక్కువ నష్టాలతోనే ప్రారంభమైనా.. ఆఖర్లో దేశీయ సంస్థాగత మదుపరుల నుంచి కొనుగోళ్లు రావడంతో ప్రభావం తగ్గించుకున్నాయి.అయితే ఇక్కడ శుక్రవారం సెషన్‌లో ప్రధానంగా మాట్లాడుకోవాల్సింది టెలికాం దిగ్గజ సంస్థ.. భారతీ ఎయిర్‌టెల్ గురించి. అవును ఈ స్టాక్ భారీగా పతనమైంది. గురువారం రోజు ఈ స్టాక్ రూ. 2094.90 వద్ద ముగియగా.. 2 శాతానికిపైగా నష్టంతో రూ. 2048 వద్ద ఓపెన్ అయింది. అక్కడి నుంచి మరింత పతనం అవుతూ వచ్చింది. ఈ క్రమంలోనే ఇంట్రా డేలో ఏకంగా 5 శాతం వరకు తగ్గి రూ. 1995.60 వద్ద సెషన్ కనిష్టాన్ని నమోదు చేసింది. చివరకు 4.46 శాతం నష్టంతో రూ. 2001.50 వద్ద సెషన్ ముగించిందింది.ఎయిర్‌టెల్ స్టాక్ ఒక్కరోజులో ఇంత పడిపోవడం చాలా రోజుల తర్వాత జరిగింది. కంపెనీ మార్కెట్ వాల్యూ కూడా రూ. 12 లక్షల కోట్ల మార్కు దిగి రూ. 11.99 లక్షల కోట్ల వద్ద స్థిరపడింది. ఇటీవల రాణిస్తూ వచ్చిన స్టాక్ దీనికి ముందటి రోజే రూ. 2135.60 వద్ద జీవన కాల గరిష్ట స్థాయిని తాకింది. అక్కడి నుంచి ఒక్కసారిగా కుదేలైందని చెప్పొచ్చు. ఈ స్టాక్ 52 వారాల కనిష్ట ధర రూ. 1511 గా ఉంది.బ్లాక్ డీల్ కారణంగానే ఇలా జరిగింది. భారతీ ఎయిర్‌టెల్‌లోని సుమారు 0.8 శాతం తన వాటాను సింగపూర్ టెలీకమ్యూనికేషన్స్ (సింగ్‌టెల్).. నవంబర్ 7న ఉదయం బ్లాక్ డీల్ ద్వారా విక్రయించింది. ఈ క్రమంలోనే మొత్తం 5.1 కోట్లకుపైగా షేర్లు చేతులుమారాయి. ఇక్కడ ఒక్కో షేరును రూ. 2030 (కిందటి సెషన్‌తో పోలిస్తే 3.1 శాతం డిస్కౌంట్ ధర) చొప్పున విక్రయించగా ఈ డీల్ మొత్తం విలువ రూ. 10,300 కోట్లుగా తెలుస్తోంది. దీంతో స్టాక్ ఒక్కసారిగా భారీగా పడిపోయిందన్నమాట. వాటా విక్రయం తర్వాత.. ఎయిర్‌టెల్‌లో సింగ్‌టెల్ వాటా 27.5 శాతానికి తగ్గింది. ఈ వాటా విలువ సుమారు రూ. 3.46 లక్షల కోట్లుగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. బ్లాక్ డీల్ అంటే.. మార్కెట్ ట్రేడింగ్ ప్రారంభ సమయంలో రెండు పక్షాల పరస్పర అంగీకారంతో షేర్ల క్రయవిక్రయాలు జరుగుతుంటాయి.

# జియో వర్సెస్ ఎయిర్‌టెల్..

**న్యూఢిల్లీ**

మీకు ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో ప్రీపెయిడ్ సిమ్‌తో కూడిన డ్యూయల్ సిమ్ ఫోన్ ఉంటే? రీఛార్జ్ చేస్తున్నప్పుడు ఎయిర్‌టెల్, జియో మధ్య ఏది ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుందో మీరు ఆలోచించాలి. రెండు కంపెనీలు ప్రీపెయిడ్ వినియోగదారుల కోసం రూ. 299 రీఛార్జ్ ప్లాన్‌లను కలిగి ఉన్నాయి. కానీ ఇక్కడ ప్రశ్న ఏమిటంటే ఏ కంపెనీ జియో లేదా ఎయిర్‌టెల్ రూ. 299 కి ఎక్కువ డేటాను అందిస్తుంది?299 రూపాయల రిలయన్స్ జియో ప్లాన్‌ను కొనుగోలు చేస్తే మీకు రోజుకు 1.5 జీబీ హై స్పీడ్ డేటా, అపరిమిత వాయిస్ కాలింగ్, కంపెనీ నుండి రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి.

**ప్లాన్ చెల్లుబాటు:**
ఇది రిలయన్స్ జియో నుండి 28 రోజుల చెల్లుబాటుతో కూడిన రూ. 299 జియో ప్రీపెయిడ్ ప్లాన్. 28 రోజుల చెల్లుబాటు, 1.5**GB** రోజువారీ డేటాతో ఈ ప్లాన్ మొత్తం 42**GB** హై-స్పీడ్ డేటాను అందిస్తుంది. ఈ ప్లాన్ జియో టీవీ, జియో **AI** క్లౌడ్ యాక్సెస్‌తో సహా అదనపు ప్రయోజనాలను కూడా అందిస్తుంది.

ఎయిర్‌టెల్ 299 ప్లాన్ వివరాలు:
మరోవైపు ఎయిర్‌టెల్ మీకు రూ.299కి రోజుకు 1 **GB** హై స్పీడ్ డేటాను మాత్రమే అందిస్తుంది. ఈ ప్లాన్‌తో పాటు మీకు అపరిమిత వాయిస్ కాలింగ్, రోజుకు 100 **SMS** లు లభిస్తాయి.

ప్లాన్ చెల్లుబాటు:
జియో లాగానే, ఈ ప్లాన్ కూడా వినియోగదారునికి 28 రోజుల చెల్లుబాటును అందిస్తుంది. 28 రోజుల చెల్లుబాటు, 1 **GB** రోజువారీ డేటాతో ఈ ప్లాన్ మొత్తం 28**GB** హై-స్పీడ్ డేటాను అందిస్తుంది.




తేడా ఏంటి?
ఎయిర్‌టెల్, జియో ప్లాన్‌ల ధరలు ఒకేలా ఉన్నప్పటికీ, అందించే సమాచారంలో గణనీయమైన తేడాలు ఉన్నాయి. జియో ప్రీపెయిడ్ వినియోగదారులకు 42**GB** డేటాను అందిస్తోంది. అదే ఎయిర్‌టెల్ 28**GB** మాత్రమే అందిస్తోంది. అంటే ఎయిర్‌టెల్ 14**GB** తక్కువ డేటాను అందిస్తుంది.

# పాన్‌కార్డ్ హోల్డర్స్‌కి కేంద్రం హెచ్చరిక

**న్యూఢిల్లీ**

దీనివల్ల ఫ్యూచర్‌లో వారికి ఆర్థిక లావాదేవీల విషయంలో ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉంది. కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు విధించిన గడువు ఇప్పటికే ముగియడంతో, లింక్ చేయని పాన్ కార్డులు నిరుపయోగంగా మారే ప్రక్రియ వేగవంతమైంది. దీనివల్ల వారి ఆర్థిక లావాదేవీలన్నీ పూర్తిగా స్తంభించిపోయే ప్రమాదం ఉంది. ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 139ఏఏ ప్రకారం ప్రతి ఒక్కరూ తమ పాన్‌కార్డును ఆధార్‌తో తప్పనిసరిగా అనుసంధానం చేయాలి. పన్ను ఎగవేతలను అరికట్టడం, నకిలీ పాన్ కార్డులను ఏరివేయడం, పారదర్శకమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం ఈ నిబంధనను తీసుకొచ్చింది. పలుమార్లు గడువు పొడిగించినప్పటికీ, ఇంకా లక్షలాది మంది ఈ ప్రక్రియను పూర్తి చేయలేదు. గడువు ముగిసిపోవ డంతో, ఇప్పుడు వీటిని లింక్ చేసుకోవాలంటే తప్పనిసరిగా రూ.1000 జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ పాన్‌కార్డ్ రద్దయితే మీరు చట్ట ప్రకారం పాన్ కార్డు లేని వ్యక్తిగానే పరిగణిం చబడతారు. ఫలితంగా మీరు ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయలేరు. మీకు రావాల్సిన పన్ను రిఫండ్లు నిలిచిపోతాయి. మీ జీతం, ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ, ఇతర ఆదాయాలపై అధిక రేటుతో టీడీఎస్ కట్ అవుతుంది. రూ.50,000 మించిన బ్యాంకింగ్ లావాదేవీలు జరపడం కష్టమవు తుంది. కొత్తగా డీమ్యాట్ ఖాతా తెరవలేరు. ఆస్తుల క్రయవిక్రయాల్లో ఆటంకాలు ఎదుర్కోవాల్సి




వస్తుంది. వాహనాలు కొనడం లేదా అమ్మడం వంటి రిజిస్ట్రేషన్ ప్రక్రియలు నిలిచిపోతాయి.అయితే ఈ సమస్య నుంచి బయటపడేందుకు ఇంకా ఛాన్స్ ఉంది. రూ.1000 జరిమానా చెల్లించి, పాన్‌ను తిరిగి యాక్టివేట్ చేసుకోవచ్చు. ప్రభుత్వ నిబం ధనలను తేలికగా తీసుకోకుండా, వెంటనే మీ పాన్-ఆధార్ లింకింగ్ స్టేటస్‌ను చెక్ చేసుకోండి. ఒకవేళ లింక్ చేయకపోతే, వెంటనే చేయటం మంచిది.

# మహిళలకు అండగా కేంద్ర ప్రభుత్వ పథకం..




**న్యూఢిల్లీ**

దేశంలోని మహిళలు అన్ని రంగాల్లో సమానంగా ఎదగాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఉద్యోగిని పథకాన్ని తీసుకువచ్చింది. మహి ళలు స్వయం ఉపాధి సాదించాలని, ఆర్థికంగా ఎదగాలని వారికి ఆర్థిక భరోసా ఇస్తోంది. సొంత వ్యాపారం ప్రారంభించాలనుకునే వారికి, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన మహిళలకు వడ్డీ లేని రుణాలు లేదా తక్కువ వడ్డీతో రుణాలను అందిస్తోంది. అంతే కాకుండా రుణాల చెల్లింపులో కూడా సబ్సిడీ ఇస్తోంది. మహిళలు స్వంత కాళ్లపై నిలబడి వ్యాపార రంగంలో రాణించాలని కేంద్రం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. కేంద్రం అమలు చేస్తున్న ఈ పథకాన్ని పలు రాష్ట్రాల్లో రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో కూడా అమలవుతోంది. మహిళలు సొంతంగా చిన్న, మధ్య తరహా వ్యాపారాలు ప్రారంభించడానికి ఉపయోగపడుతోంది.లోన్ ఎంత వస్తుంది?ఉద్యోగిని పథకం కింద మహిళలు గరిష్టంగా రూ.3 లక్షల వరకు లోన్ వస్తుంది. ఈ రుణానికి మహిళలు ఎలాంటి సెక్యూరిటీ ఇవ్వాల్సిన పని లేదు. ఈ లోన్ తిరిగి చెల్లించడానికి బ్యాంకులు సుమారుగా 3 నుంచి 7 సంవత్సరాల వరకు సమయాన్ని ఇస్తాయి. ఇది తీసుకున్న లోన్ మొత్తం, బ్యాంకు నిబంధనలపై ఆధారపడి ఉంటుంది. దరఖాస్తు చేయనున్న మహిళ వయస్సు 18 నుంచి 55 ఏళ్ళ మధ్య ఉండాలి. దరఖాస్తుదారు ఇంతకు ముందు ఏ ఆర్థిక సంస్థ నుంచి తీసుకున్న రుణాలకూ ఎగవేతదారుగా ఉండకూడదు. దరఖాస్తుదారు కుటుంబ వార్షిక ఆదాయం సాధారణంగా రూ.2,00,000 మించకూడదు. వితంతువులు, వికలాంగులు, దళిత మహిళలు వంటి కొన్ని వర్గాల మహిళలకు అన్యువల్ ఇన్ కమ్ లిమిట్ వర్తించదు. ఇక కొన్ని రాష్ట్రాల్లో అయితే ఆ రాష్ట్రంలో శాశ్వతంగా నివసిస్తున్నవారై ఉండాలి.

# క్రెడిట్ కార్డు యూజర్లకు గమనిక..




**న్యూఢిల్లీ**

తమ బ్యాంకు అకౌంట్‌లో జీతం పడే ఉద్యోగులకు.. ఆర్థికంగా కాస్త తోడు ఉండేందుకు, వారికి సహాయంగా ఉంటూనే ఆదాయాన్ని పొందేందుకు బ్యాంకులు క్రెడిట్ కార్డును అందజేస్తుంది. క్రెడిట్ కార్డుతో ముందుగానే కొంత డబ్బును ఇచ్చి, ఆ డబ్బును వాడుకోవడానికి వీలు కల్పిస్తాయి. దీంతో ఉద్యోగి, క్రెడిట్ కార్డుతో తమ ఆర్థిక అవసరాలను తీర్చుకుంటాడు. తనకు వచ్చిన కార్డు లిమిట్‌లో డబ్బును ఆర్థిక అవసరాలకు ఉపయోగిస్తూ నెల రోజుల సమయంలో ఈఎంఐ ఆప్షన్ తో డబ్బును చెల్లించే అవకాశం ఉంటుంది. దీంతో యూజర్, తమకు నచ్చినంత డబ్బును అవసరానికి ఉపయోగించుకుంటాడు. అయితే క్రెడిట్ కార్డుతో లాభంతోపాటు నష్టాలు కూడా చాలానే ఉన్నాయి. తీసుకున్న డబ్బును సమాయానికి చెల్లించకపోతే భారీగా వడ్డీతో పాటు బ్యాంక్ మనీ రికవరీ ఏజెంటులు ఒత్తిడి చేస్తారు. సమయానికి డబ్బులు చెల్లిస్తే.. మంచి క్రెడిట్ స్కోరు ఉంటుంది. దీంతో తదుపరి ఏదైనా లోన్ తీసుకోవాలనుకుంటే ఇది చాలా ఉపయోగపడుతుంది. అయితే సరైన సమయానికి క్రెడిట్ కార్డు బిల్లు చెల్లించేవారి డబ్బుల పరిమితిని బ్యాంకులు పెంచుతూ ఉంటాయి. బాధ్యతాయుతంగా ఉన్న కార్డు యూజర్‌కు బ్యాంక్ ఆఫర్ చేసే లిమిట్ పెంచుకోవాలా? తిరస్కరించాలా? అనేది కార్డుదారుని నిర్ణయంపై ఆధారపడి ఉంటుందిఅయితే క్రెడిట్ కార్డుతో లాభంతోపాటు నష్టాలు కూడా చాలానే ఉన్నాయి. తీసుకున్న డబ్బును సమాయానికి చెల్లించకపోతే భారీగా వడ్డీతో పాటు బ్యాంక్ మనీ రికవరీ ఏజెంటులు ఒత్తిడి చేస్తారు. సమయానికి డబ్బులు చెల్లిస్తే.. మంచి క్రెడిట్ స్కోరు ఉంటుంది. దీంతో తదుపరి ఏదైనా లోన్ తీసుకోవాలనుకుంటే ఇది చాలా ఉపయోగపడుతుంది. అయితే సరైన సమయానికి క్రెడిట్ కార్డు బిల్లు చెల్లించేవారి డబ్బుల పరిమితిని బ్యాంకులు పెంచుతూ ఉంటాయి. బాధ్యతాయుతంగా ఉన్న కార్డు యూజర్‌కు బ్యాంక్ ఆఫర్ చేసే లిమిట్ పెంచుకోవాలా? తిరస్కరించాలా? అనేది కార్డుదారుని నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.క్రెడిట్ స్కోర్ వాడేవారి పర్ఫార్మెన్స్ క్రెడిట్ యుటిలైజేషన్ రేషియో ద్వారా వెల్లడవుతుంది. యూజర్ కు ఇచ్చిన కార్డు లిమిట్ లో ఎంత శాతం క్రెడిట్‌ను వాడుకున్నామో దాన్నే సీయూఆర్ అంటారు. ఇది 30 శాతం ఉండేలా చూసుకోవాలని నిపుణులు తెలుపుతున్నారు. ఉదాహరణకు మీ కార్డు లిమిట్ రూ.లక్ష ఉన్నట్లయితే నెలకు రూ.30 వేలు లావాదేవీలు చేస్తే యుటిలైజేషన్ రేషియో 30 శాతం ఉంటుంది. ఒకవేళ మీ బ్యాంకు ఆ లిమిట్‌ను రూ.2 లక్షలకు పెంచితే.. మీరు అదే రూ.30 వేలు వాడినట్లయితే సీయూఆర్ 15 శాతం అవుతుంది. అంటే 15 శాతం తగ్గుతుంది. ఇలా తక్కువగా వాడటం వలన మంచి క్రెడిట్ స్కోరు ఉంటుంది. సకాలంలో బిల్లులు చెల్లించడం, బకాయిలు పెండింగ్ లో లేనప్పుడు క్రెడిట్ లిమిట్ ని పెంచుకోవచ్చు. ఒకవేళ బకాయిలు మినిమమ్ అమౌంట్ మాత్రమే కడుతూ ఉంటే లిమిట్ ఇంక్రీజ్ జోలికి వెళ్లకుండా వెళ్లడమే ఉత్తమం

# ఐటీ రిఫండ్స్ ఇంకా రాలేదా




పెద్ద మొత్తంలో ఆదాయ పన్ను చెల్లించిన చాలా మందిలో ఇప్పుడు ఒకటే టెన్షన్. తమకు రావాల్సిన రిఫండ్ ఎప్పుడు వస్తుందా? అని. రిటర్నులు దాఖలు చేసిన కొద్ది రోజుల్లోనే ఈ ప్రక్రియ ప్రారంభమై ఆయా వ్యక్తుల రిఫండ్స్ మొత్తం వారి ఖాతాల్లో జమ అయ్యేది. అయితే ఈసారి మాత్రం రిఫండ్స్ ఆలస్యమవుతుండటంతో చాలా మందిలో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఈ విషయంలో చాలా మంది తమ బాధను వెళ్లగక్కేందుకు సోషల్ మీడియాను ఆశ్రయిస్తున్నారు. మరోవైపు డిసెంబరు నెలాఖరు కల్లా రిఫండ్స్ ప్రక్రియను పూర్తి చేస్తామని ఐటీ శాఖ అంటోంది. ఇంతకీ ఆదాయ పన్ను (ఐటీ) శాఖ నుంచి రావాల్సిన రిఫండ్స్ ఎందుకు ఆలస్యం అవుతున్నాయో ఒకసారి తెలుసుకుందాం. అంతేకాదు రిఫండ్ స్టేట్‌సతో పాటు ఎలా చెక్ చేసుకోవాలో తెలుసుకుందాం. టీడీఎస్, అడ్వాన్స్ ట్యాక్స్ లేదా సెల్ఫ్ అసెసమెంట్ ద్వారా చెల్లించాల్సిన పన్ను కంటే అధిక ఆదాయ పన్ను చెల్లించిన ఆదాయ పన్ను చెల్లింపుదారులు అందరూ ఐటీ రిఫండ్స్‌కు అర్హులు. ఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోని సెక్షన్ 143 (1) ప్రకారం ఆర్థిక సంవత్సరం ముగిసిన తొమ్మిది నెలల్లోగా ఐటీ శాఖ ఐటీ రిటర్నుల ప్రాసెసింగ్ పూర్తి చేయాలి. అంటే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వచ్చే నెలాఖరు వరకు ఇందుకు గడువు ఉంది. అయితే ఎప్పటిలోగా రిఫండ్ ప్రక్రియ పూర్తి చేయాలనే దానిపై మాత్రం ఎలాంటి స్పష్టత లేదు. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రిటర్నుల ఫైలింగ్ ఈ ఏడాది సెప్టెంబరు 16తో ముగిసింది. దీంతో ఐటీ శాఖ ఈ ఏడాది డిసెంబరులోగా రిటర్నుల ప్రాసెసింగ్ పూర్తి చేయాలి. అన్నీ సజావుగా ఉన్న రిఫండ్స్ క్లెయిమ్స్‌ను కూడా ఆ లోగానే పూర్తి చేస్తామని ఇటీవల సీబీడీటీ చీఫ్ రవి అగర్వాల్ ప్రకటించడం విశేషం.

# అదే ఆర్థ్రయిటిస్‌కు విరుగుడు

'ప్రివెన్షన్ ఈజ్ బెటర్ ద్యాన్ క్యూర్' అనే మాట ఆర్థ్రయిటిస్‌కూ వర్తిస్తుంది. యోగాభ్యాసం ఎంత చిన్న వయసులో మొదలుపెడితే, ఆర్థ్రయిటిస్‌ను అంత సమర్థంగా నియంత్రించుకోవచ్చు. ఆర్థ్రయిటిస్‌ను అరికట్టే యోగాసనాలు ఇవే!


**సమస్థితి/తాడాసనం**
నిటారుగా నిలబడి, చేతులు పైకి లేపి, అరచేతులు ఆనించాలి. ఇలా నిలబడినప్పుడు శరీర బరువు రెండు కాళ్ల మీద సమంగా పడేలా చూసుకోవాలి. భుజాలను వదులుగా ఉంచి, పొత్తికడుపును బిగించాలి. ఈ భంగిమలో నిలబడి 8 నుంచి 10 సార్లు శ్వాస పీల్చుకుని వదలాలి.

**పశ్చిమోత్తనాసనం**
నేల మీద కూర్చుని, కాళ్లను ముందుకు చాపాలి. ఇలా కూర్చున్నప్పుడు మోకాళ్లు స్వల్పంగా వంగేలా చూసుకోవాలి. వెన్నును నిటారుగా ఉంచి, నెమ్మదిగా ముందుకు వంగి, మేచేతులు నేలకు తగిలేలా ఉంచి, రెండు చేతులతో కాలి వేళ్లను దగ్గరకు లాగాలి. ఈ భంగిమలో తలను మోకాళ్లకు ఆనించాలి. ముందుకు వంగేటప్పుడు శ్వాసను వదులుతూ, పైకి లేచేటప్పుడు శ్వాస పీల్చుకోవాలి.

**ధనురాసనం**
బోర్లా పడుకుని, మోకాళ్లను వెనక్కి మడవాలి. తర్వాత రెండు చేతులతో కాలి గిలకలను పట్టుకోవాలి. చేతులు, కాళ్లను సాధ్యమైనంత పైకి లేపాలి. ఈ భంగిమలో తలను పైకి లేపి పైకి చూస్తూ ఉండాలి.

**ప్రాణాయామ/కపాలభాతి**
కపాలం అంటే 'పుర్రె', భాతి అంటే 'కాంతి' అని సంస్కృత అర్థం. సుఖాసనం, అర్థ పద్మాసనం లేదా పద్మాసనం... ఇలా ఏదైనా సౌకర్యవంతమైన భంగిమలో కూర్చోవాలి. ఈ భంగిమలో కళ్లు మూసుకుని, వెన్ను నిటారుగా ఉంచి, అర చేతులు మోకాళ్ల మీద ఉంచాలి. తర్వాత నెమ్మదిగా శ్వాస పీల్చుకుని, పొట్టను లోపలికి లాక్కుంటూ శ్వాసను పూర్తిగా బయటకు వదలాలి.

**జల ధ్యానం**
ఇదొక జల సంబంధ ధ్యానం. ఈ ధ్యానంలో భాగంగా 'నీరు నాకు మేలైనది, పవిత్రమైనది' అని మనసులో స్మరించుకోవాలి. ఇలా స్మరించి నీళ్లు తాగడం వల్ల శరీర శుద్ధి జరిగి, నీటికున్న అపూర్వమైన శక్తి శరీరానికి అందుతుంది.



## వాళ్లు నేరస్థులు కారు!

మద్యానికి బానిస కావడం వ్యక్తిగత పతనం ఏ మాత్రం కాదని, దాన్నొక తీవ్రమైన ఆరోగ్య సమస్యగా చూడాలని బాలీవుడ్ భామ జాన్వీకపూర్ అన్నారు. ఇటీవల ఓ సెమినార్‌లో పాల్గొన్న జాన్వీ.. ఈ విషయం గురించి మాట్లాడుతూ 'మద్యానికి బానిసైన వాళ్ల క్యారక్టర్‌ని తక్కువ చేసి మాట్లాడటం సరైన పద్ధతి కాదు. నిజానికి ఏ వ్యసనమైనా విలాసం కాదు. అదొక మానసిక రుగ్మత. ఒత్తిడి, ఆందోళన, ఇతర వ్యక్తిగత కారణాల వల్ల చాలామంది అనుకోకుండా వ్యసనాలకు లోనవుతుంటారు. సమాజం వారిని నేరస్థుల్లా కాకుండా.. చికిత్స అవసరమైన రోగుల్లా గుర్తించాలి. విమర్శించడం, దూరం పెట్టడం చేయకుండా, ప్రేమను పంచాలి. సమాజం నుంచి సానుభూతి, మద్దతు లభించినప్పుడే అలాంటివారు త్వరగా కోలుకోగలరు' అని చెప్పుకొచ్చింది జాన్వీకపూర్. సున్నితమైనఇలాంటి సామాజిక అంశంపై స్పష్టమైన అవగాహనతో జాన్వీ కపూర్ మాట్లాడంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# రాయలసీమ అభిమానులతో రణబాలి




వివాహానంతరం విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న కలిసి నటిస్తున్న చిత్రం 'రణబాలి'. 19వ శతాబ్దంలో జరిగిన యథార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ పీరియాడిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కి రాహుల్ సంకృత్యాన్ దర్శకుడు. మైత్రీ మూవీమేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది సెప్టెంబర్ 11న విడుదల కానున్నది. తాజాగా ఈ సినిమా అనంతపూర్ షెడ్యూల్ కంప్లీట్ చేసుకున్నది. ఈ సందర్భంగా అక్కడి స్థానికులు, అభిమానులు బైక్ ర్యాలీని నిర్వహించి, నూతనజంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల పట్ల అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ఫ్యాన్‌మీట్‌లో రాయలసీమ అభిమానులను విజయ్ దేవరకొండ కలుసుకొని ఆనందంగా గడిపారు. రాయలసీమకు ఎప్పుడు వచ్చినా సొంతూరుకి వచ్చిన అనుభూతి కలుగుతుందని విజయ్ దేవరకొండ అన్నారు. ఇందులో విజయ్ దేవరకొండ 'రణబాలి' అనే యోధుడిగా నటిస్తుండగా, అతని భార్య జయమ్మగా రష్మిక మందన్న కనిపించనున్నది.

# సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా ఆస్మాన్



శ్రీ క్లీంకార సెల్యూలాయిడ్స్ పతాకంపై తొలి ప్రయత్నంగా 'ఆస్మాన్' పేరుతో ఓ చిత్రం రూపొందనున్నది. మేఘాంశ్ శ్రీహరి ఇందులో కథానాయకుడు. రామ్‌నందన్ దర్శకుడు. కొండారు వెంకటేశ్, శ్రీకాంత్ మన్నెం నిర్మాతలు. ఈ చిత్ర ప్రారంభోత్సవం శనివారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి సాయిదుర్గతేజ్ క్లాప్ ఇవ్వగా, సందీప్‌కిషన్ కెమెరా స్విచాన్ చేశారు. నిహారిక కొణిదెల స్క్రిప్ట్‌ని నిర్మాత, దర్శకులకు అందించారు. చిత్ర దర్శకుడు రామ్‌నందన్ తొలి సన్నివేశానికి దర్శకత్వం వహించారు. ఇంకా హీరోలు విశ్వక్‌సేన్, రోషన్ కనకాల, తిరువీర్, నార్నే నితిన్, ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి అతిథులుగా విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. రామ్‌నందన్ అద్భుతమైన కథతో ఈ సినిమాను తెరకెక్కించనున్నారని, తాము బ్లాక్‌బస్టర్ కొట్టబోతున్నామని హీరో మేఘాంశ్ శ్రీహరి నమ్మకం వ్యక్తం చేశారు. మూడు షెడ్యూల్స్‌లో సినిమాను పూర్తి చేస్తామని, సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా సినిమా రానున్నదని దర్శకుడు చెప్పారు. ఇంకా నిర్మాతలు కూడా మాట్లాడారు. ఈ చిత్రానికి కెమెరా: షోయబ్, సంగీతం: ప్రశాంత్ ఆర్.విహారి.

# టాలీవుడ్‌లో మళ్లీ 'క్యాస్టింగ్ కౌచ్' వివాదం...

### ఎన్నారై యువతి ఆరోపణలపై పూనమ్ కౌర్ ఘాటు స్పందన



టాలీవుడ్ చిత్ర పరిశ్రమలో మరోసారి 'క్యాస్టింగ్ కౌచ్' అంశం సంచలనంగా మారింది. సినిమా అవకాశాల పేరుతో నటీమణులను వేధించే ఘటనలు అప్పుడప్పుడూ వెలుగులోకి వస్తున్నప్పటికీ... తాజాగా ఒక ఎన్నారై యువతి చేసిన ఆరోపణలు ఇండస్ట్రీలో పెద్ద చర్చకు దారితీశాయి. న్యూయార్క్‌లో నివసిస్తున్న తెలుగు మూలాలున్న ఇన్‌ఫ్లుయెన్సర్ పికు నెమలి సోషల్ మీడియాలో షేర్ చేసిన వీడియో వైరల్‌గా మారింది. ఈ వీడియోలో ఆమె టాలీవుడ్‌కు చెందిన ఓ నిర్మాత తనను సినిమా అవకాశాల పేరుతో వేధించారని ఆరోపించారు. తనను కలవడానికి ఒక రిసార్ట్‌కు రావాలని ఒత్తిడి చేశారని, ఇండస్ట్రీలో ఉన్న చీకటి కోణాలను బయటపెడుతూ ఆమె భావోద్వేగానికి లోనయ్యారు. ఈ వీడియో బయటకు రావడంతో సోషల్ మీడియాలో తీవ్ర చర్చ మొదలైంది. ఈ వివాదంపై ఫైర్‌బ్రాండ్ నటి పూనమ్ కౌర్ ఘాటుగా స్పందించారు. మహిళల సమస్యలపై ఎప్పుడూ గళమెత్తే ఆమె... ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. తెలుగు చిత్ర పరిశ్రమలో ఇప్పుడు సావిత్రి, జయప్రద, భానుప్రియ, శ్రీదేవి, సౌందర్య వంటి గొప్ప నటీమణులు ఎందుకు లేరో చెప్పడానికి కారణం ఇదే అంటూ ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో ప్రతిభ ఉన్న తెలుగు అమ్మాయిలకు సరైన అవకాశాలు రాకపోవడానికి ఇలాంటి పరిస్థితులే కారణమని పూనమ్ పేర్కొన్నారు. టాలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ అనేది కొత్త సమస్య కాదు. గతంలో కూడా పలువురు నటీమణులు ఈ అంశంపై మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. అవకాశాల కోసం లైంగికంగా వేధించడం, ఒత్తిడి చేయడం వంటి ఆరోపణలు తరచూ వినిపిస్తూనే ఉన్నాయి.పూనమ్ కౌర్ వ్యాఖ్యల చెప్పినదాని ప్రకారం... ఇలాంటి వేధింపుల వల్లే ఎంతోమంది ప్రతిభావంతమైన యువతులు ఇండస్ట్రీలోకి రావడానికి వెనకడుగు వేస్తున్నారని, లేదా మధ్యలోనే కెరీర్‌ను వదిలేస్తున్నారని అర్థమవుతోంది. ఈ ఘటనపై నెటిజెన్స్ రెండు వర్గాలుగా చర్చిస్తున్నారు. ఒక వర్గం పూనమ్ కౌర్ వ్యాఖ్యలకు మద్దతు తెలుపుతూ, ఇండస్ట్రీలో పారదర్శకత అవసరమని చెబుతుండగా... మరో వర్గం ఆరోపణలపై పూర్తి స్థాయి విచారణ జరగాలని కోరుతోంది. ఈ తాజా ఘటన మరోసారి టాలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ సమస్యను ముందుకు తెచ్చింది. పూనమ్ కౌర్ చేసిన వ్యాఖ్యలు పరిశ్రమలో చర్చకు దారితీయగా... భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# నిజమేనా నే విన్నది నిజమేనా..



కొత్త ప్రతిభను పరిచయం చేయాలనే ఆలోచనతో హీరో కిరణ్ అబ్బవరం తన కేఏ ప్రొడక్షన్స్ పతాకంపై సుమైనా స్టూడియోస్‌తో కలిసి నిర్మిస్తున్న వైవిధ్యకథాచిత్రం 'తిమ్మరాజుపల్లి టీవీ'. సాయితేజ్, వేద జలంధర్ జంటగా నటిస్తున్నారు. వి.మునిరాజు దర్శకుడు. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ పీరియాడిక్ డ్రామా ఏప్రిల్ 17న థియేట్రికల్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా నుంచి 'నిజమేనా నిజమేనా.. నే విన్నది నిజమేనా' అంటూ సాగే లిరికల్ సాంగ్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఎమోషనల్ ఫీల్‌తో సాగే ఈ పాటను సనరే రాయగా, వంశీకాంత్ రేఖన స్వరపరిచారు. జయశ్రీ పల్లెం ఆలపించారు. ఈ చిత్రానికి కెమెరా: అక్షయ్‌రామ్ పొదిశెట్టి.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103